ఈనాడు
సంగారెడ్డి
ఆదివారం 7 జనవరి 2018 16 పేజీలు

ఇంటింటికీ తాగునీరిస్తాం

రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేకంగా పైపులు వేస్తున్నామంటూ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. శనివారం పటాన్‌చెరు భారతీనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ సింధూ ఆదర్శరెడ్డి ఆధ్వర్యంలో రూ. 10.23 కోట్ల విలువైన 23 రకాల అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎల్ఐజీ కాలనీలో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... పటాన్‌చెరు నియోజకవర్గంలో 24 రాష్ట్రాలకు చెందిన వారు నివాసం ఉంటున్నారని, ఇది ఒక మినీ భారత్‌గా పేరొందిందన్నారు. ఇక్కడి ప్రజలందరి తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రత్యేకంగా పైపులైన్‌ల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఇందుకోసం రూ. 250 కోట్లను విడుదల చేసినట్లు గుర్తు చేశారు. రామచంద్రాపురం కోసం రూ. 76 కోట్లు, అమీన్‌పూర్‌కు రూ. 75 కోట్లు, తెల్లాపూర్‌కు రూ. 40 కోట్లు, బొల్లారం కోసం రూ. 40 కోట్ల చొప్పున విడుదల చేశామని వివరించారు. రానున్న ఆరు నెలల్లో పనులు ప్రారంభం అవుతాయని, ఇంటింటికీ నల్లా బిగిస్తామని ...మిగతా 7లో



మాట్లాడుతున్న హరీశ్‌రావు, వేదికపై ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తదితరులు

స్థిరపడినా.. స్థిమిత పడలేదు!

● రూ.లక్షల జీతాన్ని వదిలేశారు ● శిక్షణ లేకుండానే ఐఏఎస్ సాధన ● ఆదర్శం జీతేష్ వి.పాటిల్ పయనం



ఈనాడు, సంగారెడ్డి

కూర్చుంటే కుదురుగా ఉండొచ్చు. నడిస్తే ఉల్లాసంగా ఉండొచ్చు. పరుగెడితే అందర్నీ దాటేసి వెళ్లొచ్చు. ఎక్కడికైనా మొట్టమొదట చేరుకోవచ్చు. అందుకే ఆయనకు పరుగంటే ఇష్టం. ఎక్కడ పోటీలు నిర్వహించినా అక్కడికెళ్లి సై అంటారు. విజేతగానూ నిలుస్తారు. ఈ క్రమంలో చిన్నతనంలోనే జీవితంలో స్థిరపడినా... అంతటితో స్థిమితపడకుండా ముందుకే వెళ్లారు. లక్షలాది రూపాయల జీతమొచ్చే ఉద్యోగాన్ని తృణీకరించారు. అత్యున్నత అధికార శ్రేణిలో చేరేక్రమంలో పరుగులాంటి జీవితాన్ని ఆహ్వానించారు. ఆయనే... శిక్షణ పాలనాధికారి జీతేష్ వి.పాటిల్. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తను తమలాంటి మరెన్నో కుటుంబాల్లో మార్పు తెచ్చే స్థానంలో ఉండాలని నిర్ణయించుకుని ప్రైవేటు ఉద్యోగం మానేశారు. ప్రణాళిక బద్ధంగా చదివి సివిల్స్‌కు ఎంపికయ్యారు. ఏడాది శిక్షణ నిమిత్తం ప్రస్తుతం సంగారెడ్డి జిల్లాలో ఉన్నారు. రాష్ట్రంలో వేలాది ఉద్యోగాల నియామకానికి ప్రకటనలు వెలువడనున్న నేపథ్యంలో... యువకుల ఎలాంటి దృక్పథంలో ముందడుగు వేయాలి... పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధమవ్వాలనే కోణంలో 'ఈనాడు' ఆయనతో మాట్లాడగా... శిక్షణ కాలంలో జిల్లాలో ఇప్పటివరకు ఆయన గుర్తించిన అంశాలను ప్రస్తావిస్తూ... సివిల్స్ సాధించేందుకు చేసిన కృషి తదితర అంశాలను పంచుకున్నారు. వివరాలు ఆయన మాటల్లోనే...

● పుట్టింది:
మహారాష్ట్రలోని జల్‌గావ్ జిల్లా
● 2007–11: **బీటెక్ మెకానికల్ ఇంజినీరింగ్, ఐఐటీ దిల్లీ**
● 2012–14: **బహుళజాతి సంస్థలో ఉద్యోగం**
● 2016: **సివిల్స్‌లో విజేత**
● హాబీ: **పరుగు పందెంలో పాల్గొనడం**

సంతృప్తి దొరక్క

నేను ఐఐటీ దిల్లీలో 2011లో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశా. వెంటనే ప్రముఖ బహుళ జాతి సంస్థలో ఉద్యోగం వచ్చింది. రెండు సంవత్సరాలపాటు అదే కొలువులో ఉండిపోయా. మంచి వేతనం అందుతున్నా... ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవితం సాఫీగా సాగుతున్నా.. అందులో సంతృప్తి లభించలేదు. నేను చేస్తున్న ఉద్యోగంలో సామాజిక కోణం లేకపోవడమే ఇందుకు కారణం. అందుకే ఐఏఎస్ కావాలని నిర్ణయించుకున్నా. ఇందుకోసం ఎలాంటి శిక్షణ సంస్థలో చేరలేదు. నేనే సొంతంగా ప్రణాళిక రూపొందించుకున్నా. దిల్లీలో సివిల్స్ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అనుకూల వాతావరణం ఉండటం నాకు కలిసొచ్చింది. మొదటి ప్రయత్నంలో సఫలం కాలేదు. ఆ సమయంలో దొర్లిన లోపాలను సవరించుకొని రెండో ప్రయత్నంలో లక్ష్యం సాధించగలిగా. గతేడాది మేలో సంగారెడ్డి జిల్లాకు శిక్షణ కోసం ...మిగతా 7లో

అమ్మకు అక్షరమాలపై నివేదిక

సంగారెడ్డి జిల్లాలో మహిళా సాధికారతను పెంచేలా అడుగులు పడుతున్నాయి. అందులో భాగంగానే పాలనాధికారి చొరవ చూపి అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది చాలా మంచి ఆలోచన. వచ్చే మార్చిలో వారికి పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. నేనూ శిక్షణలో భాగంగా ఇదే అంశమై నివేదిక సిద్ధం చేస్తున్నా. ఇలాంటి కార్యక్రమాలను అన్నిచోట్లా అమలు చేస్తే మేలు. మహిళల్లో అక్షరాస్యతను పెంచడం, సంఘాలను బలోపేతం చేయడం ద్వారా ఆ ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ఆస్కారం ఏర్పడుతుంది.

భూగర్భ జలాల వినియోగం సరిగాలేదు

మాది మహారాష్ట్రలోని జల్‌గావ్ జిల్లా. సంగారెడ్డిలోనూ దాదాపుగా మా జిల్లాలోని పరిస్థితులే ఉన్నాయి. కానీ ఒక్కటే ప్రధాన తేడా కనిపిస్తోంది. మా వద్దా భూగర్భ జలాలు చాలా తక్కువగా ఉన్నా... రైతులు నీటిని సమర్థంగా వాడుకుంటున్నారు. ఇక్కడ మాత్రం అలాంటి రైతులు చాలాతక్కువ మంది ఉన్నారు. బిందు, తుంపర సేద్యం ద్వారా జరిగే సాగు విస్తీర్ణం పెంచాలి. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడులు వచ్చేలా చూడాలి. అలా చేస్తేనే రైతులు ఆర్థికంగానూ లబ్ధిపొందుతారు. ఇలా చేయండి.. ఆయా పంటలు వేయండి అంటూ రైతులకు చెప్పడం కన్నా... వాటిని ఆచరిస్తే లాభాలు దక్కుతాయని ప్రత్యక్షంగా చూపించగలిగితే అన్నదాతలు మన మాటలు వింటారు.

చిన్న ఆలయాలకు కొత్త వెలుగులు

● 'ధూపం.. దీపం' పథకానికి ఉమ్మడి జిల్లాలో భారీగా దరఖాస్తులు ● ఈనెల 9 నుంచి పరిశీలన

న్యూస్‌టుడే, వర్గల్

ఒకప్పుడు ఒక వెలుగు వెలిగి ప్రస్తుతం నిరాదరణకు గురవుతున్న ఆలయాలకు పూర్వవైభవం కల్పించటంతో పాటు, గ్రామాలకు దూరమైన అర్చకులకు ఉపాధి కల్పించి.. తిరిగి రప్పించటమే లక్ష్యంగా ప్రభుత్వం ధూప దీప నైవేద్య పథకం ప్రవేశపెట్టింది. ఎన్నో దేవాలయాలకు నిలయంగా ఉన్న ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి అధికసంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. అర్హమైన వాటిని ఎంపిక చేయటానికి అధికారులు, అర్చక సంఘం ప్రతినిధుల బృందం మంగళవారం నుంచి పరిశీలన చేపట్టనుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పూర్వం ఎంతో ఆదరణ కలిగిన ఆలయాలకు ధూపదీపం కూడా కరవైంది. ఇదే సమయంలో అర్చకవృత్తిలో కొనసాగలేక పలువురు గ్రామాల నుంచి వలసబాట పడుతున్నారు. ముఖ్యంగా గ్రామాలలో సనాతన ధర్మ కార్యక్రమాలు నిర్వహించేవారు కరవవుతున్నారు. దీనిని నివారించాలన్న లక్ష్యంతో సదరు పథకాన్ని అమలు చేయాలని సర్కారు సంకల్పించింది. ఎంపిక చేసిన దేవాలయాలకు నెలకు కొంత నగదు, అర్చకులకు గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించింది. ఈమేరకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించింది.



ధూపదీప నైవేద్యం పథకానికి దరఖాస్తు చేసుకున్న గజ్వేల్ పట్టణ పరిధిలోని క్యాసారం శివాలయం

ఉమ్మడిగా 865.. పథకం కోసం ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి 865 దరఖాస్తులు సంగారెడ్డిలోని దేవాదాయశాఖ కార్యాలయానికి చేరాయి. సిద్దిపేట జిల్లా నుంచి 253, సంగారెడ్డి జిల్లా 389, మెదక్ జిల్లా నుంచి 223 వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో రిజిస్ట్రేషన్ అయిన దేవాలయాలు 5 వేల వరకు ఉన్నాయి. దేవాదాయ శాఖ నిర్ణయించిన అర్హతలు ఉన్నవి.. అందుబాటులో ఉన్న పురోహితులు ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కృష్ణప్రసాద్, పర్యవేక్షకులు శివరాజ్, అర్చక సమాఖ్య ప్రతినిధులతో కూడిన బృందం ఆలయాల వద్దకు వెళ్లి పరిశీలిస్తుంది. ఈ ప్రక్రియను కొత్త జిల్లాల సంయుక్త పాలనాధికారులు పర్యవేక్షిస్తారు. అక్కడి పరిస్థితులపై ప్రత్యేక బృందం నివేదిక తయారు చేస్తుంది. నిబంధనల మేరకు ఎంపికైన ఆలయానికి ప్రతినెలా ధూపదీప నైవేద్యం కోసం రూ. 2 వేలు చొప్పున ఇస్తారు. అర్చకుని గౌరవ వేతనంగా రూ. 4 వేలు చెల్లిస్తారు.

పరిశీలించి.. నివేదిక పంపుతాం

– కృష్ణప్రసాద్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, ఉమ్మడి మెదక్ జిల్లా

ధూపదీప నైవేద్య పథకానికి దరఖాస్తులు చేసుకున్న అన్ని ఆలయాలను ప్రత్యేక బృందం పరిశీలిస్తుంది. ఉమ్మడి జిల్లా పరిధిలో మంగళవారం నుంచి పరిశీలన మొదలు పెట్టి నెల రోజుల్లో పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నాం. నివేదికను కమీషనర్ కార్యాలయానికి పంపిస్తాం. అక్కడ తుది ఎంపిక జరుగుతుంది.



నక్కవాగులో కలుస్తోన్న మంజీరా నీరు

మంజీరా నీళ్లు.. నక్కవాగుపాలు!

● లీకేజీలతో వృథాగా నీళ్లు ● వారం రోజులుగా ఇదే పరిస్థితి

న్యూస్‌టుడే, పటాన్‌చెరు అర్బన్

తాగునీటికి జంటనగరాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కానీ జలమండలి నిర్లక్ష్యంతో ప్రజలకు తాగడానికి ఉపయోగపడాల్సిన నీరు నక్కవాగులోకి కలుస్తోంది. జిల్లా నుంచి హైదరాబాద్‌కు వెళ్లే మంజీరా పైపులైన్ల లీకేజీలతో దాదాపు రోజుకు 0.5 ఎంజీడీల నీరు వృథాగా పోతుంది. వారం రోజులుగా నీరు వృథాగా పోతున్నా పట్టించుకోవడం లేదనే ఆందోళన వ్యక్తం అవుతోంది.

మంజీరా నీరు జంటనగరాలకు ఉమ్మడి జిల్లా మెదక్ జిల్లా నుంచే తరలించేవారు. ఈ నీరు 1000, 1500 డయా కల్గిన పైపులైను పక్కా ప్రణాళికతో నిర్మాణం చేశారు. అప్పటి నుంచి రోజుకు దాదాపు 45 ఎంజీడీల తాగునీరు సరఫరా అయ్యేది. ప్రతి రోజు జంట నగరాలకు నిరంతరం సరఫరా చేయడంతో నగరవాసులు ఈ నీటిని వినియోగించుకునేవారు. అయితే ప్రస్తుతం కృష్ణా, గోదావరి జలాల రావడంతో సరఫరా చేసే మొత్తం 25 ఎంజీడీలకు తగ్గింది. ఈ నీరు హఫీజ్‌పేట, శేరిలింగంపల్లి, హైదర్‌నగర్ చుట్టుపక్కల ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. ఈ ప్రాంతాల్లో ప్రత్యేకంగా నీరు తాగేందుకు వినియోగించుకునే ప్రజలు పూర్తిస్థాయిలో తాగు నీరు అందని పరిస్థితి. మంజీరా సరఫరా అయ్యే పట్టణాల్లో తాగు నీటికి ఇబ్బందులు పడుతుండటమే కాకుండా తాగేందుకు ప్రత్యామ్నాయంగా నీటి డబ్బాలు కొనుగోలుచేసుకుని తాగుతున్నారు. ఇక పటాన్‌చెరు, రామచంద్రాపురం పట్టణాల్లో అయితే నీటి కొరక గురించి చెప్పనక్కర్లేదు. ఉచితంగా నీరు అందిస్తున్నామని జలమండలి అధికారులు ఎప్పటినుంచో నీటి సరఫరా పెంచకుండా 12 వేల కనెక్షన్‌లకు కేవలం 1.9ఎంజీడీల నీటిని మాత్రమే సరఫరా చేస్తున్నారు. ఈ నీరు పటాన్‌చెరు, రామచంద్రాపురం వాసులకు ఏ మాత్రం సరిపోక నానా ఇబ్బందులు పడుతున్నారు.



పటాన్‌చెరు ప్రభుత్వాసుపత్రి ఎదుట లీకేజీ



జేసీబీతో మరమ్మతులు

సరఫరాలో అంతరాయం

మంజీరా తరలించేందుకు మోటార్ల సహాయంతో రెండు పైపులైన్ల వినియోగిస్తున్నారు. పైపులైనులో మోటారుతో పంపు చేయడంతో నీటివేగం ఉద్ధృతంగా ముందుకు పోతుంది. అదే సమయంలో ఒక్కసారికి విద్యుత్తు ఆగిపోవడంతో ముందుకు వెళ్లే నీరు ఆగిపోయి అదే వేగంతో వెనిక్కి రావడం, పైపులైను పాతది కావడంతో తట్టుకోలేక లీకేజీలు తలెత్తి బయటకు నీరు వచ్చేస్తుంది. దీంతో సరఫరా అంతరాయం కల్గడంతోనే పైపులైను నుంచి నీరు వృథాగా పోతుంది. నక్కవాగు వద్ద లీకేజీని అరికట్టేందుకు గతంలో ఉన్న సీఐ పైపులు తీసేసి, ఎంఎస్ పైపులైను మార్చాలని రూ.10 లక్షల వరకూ అంచనా వేసినా.. పని జరగలేదు.

ప్రతిపాదనలు పంపాం

– నర్సింహులు, జలమండలి మేనేజరు

పటాన్‌చెరు శివారు నక్కవాగువద్ద ఉన్న పైపులైను దెబ్బతింది. దీనితో నీరు బయటకు వస్తుంది. పెద్దఎత్తున నీరు పోకుండా చర్యలు తీసుకున్నాం. పూర్తి లీకేజీ అరికట్టేందుకు పాతపైపులైను మార్చి కొత్తగా ఎంఎస్ పైపులైనుతో నిర్మాణం చేయాల్సి ఉంది. దీని కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపడం జరిగింది. ఉన్నతాధికారులు మంజూరు చేసిన వెంటనే పనులు చేపట్టి నీరు వృథా కాకుండా చూస్తాం.

లీకేజీల పైపులైను

ఉమ్మడి జిల్లాగా ఉన్న సమయంలో మంజీరా నీరు సరఫరా చేసే నేపథ్యంలో 1965లో రెండు పైపులైన్లు నిర్మాణం చేశారు. అవి పాతపడటంతో ఇప్పటికే చాలా వరకూ లీకేజీలు అవుతున్నాయి. తాజాగా బాహ్యావలయ కూడలికి సమీపంలో పైపులైను పగిలి వారం రోజులుగా నీరు నక్కవాగులోకి వృథాగా పోతోంది. జలమండలి చర్యలు తీసుకున్నప్పటికీ పూర్తిస్థాయిలో లీకేజీలు అరికట్టడంలో విఫలం అయ్యారు. పటాన్‌చెరు ప్రభుత్వాసుపత్రి ముందు నిరంతరం లీకేజీతో అక్కడ బురదగా మారడంతో ఆసుపత్రికి వచ్చిపోయేవారికి ఇబ్బందిగా మారింది. అబ్కారీశాఖ కార్యాలయం సమీపంలో లీకేజీ తలెత్తడంతో అధికారులు అరికట్టేందుకు మరమ్మతులు చేస్తున్నారు. గతంలో శ్రీరాంనగర్ సమీపంలో కూడా మరమ్మతులు చేపట్టారు. పటాన్‌చెరు కూడలిలో కూడా చాలా సార్లు లీకేజీ ఏర్పడ్డాయి. ఇలా లీకేజీ రూపంలో రోజుకు 0.5 ఎంజీడీల నీరు వృథాగా పోవడంతో ఎవరికీ పయోజనం లేకుండా పోతుంది. తాగేందుకు గుక్కెడు నీరు సరఫరా చేయరు కదా లీకేజీ రూపంలో ప్రతి రోజూ వృథాగా పోతున్న నీరు విషయంలో అధికారులు ఎందుకు పట్టించుకోరని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అయితే ఇది దాదాపు 50 ఏళ్ల క్రితం నిర్మాణం చేసిన పైపులైను కావడంతో ఎక్కడిపడితే అక్కడ లీకేజీలు అవుతున్నాయని అధికారులే చెబుతుడటం విశేషం.

ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరాలి



కాలసూచికను ఆవిష్కరిస్తున్న పాలనాధికారి మాణిక్కరాజ్

సంగారెడ్డి టౌన్: తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలసూచికను స్థానిక పరిపాలన కార్యాలయంలో శనివారం పాలనాధికారి మాణిక్కరాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరేలా కృషిచేయాలని పిలుపునిచ్చారు. మెరుగైన సేవలతో ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శివప్రసాద్ మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులకు ప్రభుత్వం ప్రత్యేక అలవెన్సు కల్పించాలని కోరారు. జిల్లాల విభజన సందర్భంగా బదిలీచేసిన వారిని తిరిగి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి రాములు, కోశాధికారి గోపాల్, నాయకులు షఫి, వరప్రసాద్, దశరథ్, గుండెరావు, బాల్‌రాజ్, ఉమర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా గొర్రెల పంపిణీ



హాజరైన పశువైద్యాధికారులు, సిబ్బంది



సమీక్ష నిర్వహిస్తున్న లక్ష్మారెడ్డి

సంగారెడ్డి టౌన్: గొర్రెల పంపిణీ పథకం పారదర్శకంగా ముందుకు సాగుతోందని గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సంస్థ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక బహుళార్ధ పశువైద్యశాలలో పశువైద్యాధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. గొర్రెల పంపిణీలో జిల్లా రాష్ట్రంలో మూడో స్థానంలో ఉండటం అభినందనీయమన్నారు. పునరుత్పత్తిలోనూ ముందుండటం విశేషమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 9,674 యూనిట్లు పంపిణీ చేశామని ఇందుకుగానూ రూ.90కోట్లు వెచ్చించామని, తాజాగా రూ.5కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌తోపాటు కర్ణాటక, మహారాష్ట్రలకు అధికారుల బృందాలను పంపి మేలుజాతి గొర్రెలను సేకరిస్తున్నట్లు తెలిపారు. గొర్రెల పంపిణీతోపాటు రూ.425 విలువైన మందుల కిట్లు కూడా అందజేస్తున్నామని తెలిపారు. సంచార పశువైద్య వాహనాలు ఏర్పాటుచేసి సత్వర వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గొర్రెల పెంపకంపై ఆధారపడిన కుటుంబాలను ఆర్థికంగా ఉన్నత స్థానానికి తీసుకురావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం భారీగా నిధులు ఇస్తోందని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటే సత్ఫలితాలు ఉంటాయని తెలిపారు. పథకంలో తీసుకున్న యూనిట్లను విక్రయించే వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రాసానికి కొరత తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా రాయితీపై గడ్డివిత్తనాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు రామారావు రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి దుర్మరణం

● మరొకరి పరిస్థితి విషమం



చికిత్స పొందుతున్న సంజు

జహీరాబాద్ అర్బన్: ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ఘటనలో యువకుడు మృతిచెందగా మరొకరు తీవ్రంగా గాయపడినట్లు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ-2 ప్రభాకర్‌రావు తెలిపారు. కర్ణాటకలోని హుమ్నాబాద్ తాలుకా దేవులకుంట గ్రామానికి చెందిన సంజు(25) మరో వ్యక్తితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఖాసింపూర్ రోడ్డులో గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందిన యువకుడి వివరాలు తెలియరాలేదని, గాయపడిన సంజును జహీరాబాద్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి, వైద్యుల సలహాతో బీదర్ తరలించినట్లు స్థానికులు తెలిపారు.

యువతిని బెదిరించిన నలుగురిపై కేసు

వర్గల్(కల్హేర్): పెళ్లికి నిరాకరించిన యువతిని చంపుతామని, కుటుంబాన్ని అబాసుపాలు చేస్తామని బెదిరించిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిర్గాపూర్ ఎస్సై మహేష్ తెలిపారు. సిర్గాపూర్ మండలం వర్గల్ శివారులోని రూప్లానాయక్‌తండాకు చెందిన ఓ యువతి(20), ఉజులంపాడ్ గిరిజనతండాకు చెందిన మారుతి కొన్నాళ్లుగా ప్రేమించుకున్నారు. ఇటీవల మారుతి వారి పెళ్లి విషయాన్ని ఆ యువతి వద్ద ప్రస్తావించగా.. ఆమె నిరాకరించింది. దీంతో అక్కసు పెంచుకున్న మారుతి తన స్నేహితులైన బక్షిరాం, మాణిక్, భీంరావులతో కలిసి యువతిని చంపుతానని, కుటుంబాన్ని అబాసుపాలు చేస్తామని నిత్యం బెదిరింపులకు పాల్పడుతున్నాడు. శనివారం యువతి సిర్గాపూర్ ఠాణాలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు మారుతితో సహా ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి



మృతిచెందిన అళగర్‌స్వామి

జహీరాబాద్ అర్బన్: వెల్డింగ్ పనులు చేస్తుండగా విద్యుదాఘాతం తలెత్తడంతో ఆపరేటర్ మృతిచెందినట్లు పట్టణ ఎస్ఐ-2 ప్రభాకర్‌రావు తెలిపారు. అల్లిపూర్ శివారులోని కేతకి సంగమేశ్వర పుట్నాల మిల్లులో కొన్నాళ్లుగా తమిళనాడు తిరుచ్చి తాలుకా శేర్వారం పట్టి గ్రామానికి చెందిన అళగర్‌స్వామి(40) పనిచేస్తున్నట్లు చెప్పారు. మిల్లులో శనివారం వెల్డింగ్ చేస్తుండగా విద్యుదాఘాతంతో అపస్మారకస్థితికి చేరుకున్న అళగర్‌స్వామిని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించిగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారన్నారు. తోటి కార్మికుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

'బహుజనులు పాలిస్తేనే బంగారు తెలంగాణ'



మాట్లాడుతున్న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి చంద్రకుమార్

సంగారెడ్డి మున్సిపాలిటీ: బహుజనులు పాలించినప్పుడే బంగారు తెలంగాణ సాధ్యమని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. శనివారం స్థానిక అతిథి గృహంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే కొత్త పార్టీ పెడుతున్నట్లు చెప్పారు. రాష్ట్రాన్ని ఇప్పటి వరకు పాలించిన వారు సంపన్న వర్గాలకు ఏజెంట్లుగా పని చేశారని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజలు దుర్భరమైన జీవితాలు అనుభవిస్తున్నారని తెలిపారు. సమావేశంలో నాయకులు సందీప్, రాములు, దశరథ్, హైమద్, అందోలు కృష్ణ, సాహసం రాష్ట్ర అధ్యక్షుడు ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రులకు జబ్బుచేసింది..!

• తాగునీటి సౌకర్యం కరవు • డిప్యూటేషన్లలో వైద్యులు • వైద్యం అందక రోగుల ఇక్కట్లు

న్యూస్‌టుడే, నారాయణఖేడ్

సంగారెడ్డి జిల్లాలో 30 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పక్కా భవనాలు ఉన్నా... ఇతర సమస్యలతో సతమతమవుతున్నాయి. ఒక్కో పీహెచ్‌సీ 15 పడకల సామర్థ్యంతో ఉన్నాయి. పడకలు సరిపోకపోవడం, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్యులు, సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించకపోవడం తదితర సమస్యలతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. పీహెచ్‌సీల పర్యవేక్షణకు గతంలో ప్రభుత్వం క్లస్టర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి పీహెచ్‌సీలను పర్యవేక్షించేందుకు ఎస్పీహెచ్‌వోలను నియమించింది. జిల్లాల పునర్ విభజనలో భాగంగా క్లస్టర్ల వ్యవస్థను రద్దు చేయడంతో పర్యవేక్షణ కొరవడింది. సమస్యలు పరిష్కరిస్తేనే రోగులకు మేలు చేకూరే అవకాశాలు ఉన్నాయి.



వైద్యులందరు డిప్యూటేషన్‌పైనే కొనసాగుతున్న తుర్కపల్లిలో పీహెచ్‌సీ ఇదే...

పడకలు సరిపోక ఇబ్బందులు

ఖేడ్ నియోజకవర్గంలో ఎనిమిది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిజాంపేట, తుర్కపల్లి, మనూరు, కరస్‌గుత్తి, కల్హేర్, సిర్గాపూర్, కంగ్టి, పెద్దశంకరంపేటలో పీహెచ్‌సీలు ఉన్నాయి. ఆయా మండలాల్లో 51 ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయి. జనాభాకు తగినన్ని ఉపకేంద్రాలు లేకపోవడంతో రోగులకు సేవలు అందడంలో ఇబ్బందులు తప్పడం లేదు. ఒక్కో పీహెచ్‌సీ 15 పడకల సామర్థ్యం కలిగినవిగా ఉన్నాయి. పేదరికానికి పెట్టింది పేరుగా ఉన్న ఈ నియోజకవర్గంలో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించేవారు తక్కువ కావడంతో పీహెచ్‌లకు రోగుల తాకిడి అధికంగా ఉంటోంది. తగినన్ని మంచాలు లేకపోవడంతో రోగులను కింద పడుకోబెట్టి వైద్యం అందించాల్సిన పరిస్థితి. దీంతో కాస్త ఆర్థికంగా ఉన్న రోగులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించక తప్పని పరిస్థితులు ఉన్నాయి. కరస్‌గుత్తి, కల్హేర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిని 30 పడకలుగా పెంచడానికి గతేడాది రూ.2 కోట్లు మంజూరయ్యాయి. కల్హేర్‌లో పనులు కొనసాగుతున్నాయి. ఆయా పీహెచ్‌సీలకు పడకలు విస్తరిస్తున్నట్లుగానే మిగిలిన ఆరు పీహెచ్‌సీల్లోనూ 30 పడకలతో విస్తరిస్తే సేవలు సక్రమంగా అంది రోగులకు ఇబ్బందులు దూరమవుతాయి.



నిజాంపేట పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న పాలనాధికారి (పాతచిత్రం)

తాగునీటి ఇబ్బందులు

జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల్లోనూ తాగునీటి కోసం రోగులతోపాటు వారి వెంట సహాయకులుగా వచ్చే వారికి ఇబ్బందులు తప్పడం లేదు. నీటి వసతులు అన్ని పీహెచ్‌సీల్లో ఉన్నా మోటార్లు కాలినా.. సకాలంలో మరమ్మతులు చేయించకపోవడం తదితర కారణాల వల్ల నీటి సమస్యలు తప్పడం లేదు. కొన్ని ప్రాంతాల్లో వైద్యులు, సిబ్బంది దాహార్తిని తీర్చడానికి పీహెచ్‌సీల్లో చిన్నచిన్న నీటిశుద్ధి పరికరాలను ఏర్పాటు చేశారు. ఖేడ్‌లో 30 పడకలకు సంబంధించిన ఆసుపత్రితోపాటు నిజాంపేటలో పీహెచ్‌సీ ఉంది. మండలంలో 36 గ్రామాలు ఉన్నాయి. నిజాంపేట పీహెచ్‌సీ ఖేడ్‌కు 15 కి.మీల దూరంలో ఉంది. మండలంలోని చాప్టా(కె) ఖేడ్ నుంచి 8 కి.మీల దూరంలో ఉంది. ఈ గ్రామవాసులు నిజాంపేట పీహెచ్‌సీకి వెళ్లాంటే ఖేడ్ మీదుగా వెళ్లాలి. అంటే 23 కి.మీలు వెళ్లాలన్నమాట. మిగితా అనేక గ్రామాలకు సంబంధించి ఇదే పరిస్థితి. పరిస్థితుల దృష్ట్యా అన్ని గ్రామాలకు అనుకూలంగా మరో పీహెచ్‌సీని నిర్మించాలనే డిమాండ్ అనాదిగా ఉండగా ఎట్టకేలకు రెండేళ్లకిందట తుర్కపల్లిలో పీహెచ్‌సీ నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరుకాగా పనులు కూడా పూర్తయి ప్రారంభం కావడంతో పలు గ్రామాల వారికి మేలు చేకూరే అంశమే. అయినా వైద్యురాలితోపాటు సిబ్బంది అంతా ఇతర పీహెచ్‌సీల నుంచి డిప్యూటేషన్‌పై నియమితులైన వారే కావడంతో సేవలు సక్రమంగా అందని పరిస్థితి నెలకొంటుందని రోగులు వాపోతున్నారు. వైద్యులు, సిబ్బంది పోస్టులను కేటాయిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు ఇచ్చింది. వీటిని త్వరగా కేటాయిస్తేనే ప్రజల ఇబ్బందులు దూరమవుతాయి.



నిజాంపేటలో పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన నీటిశుద్ధి పరికరం

రూర్బన్‌తో ఖేడ్‌కు మేలు

రూర్బన్ పథకం కింద ఖేడ్ మండలానికి వైద్య పరంగా మేలు చేకూరనుంది. ఈ పథకం కింద ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలు లేని అన్ని పంచాయతీల్లోనూ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే అయిదుచోట్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి భూమి పూజలు చేశారు. త్వరలోనే ఆయా నిర్మాణాలు ప్రారంభం కానున్నాయి. ఇవి పూర్తయితే వైద్య పరంగా మేలు చేకూరే అవకాశం ఉంటుంది.

సక్రమంగా సేవలు అందించేలా చర్యలు

– గాయత్రీదేవీ, ఇన్‌ఛార్జీ డీఎంఅండ్‌హెచ్‌వో

పీహెచ్‌సీల్లో సక్రమంగా వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకుంటాం. వైద్యులు, సిబ్బంది అనధికారికంగా గైర్హాజరైతే ఉపేక్షించబోం. వాటిల్లో సమస్యలు గుర్తించి పరిష్కరించడానికి కృషిచేస్తాం. క్లస్టర్ల వ్యవస్థ తొలగించినా జిల్లా పరిధి చిన్నదిగా మారడంతో పర్యవేక్షణలో ఇబ్బంది ఉండదు.

జిల్లెల వాగు కబ్జాపై మంత్రి ఆరా



పరిశీలిస్తున్న నీటిపారుదల శాఖ ఏఈ ఉపేందర్‌రెడ్డి

ఖాజీపల్లి, జిన్నారం: 'జిల్లెల వాగు మాయం' శీర్షికన 'ఈనాడు'లో శుక్రవారం ప్రచురితమైన కథనానికి రాష్ట్ర నీటిపారుదల శాఖామాత్యులు టీ హరీశ్‌రావు స్పందించారు. ఈ మేరకు విలువైన వాగు కబ్జాపై తనకు నివేదిక ఇవ్వాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారమే ఈ విచారణ ప్రారంభమైంది. కానీ విశ్రాంత ఏఈ నివేదిక ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉండదు కాబట్టి.. శనివారం గుమ్మడిదల ఏఈ ఉపేందర్‌రెడ్డి వాగును పూర్తిగా పరిశీలించారు. దుండిగల్ శివారు నుంచి పారిశ్రామికవాడ దిగువ భాగం వరకు వాగు కబ్జా అయిన తీరును పరిశీలించారు. ఇటీవల వాగును పూడ్చి వేసిన ప్రాంతంతో పాటు దిగువన వాగుకు అడ్డంగా నిర్మిస్తున్న షెడ్లను ఆయన గుర్తించారు. గ్రామ చిత్ర పటంలో వాగు వివరాలు ఉంటాయని తెలిపారు. దిగువ భాగంలో వాగును గుర్తించిన ఆయన పరిశ్రమల మధ్య కూడా వాగు ఉండి తీరుతుందని అన్నారు. వాగు ప్రాంతంతో పాటు ఇరు పక్కలా 9 మీటర్ల చొప్పున ఎటువంటి నిర్మాణాలు చేయకూడదనే నిబంధనలు ఉన్నాయని ఆయన 'న్యూస్‌టుడే'తో తెలిపారు. ఇదిలా ఉండగా చెరువులు, కుంటలు, వాగుల పక్కల ఏ నిర్మాణలు చేసినా తమ శాఖ నిరభ్యంతర పత్రాన్ని తీసుకోవాల్సి ఉందని చెప్పారు. అయితే ఇక్కడ ఏ పరిశ్రమ అనుమతులు తీసుకోలేదని అన్నారు. సమస్యపై నీటి పారుదల శాఖ మంత్రికి నివేదిక ఇస్తుందని చెప్పారు.

ఈనాడు కథనానికి స్పందన

పాఠశాలలో నమూనా ఎన్నికలు

జహీరాబాద్ అర్బన్: విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన నమూనా ఎన్నికల ప్రక్రియ ఆద్యాంతం ఆకట్టుకుంది. మండలంలోని అల్గోల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. విద్యార్థులకు ఎన్నికల గుర్తులు కేటాయించి నమూనా బ్యాలెట్ పత్రాలు రూపొందించారు. గుర్తింపు కార్డులతో విద్యార్థులు బారులు తీరి ఓటును వేశారు. అనంతరం ఓట్ల లెక్కింపు పూర్తిచేసి బరిలో నిలిచిన ఆరుగురిలో తుకారాం పదకొండు ఓట్లతో విజేతగా నిలిచినట్లు ప్రకటించి గెలుపు పత్రాన్ని అందజేశారు. నమూనా ఎన్నికల నిర్వహన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు జైపాల్, పుష్పలత, రాందాస్, సంగయ్య, మేహరాజ్, సాయికుమారి, శ్రీలత పాల్గొన్నారు.



ఓటు వేసేందుకు గుర్తింపు కార్డుతో బారులు తీరిన జిల్లా పరిషత్తు అల్గోల్ విద్యార్థులు



ఓటు వేసి సిరా గుర్తు చూపుతున్న విద్యార్థినులు...

పటాన్‌చెరు

గ్రామాల్లో అభివృద్ధి పనులు

పటాన్‌చెరు: గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీపీ శ్రీశైలం యాదవ్ అన్నారు. ఈ మేరకు శనివారం పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో జరుగుతున్న సీసీ రహదారి నిర్మాణ పనులు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించకపోతే చర్యలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. గుత్తేదారులను బ్లాక్‌లిస్టులో పెడతామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి వెంకటరెడ్డి, చిట్కుల్ సర్పంచి రవీందర్, మల్లేష్, హనుమంత పాల్గొన్నారు.

హలో ఈనాడు



పటాన్‌చెరు	: 8008573228
పటాన్‌చెరు అర్బన్	: 8008573229
రామచంద్రాపురం	: 7093981590
జిన్నారం	: 8008573231
గుమ్మడిదల	: 8008573232
అమీన్‌పూర్	: 7993300558

న్యూస్‌టుడే, పటాన్‌చెరు అర్బన్, రామచంద్రాపురం రూరల్, గుమ్మడిదల

సమస్య: పటాన్‌చెరు రాఘవేంద్రకాలనీలో కుక్కల బెడదతో తట్టుకోలేకపోతున్నాం.
–సంతోష్, పటాన్‌చెరు

సమాధానం: కుక్కల బెడదను నివారించేలా చర్యలు తీసుకుంటాం. **–రంజిత్, వెటర్నరీ డైరెక్టర్**

సమస్య: పటాన్‌చెరు గోకుల్‌నగర్‌లో ఉన్న శ్మశానవాటికను అభివృద్ధి చేయాలి **–సుధాకర్, పటాన్‌చెరు**

సమాధానం: త్వరలోనే అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటాం. **–వెంకటరమణ, గ్రేటర్ ఏఈ**

సమస్య: పటాన్‌చెరు పట్టణంలో వేగనియంత్రికలు ఎక్కువగా ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు పడుతున్నాం. **–నారాయణ, పటాన్‌చెరు**

సమాధానం: ప్రైవేటుగా వేగ నియంత్రికలు ఏర్పాటు చేసేవారిపై చర్యలు తీసుకుంటాం.
–వెంకటరమణ, గ్రేటర్ ఏఈ

సమస్య: రామచంద్రాపురం ఎల్ఐజీ కాలనీలో మంజీరా పైపులైన్ పగిలి నీరు వృథాగా పోతున్నాయి. పైపులైన్ ను బాగు చేయాలి.
– శ్రీనివాస్‌యాదవ్, ఆర్‌సీపురం

సమాధానం: మా దృష్టికి రాలేదు. తప్పకుండా మరమ్మతు చేయించి లీకేజీ అరికడతాం.
– వినోద్, డీజీఎం జలమండలి

సమస్య: గుమ్మడిదల గ్రామంలోని ఎరుకలవాడలో మురుగు నీటితో ఇబ్బందులు పడుతున్నాం.
–భిక్షపతి, గుమ్మడిదల

సమాధానం: సిబ్బందితో నీటి లీకేజీని సరిచేస్తాం, మురుగు నీరు తొలగిస్తాం.
–సంతోష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి, గుమ్మడిదల

సమస్య: బొంతపల్లి గ్రామంలోనికి వెళ్లే రోడ్డు అసంపూర్తిగా ఉంది. **–సందీప్, బొంతపల్లి**

సమాధానం: త్వరలో పూర్తి చేస్తాం.
–మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి

ప్రగతిలో ప్రథమ స్థానమే ధ్యేయం

- రూ.260కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు
- వరద ముంపు కష్టాలను తొలగిస్తాం
- 'న్యూస్‌టుడే'తో పశ్చిమజోన్ కమిషనర్ హరిచందన



ముఖాముఖి

శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే

'ప్రస్తుతం గ్రేటర్‌లో పశ్చిమ మండలం అభివృద్ధిలో ముందుంది.. కొత్త సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేసి ప్రజానీకానికి అందించడమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తాం..' అని పశ్చిమమండలం జోన్ కమిషనర్ దాసరి హరిచందన పేర్కొన్నారు. గ్రేటర్‌లో కీలకమైన సర్కిళ్లుగా కూకట్‌పల్లి, మూసాపేట, శేరిలింగంపల్లి, చందానగర్, పటాన్‌చెరు ఉన్నాయి. గ్రేటర్‌కి అత్యధిక ఆదాయం అందించే ప్రాంతాలుగా గుర్తింపు ఉండటంతో పాటు శరవేగంగా జనాభా పెరుగుతున్న ప్రాంతాలివి. అత్యధికంగా తెలుగు రాష్ట్రాల ప్రజానీకంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్రాలవారు ఇక్కడ ఉంటున్నారు. సమస్యలూ అదే స్థాయిలో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో నూతన సంవత్సరంలో సమస్యల పరిష్కారం తీరు, వివిధ అభివృద్ధి అంశాలు, చేపట్టనున్న కార్యాచరణ ప్రణాళికను 'న్యూస్‌టుడే'తో ముఖాముఖిలో జోన్ కమిషనర్ హరిచందన వెల్లడించారు. రాబోయే కాలంలో పశ్చిమ మండలాన్ని మరింతగా అభివృద్ధి పనులు నిర్వహించి ఉన్నత స్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. రూ. 260కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు గ్రేటర్ కమిషనర్‌కి అందించామన్నారు. అంశాల వారీగా తెలిపిన పలు వివరాలు ఆమె మాటల్లోనే.. ఇదిగో..

ఫలాలందనున్నాయ్..

ప్రధానంగా మాదాపూర్ ప్రాంతంలో ఎస్ఆర్‌డీపీకి చేపట్టిన అండర్ పాస్‌వేను ఆరంభించబోతున్నాం. త్వరలో మైండ్‌స్పేస్ వద్ద పనులు పూర్తిచేయనున్నాం. ఇలా ట్రాఫిక్ సమస్య పరిష్కారం లక్ష్యంగానే పెద్దయెత్తున పనులు పశ్చిమ మండలంలోనే సాగుతున్నాయి. ఇదే ఒరవడిని కొనసాగిస్తాం. త్వరలో ఖాజాగూడ స్టేడియాన్ని ప్రారంభించనున్నాం. స్థానికంగా చందానగర్ స్టేడియం మినహా ప్రజానీకానికి ఏమీ అందుబాటులో లేవు. అందుకే కేపీహెచ్‌బీలో ప్లేపార్కు ఏర్పాటుకు నిర్ణయించాం. కొండాపూర్‌లో పెట్ పార్కు అందుబాటులోకి తీసుకురాబోతున్నాం. కేపీహెచ్‌బీ సాగుతున్న ఫ్లైఓవర్ పనులు త్వరితగతిన పూర్తి చేయనున్నాం. కైత్లాపూర్ ఫ్లైఓవర్‌కి సంబంధించి స్థల సేకరణ అడ్డంకులూ తొలగించాం. హాఫీజ్‌పేట పైప్‌లైన్ రోడ్డు విస్తరణ ప్రజానీకానికి చాలా అవసరమైంది. ఈ రోడ్డులో పాతపైప్‌లైన్లు ఉండటంతో లీకవుతున్నాయి. ఈ రోడ్డు విస్తరణను ప్రణాళికలో ఉంచుకున్నాం. ఎప్పటికప్పుడు రోడ్లపై గుంతలు పూడ్చడానికి జోన్‌కి ఓ యంత్రాన్ని తీసుకురాబోతున్నాం.

పౌరసేవలు మరింత మెరుగ్గా..

అన్ని సర్కిళ్లలో అధికారులు ప్రజానీకానికి అందుబాటులో ఉండటం.. సమస్యలను వీలైతే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్న ప్రధాన ఉద్దేశంతో ముందుకు సాగుతున్నాం.

భూగర్భడ్రైనేజీ బాగుకి..

పెద్దఎత్తున పెరిగిపోతున్న జనాభాతో పాటు ఇక్కడ భూగర్భడ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. గతంలో జలమండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పైపైలైన్లు, ఎస్టీపీలు వాడుకలోకి తీసుకురావడంతో పాటు అవసరమైన చోట ఏర్పాటు, మరికొన్ని ఎస్టీపీల నిర్మాణం అవసరం. భూగర్భడ్రైనేజీ బాగుకావాలంటే రూ. 400 కోట్లు అవసరమని ఓ అంచనా. ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్నదాన్ని మరింత మెరుగ్గా చేయాలని నిర్ణయించాం. గల్లీల్లో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి మధ్య మండలంలో వినియోగిస్తున్న చిన్నపాటి ఎయిర్‌టెక్ మిషన్లు ఇక్కడ డివిజన్‌కి ఒకటి చొప్పున తెప్పిస్తున్నాం. దాదాపు 75 చెరువులు, కుంటలు ఉన్నాయి. వీటిలోకి మురుగు చేరకుండా కాపాడటానికి ఎస్టీపీల నిర్మాణం అవసరం. ఇందుకు ప్రణాళిక తయారవుతోంది.

పనుల మందగమనంపై కఠిన చర్యలు

గతంలో ఒక్కో గుత్తేదారు చాలా పనులు దక్కించుకొని ఇష్టమొచ్చినప్పుడు చేసే ప్రక్రియ సాగేది. ఇలాంటివారిని నియంత్రించడానికే దక్కించుకున్న పనులు చేస్తేనే కొత్త పనులు వచ్చేలా చేశాం.. దీంతో ఫలితాలు రాబోతున్నాయి. పాత పనులపై అందరి గుత్తేదారులతో సమావేశం ఏర్పాటుచేస్తాం. అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని సహించేది లేదు.

వరద ముంపు నుంచి బయటకు..

అన్ని సర్కిళ్లలో చాలా ప్రాంతాల్లో ప్రజానీకాన్ని వరద ముంపు నుంచి బయటపడేడయమే లక్ష్యంగా చర్యలు చేపడుతాం. ఆక్రమణలతో క్లిష్టంగా మారిన నాలాల ప్రాంతాలను గుర్తించాం పశ్చిమమండలంలో 827చోట్ల నాలా విస్తరణకు నిర్ణయం తీసుకున్నాము. చందానగర్ సర్కిల్ పరిధిలో అడ్డంకులన్నీ తొలగి పనులు వేగంగా సాగుతున్నాయి. కూకట్‌పల్లి, మూసాపేట ప్రాంతాల్లో ఇబ్బందికరంగా ఉంది. దీన్ని అధిగమిస్తాం. నాలా పరిపాహక ప్రాంతవాసులు ప్రత్యామ్నాయంగా ఇళ్లు అడుగుతున్నారు. దీనిపై చర్చలు సాగుతున్నాయి.

భారీగా అభివృద్ధి పనులు

తాజాగా పశ్చిమ మండలంలో రూ. 260కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపడం జరిగింది. చాలా పనులు ఆరంభంకానున్నాయి. పెద్దయెత్తున అభివృద్ధి పనులు ఆయా సర్కిళ్ల పరిధిలో సాగనున్నాయి. ఇంజినీరింగ్ అధికారులు పూర్తిస్థాయిలో నిమగ్నమై పనులు పూర్తి చేయించనున్నారు.

ఎంఎంటీఎస్ వేళలు



పటాన్‌చెరు అర్బన్: **(ఆదివారం రోజు వేళల్లో మార్పులు తప్పనిసరి)**

లింగంపల్లి నుంచి ఫలక్‌నూమా: 4.25, 5.55, 6.30, 7.05, 7.45, 8.23, 9.00, 9.25, 10.05, 10.45, 11.30, 12.00, 12.40, 13.10, 13.20, 14.30, 14.50, 15.45, 16.08, 16.25, 17.05, 17.35, 18.10, 18.35, 19.15, 19.38, 20.20, 20.45, 21.10, 21.45, 22.25 **(చివరిది సికింద్రాబాద్ వరకూ మాత్రమే)**

లింగంపల్లి నుంచి హైదరాబాద్ : 5.25, 5.50, 6.38, 7.20, 8.00, 8.43, 9.19, 9.55, 10.29, 11.05, 11.48, 12.30, 13.05, 15.00, 16.13, 17.15, 18.09, 18.40, 19.01, 19.55, 21.00, 21.55, 22.45

బిందు తుంపర పరికరాల పరిశీలన



పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారులు

గుమ్మడిదల: పొలం బడిలో భాగంగా ఉద్యానశాఖ, ఆత్మ కమిటీ సభ్యులు గుమ్మడిదలలో కూరగాయల పంటలను పరిశీలించారు. శనివారం గుమ్మడిదలలో కూరగాయలను బిందు తుంపర సేద్యం ద్వారా సాగు చేస్తున్న విధానాన్ని ఉద్యానశాఖ అధికారిణి శైలజ, ఆత్మ కమిటీ ఛైర్మన్ కుమార్‌గౌడ్‌లు ప్రత్యేకంగా పరిశీలించి, పరికరాల పనితీరుపై ఆరా తీశారు. టమాట, కాలిఫ్లవర్, మిర్చి పంటలకు బిందు పరికరాల ద్వారా సాగు చేస్తే నీరు ఏ మేరకు అవసరమవుతోంది, ఎకరా పంట ఎన్ని గంటలలో పారుతుంది తదితర విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఉద్యానశాఖ సిబ్బంది ప్రశాంత్ రైతులు ఉన్నారు.

ఉత్తమ ఫలితాలతోనే దాతలకు సంతృప్తి

జిన్నారం: దాతలు చేసే సాయానికి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినపుడే సంతృప్తి కలుగుతోందని తెరాస యువత జిల్లా అధ్యక్షుడు జి వెంకటేశం గౌడ్ అన్నారు. శనివారం జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు క్రీడా పరికరాలు, నీటి డబ్బాలు, ఇతర స్టడీ మెటీరియల్‌ను అందించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కుమారుడు విక్రమ్‌రెడ్డి వీటిని విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, టీఆర్ఎస్‌వీ జిల్లా సమన్వయకర్త కృష్ణకాంత్, నాయకులు చెన్నారెడ్డి, మహేశ్‌గౌడ్, నీలం సంజీవ, ఆదర్శ్, నిఖిల్, భారత్, భాస్కర్, శ్రీకాంత్, సందీప్‌లు పాల్గొన్నారు.



విద్యార్థులకు సామాగ్రిని అందిస్తున్న నాయకులు

ఉత్తమ యువజన సంఘాలకు అవార్డులు

జిన్నారం: సామాజిక సేవా, ఇతర ప్రజా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న యువజన సంఘాలకు అవార్డులు ఇచ్చే ఏర్పాట్లు చేసినట్లు మండల యువజన సంఘాల సమితి అధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు. సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాల కృష్ణ ఆదేశాల మేరకు ఈ ఏడాదికి అవార్డులు ఇస్తామని చెప్పారు. ఈ నెల 12 నుంచి నిర్వహించే యువజన వారోత్సవాల సందర్భంగా అవార్డుల ప్రధానోత్సవం ఉంటుందని చెప్పారు. యువజన సంఘాలు చేసిన కార్యక్రమాల ఆధారాలు, ఫొటోలు, పత్రికలలో వచ్చిన క్లిప్పింగ్‌లతో తమకు సమర్పించాలని కోరారు. పూర్తి వివరాలకు 9948924924, 9573999070, 9885252277 నంబరులో సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు పుస్తకాలు అందజేత

అమీన్‌పూర్: పదో తరగతి తరువాత ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండే కోర్సులను ఎంచుకోవాలని నిర్మాణ్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఏలే వెంకట నారాయణ సూచించారు. సంస్థ ఆధ్వర్యంలో శనివారం బీరంగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు, పదోతరగతి తరువాత తీసుకోవాల్సిన కోర్సులపై అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో బ్రిజేష్ అగర్వాల్, మాకం మల్లేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘునాథ్, రామకృష్ణ, శశి, పవన్ ఉన్నారు.



నోటు పుస్తకాలు అందిస్తున్న వెంకటనారాయణ

పటాన్‌చెరు

క్రీడలకు ప్రాధాన్యం

రామచంద్రాపురం రూరల్: క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. భెల్ స్టేడియంలో ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్ని ప్రాంతాల్లో క్రీడలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. చిన్నతరహా స్టేడియాలు నిర్మించనున్నామని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అంజయ్యయాదవ్, ఎంపీపీ యాదగిరియాదవ్ పాల్గొన్నారు.

సమస్యల మాలిక.. తీర్చాలి మీరిక...

న్యూస్‌టుడే, అమీన్‌పూర్: అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలో కాలనీల్లో పలు సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాటిని పరిష్కరించాలని కోరుతున్నా.. ఎవరూ పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

రాకపోకలకు ఇబ్బందులు



మంజీర నగర్‌లో రోడ్డుపైన ఉన్న చెత్త

రోడ్డుపైనే చెత్త పారబోయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలోని మంజీరనగర్ కాలనీలో ప్రధాన రహదారిపైనే చెత్తను పారబోస్తున్నారు. దాంతో పరిసరాలన్ని దుర్గంధంగా మారుతున్నాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నారులు రోగాల బారిన పడుతున్నారు. రోడ్డుపై చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినా ఫలితం లేదంటున్నారు. అధికారులు స్పందించి చెత్త వేయకుండా చూడాలని కోరుతున్నారు.

అసంపూర్తిగా రోడ్డు..



అసంపూర్తిగా ఉన్న సేఫ్ వే, గ్రీన్ ఫీల్డ్ రోడ్డు

తొమ్మిది కాలనీలు సుమారు మూడు వేల ఇళ్లు ఉన్న రోడ్డు సక్రమంగా లేకపోవడంతో నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత ఏడాది ఈ రోడ్డు నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కానీ రోడ్డు నిర్మాణం జరగలేదు. నాలుగు నెలల క్రితం కాలనీ అసోసియేషన్ల ఆధ్వర్యంలో సగం రోడ్డును నిర్మించుకున్నారు. మరో సగం అలాగే ఉంది. దాంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డును త్వరగా పూర్తి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

నియంత్రిక చుట్టూ..

అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలోని సాయి భగవాన్ కాలనీలో దేవాలయానికి వెళ్లే దారిలో ఉన్న విద్యుత్తు నియంత్రిక చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి ప్రమాదకరంగా మారాయి. దాంతో తరుచూ విద్యుత్తు ప్రసారంలో అంతరాయం జరుగుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిచ్చి మొక్కలు తొలగించి నాణ్యమైన విద్యుత్తు సరఫరా అయ్యేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



సాయిభగవాన్ కాలనీలో...

రోడ్డుపైన మురుగు..

రోడ్డుపైన మురుగు పారడంతో రెండు కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సిమెంటు రోడ్డు కాస్త మురుగు కాలువను తలపిస్తోంది. ఏడాది కాలంగా ఇదే పరిస్థితి ఉన్నా.. పట్టించుకునే వారే కరవయ్యారని బీరంగూడ గుట్ట కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో మురుగునీరు పారకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



గుట్టకాలనీ సాయి కాలనీ మధ్యలో..

గో ఆధారిత వ్యవసాయం అవసరం



గోశాలను సందర్శించిన విద్యార్థులు

అమీన్‌పూర్, న్యూస్‌టుడే: దేశంలో గో ఆధారిత వ్యవసాయం రావాలని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల అధ్యక్షుడు ఏనుగు దమోదర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం భారతీనగర్‌లోని విద్యాభారతి పాఠశాల విద్యార్థులు గోశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారికి గోవు, గో ఆధారిత వ్యవసాయం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గోశాల ప్రధాన కార్యదర్శి రాంవిలాస్ తివారీ, సుఖ్‌దేవ్ జ్యోషి, భూపాల్‌రెడ్డి, పంచగవ్య డాక్టర్ సుదర్శన్‌సింగ్ లోథా, విద్యాభారతి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ



పూజల్లో పాల్గొన్న నాయకులు

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: రామచంద్రాపురం మండలం కొల్లూరు గ్రామంలో ఉప సర్పంచి రాజుగౌడ్ నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి కాంగ్రెస్‌పార్టీకి చెందిన ప్రముఖులు హాజరయ్యారు. శనివారం మధ్యాహ్నం పూజ ముగిసిన అనంతరం మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, డీసీసీ అధ్యక్షురాలు సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు కాటా శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ సభ్యుడు ప్రభాకర్, కార్పొరేటర్ శంకర్‌యాదవ్‌లు పూజల్లో పాల్గొన్నారు.

రెండో రోజు వాలీబాల్, చెస్ పోటీలు

పటాన్‌చెరు అర్బన్: పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన యువతరంగం రెండోరోజు పోటీల్లో విద్యార్థులకు వాలీబాల్, చెస్ పోటీలు నిర్వహించారు. అందులో గెలుపొందిన వారికి క్లస్టర్ స్థాయికి ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, అధ్యాపకులు కృష్ణయ్య, యోగిబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి అందజేత

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ గ్రామానికి చెందిన భాగ్యమ్మకు రూ.60 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిపాల్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ యాదవ్, వెంకటేశ్‌గౌడ్, శ్రీధర్‌చారి పాల్గొన్నారు.

వావిలాలలో గ్రామ సభ

వావిలాల, జిన్నారం: వావిలాలలో శనివారం గ్రామసభను నిర్వహించారు. సర్పంచి రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు గ్రామ సమస్యలపై చర్చించారు. ఆదాయ వ్యయాలు, గ్రామంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై చర్చించారు. కార్యక్రమంలో కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోండి

నల్లవల్లి, గుమ్మడిదల: ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకమిటీ ఛైర్మన్ కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం నల్లవల్లి, కొత్తపల్లి గ్రామాల్లో మత్స్యశాఖ, ఆత్మ కమిటీలు సంయుక్తంగా ముదిరాజ్ సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. గ్రామాలలో మత్స్యశాఖ సంఘాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సంఘాలను ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు, ఇతర రుణాలు, రాయితీలు పొందవచ్చన్నారు. మత్స్యశాఖ సభ్యత్వం తీసుకుని సంఘాలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలన్నారు. మత్స్యశాఖ ఏడీ డేవిడ్ పథకాలను వివరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రభాకర్‌రెడ్డి, సత్తయ్య, రామప్ప, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలపై సత్వరమే పరిష్కారం

బొంతపల్లి, గుమ్మడిదల: గ్రామ సమస్యలు సత్వరమే పరిష్కరిస్తామని బొంతపల్లి సర్పంచి గటాటి ఉమారాణి అన్నారు. శనివారం బొంతపల్లి పంచాయతీ కార్యాలయంలో సర్పంచి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ముందుగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామ ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి మల్లారెడ్డి వివరించారు. గ్రామంలో చేయవలసిన పనులను దశలవారీగా పూర్తి చేస్తమని సర్పంచి తెలిపారు. ఉపసర్పంచి గౌరీశంకర్‌గౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు సురభి నాగేందర్‌గౌడ్, ఆలయ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గటాటి భద్రప్ప, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు గిద్దెరాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచి గటాటి ఉమారాణి

దర్గా అభివృద్ధికి స్థలం



దర్గాలో ఎమ్మెల్యే

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: దర్గాను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం పటాన్‌చెరు మండలం పోచారం గ్రామ పరిధి బచ్చుగూడ కూడలిలోని దర్గాను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దర్గాను సందర్శించడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి తరలి వస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో కుమార్‌గౌడ్, అంతిరెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తలు దృష్టి సారించాలి

జిన్నారం: ప్రజా సమస్యలపై కార్యకర్తలు దృష్టి సారించాలని మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు కాట సుధారాణి అన్నారు. ఆమెను శనివారం జిన్నారం కాంగ్రెస్ నాయకులు నరేందర్‌రెడ్డి, యాదిరెడ్డి, పంబాల వీరేశ్‌లు ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కార్యకర్తలు ప్రజల కోసం పోరాటం చేయాలని అన్నారు.



కాట సుధారాణిని సత్కరిస్తున్న నరేందర్‌రెడ్డి నాయకులు

సంప్రదాయాలను మరిచిపోవద్దు



సంప్రదాయ వేషధారణలో విద్యార్థులు

అమీన్‌పూర్, న్యూస్‌టుడే: మన సంస్కృతి సంప్రదాయాలను మరిచిపోకూడదని బీరంగూడ రెయిన్‌బో పాఠశాల ఛైర్మన్ రాంబాబు పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో విద్యార్థులకు సంస్కృతి సమ్మేళన్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సంప్రదాయ పండగల కోసం దుస్తులను ధరించి ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సౌజన్య, డైరెక్టర్ వసంత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

EDUCATION

B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed (Direct Exams March 2018) L.B.nagar Hyd/ M.nagar Geetha Acadamy Cell: 8106712628, 9441016103, 9701420421

FLAT FOR SALE

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

రూ.15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.

HOUSE FOR SALE

శామీర్‌పేట దగ్గర HMDA గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధరలు 24 లక్షలు & 30 లక్షలు & ఓపెన్ ప్లాట్లు 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. PMAY, స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd అశోక్ ✆ 95159 79010.

JOBS

A Leading MNC (USA ESTD.) is Looking for Marketing Executives (M/F) and Team Leaders (100 Positions) Recruitment All Over AP & Telangana (All Districts) Qly: PG, UG and Sal: 10K - 15K (Fixed Salary + Excellent Incentives) Contact us at: hr@avadoha.com ✆ 9100666352

అమెరికా వెళ్ళుటకు విజిటింగ్ వీసా కలిగిన మహిళ, ఇంట్లో పని, ఇద్దరు పిల్లలను చూసుకొనుటకు కావలెను. ఫోన్: 9652432483

MARKETING / SALES

Earn Beyond your Imagination by end of this month Marketing skills Required any age Male or Female ✆ 7842409080/ 9581952957/ 9849586500



2 Years old Pure Murraiah 7 Male Buffaloes for Sale Contact : 9666923332/ 9666966686

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం, మలబారువేప, త్రైవాన్‌జామ లభించును. మా ప్రత్యేకత 2 సం॥ సర్వీసు & రీప్లేస్‌మెంట్ ✆ 81850 37777, 97055 99599.

POULTRY

నిన్నటి రోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 398/- చిల్లర ధర రూ॥ 4.60 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 52/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.



ఖమ్మం, సత్యం ఇంజనీరింగ్ కంపెనీ నందు ప్లైయాష్ బ్రిక్స్ కొరకు పాన్ మిక్సర్, హైడ్రాలిక్ మిషన్స్ మరియు ఇటుకలు కొరకు సంప్ర॥ 9000064433, 9000074433

VEHICLES FOR SALE

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabirbanik@sugunafoods.co.in Ph: 7680901127, 040-30923000

VEHICLES WANTED

Wanted Cars for Lease, with Agreement. Monthly Mini: 20,000, Sedan: 25,000, Suv: 27,500. Cont: Varma Travels, Miyapur, Ameenpur ✆ 7780414158, 9642254258

లాంగ్ చాచిస్ (32 అడుగుల బాడీ) గల 10 టైర్లు లారీలు కావలెను. ✆ 99669 37369, 93921 21613.



WANTED DEALERS / AGENTS

Distributors Wanted for Patanjali Products. Respond with Valid Drug License to chak.gadde@otify.in ✆ 040-33462433/ 9294005679.

Wanted Distributors: ప్రముఖ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353/ 9849777717.

మనీ ట్రాన్సర్స్, టికెట్ బుకింగ్స్, ఇతర ఆన్‌లైన్ సర్వీసులు, ఇవ్వబడును. తక్కువ పెట్టుబడితో లాభం, జిల్లావారీగా నెట్వర్క్ కలిగిన డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 7286030004/ 7286030005.

డిస్ట్రిబ్యూటర్స్ కావలెను: ఏరియావైస్‌గా ఇంజిన్ ఆయిల్ డిస్ట్రిబ్యూటర్స్ కావాలి. తక్కువ పెట్టుబడి పెట్టండి అధిక సంపాదన పొందండి. 7396224828, 8688608517

BUSINESS OFFER

We Require Investors to Extend the Newly Created Multi Vendor (Shop owner) Sites of impfocus.com ✆ 7331153350.

Lotusfast Pvt. Ltd. is recruiting Dist. Franchisees to deliver online E-Commerce Products. Interested candidate can contact us. www.lotusfast.store (or) 90300 03900 & Hyd. Region Z.M. Rajesh. 75695 89469.

Are You a B.Com/ M.Com/ MBA Graduate, Want to Earn 50,000+ PM by starting an Accounts Institute in your Area. ✆ 7095888895.

Free Distribution & Dealership Opportunity to Setup Showroom for High Speed Electric 2 & 3Wheeler Vehicles with Caiman Auto Ltd. Avail. 50% Credit on Stock Limited Offer, ✆ 7799992221, 9515171816

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

2 లక్షల పెట్టుబడితో మీ ఆఫీసు/ఇంటివద్దే కోల్డ్ ప్రెస్డ్ టెక్నాలజీ(మెషినరీ) ద్వారా అన్నిరకాల వంటనూనెలు తయారుచేసి మాకు రెగ్యులర్‌గా సప్లైచేయడానికి స్త్రీ/పురుష జాబ్‌వర్క్ కాంట్రాక్టర్లు/బిజినెస్ అసోసియేట్స్ కావలెను. ఫిక్స్‌డ్ జీతం+ మేకింగ్ ఛార్జెస్ ఇవ్వబడును. సంప్ర: 7993981306/ 9885494846/ 9493967959/ 9493966328.

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్ర: 73968 71871, 93947 71871. Web: www.hindustansoya.org


హైదరాబాద్‌లో తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. ✆ 94914 57236, 94918 55236.



Avail 30 Yrs. Expert's Advice In Construction, Elevations, Interiors & Vastu. Ask Doubts Free. ✆ 9000933140

BOREWELLS

భూగర్భ జలాన్వేషణలకై 40 సం॥ల అనుభవం గల Ph.D జియాలజిస్టును సంప్రదించండి. Ph: 9866137044 లేక 9347177958



Natures Beauty Salon Golden Offer. Training for Haircuts with Certificate. Fees: Rs. 1000/- (One Thousand Only) at 1. ECIL, Moulali Road 2. Lalbazar, Nagamma Temple 3. Nizampet 4. Yapral Wanted Beauticians. Accomidation Free ✆ 9182691998



B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed. Seats. Fee: 17000/- only. ✆ 92931 33596, 95025 08484.

కేంద్రప్రభుత్వ అనుబంధ సంస్థ HIHM ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు 2/3/6 నెలలో నేర్చుకుంటూ, ఉద్యోగం 10th - డిగ్రీ (పాస్/ ఫెయిల్) ✆ 8179389986

అందరికి ఉచితముగా బైబిలు ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు, పురుషులకు, దంపతులకు. ఉచితముగా సంప్రదించండి. ✆ 98481 20346.

SCHOOLS & COLLEGES

Join In Degree PG In BBA Bcom MBA Mcom Ct Millennium Business School. ✆ 9603937005

DISTANCE EDUCATION

Exams in March 10th, 10th, ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లొమా, B.Tech(All), M.Tech, MBA, M.Phill, Ph.d పూర్తి, for details. Cont:- 9959068816, 9494622053, WGL.



SHARES

Lowest Brokarage in NSE/MCX: Yearly 6000 Brokarage లేదా 20 per trade. 10 days Trading classes. Ramu 720 720 4400.

FINANCIAL PLANNER

CIBIL Issue Clearance Is Possible Contact: FCS, 8977800014, 040-40020011. www.fortune-creditservices.com



AYURVEDIC

పురుషులకు మాత్రమే! ఆదివాసులు పూర్వకాలము నుండి అద్భుత వనమూలికల దివ్య ఔషదం నరాలకు శక్తి కలిగించి ధృఢత్వాన్ని పెంచగలదు. వయస్సు పైబడినవారు సైతం వాడవచ్చును. 9989274075, 9030102200



MACHINERY FOR SALE

BEML-D-355 Dozer Fitter with Automatic Ripper Excellent Condition for Lease/ Sale Contact: 9908691735/ 8309724104.



HOUSE FOR SALE

జహీరాబాద్ రంజోల్ వద్ద DTCP లే అవుట్‌లో Indp హౌజ్ & Open Plots అమ్మకానికి కలవు. ✆ 7799441131/ 8074201366

LAND FOR SALE

1Acr land @ Vizag near by Atchutapuram Coastal Corridor Kondakarla Aava (Tourism spot) & Baba Atomic Research Centre (BARC). ✆ 9666530999.

1 ఎకరా ల్యాండ్ ఫర్ సేల్ కొత్తూరులో, 2nd బిట్ ఫ్రం జహీరాబాద్ బీదర్ హైవే, షుగర్ ఫ్యాక్టరీ ముందు, నియర్ రామాలయం. కాంటాక్ట్: ✆ 9177955494.

పటాన్‌చెరు 1600గజాల ఇండస్ట్రియల్ స్థలము అమ్మకమునకు కలదు. అగర్వాల్ రబ్బర్ ఇండస్ట్రీస్ దగ్గరలో సంప్ర: ✆ 9704405067 / 9704405078

PLOT FOR SALE

Owner Plots: 665(Yds) Agriculture Land @ 35L in Muthangi, 200(Yds) Plot @ 9(L) Nr. Kandi, 200Y @ 5 L, in Vangapally, yadigirigutta ✆ 9966246778

Nr. Isnapur Gated Community, 133 & 177 Sq.Yds, Plots East & West Facings. ✆ 7680882278/ 9866199511

HMDAApproved Residential Plots Rameshwarambanda Patancheruvu NIR ORR Cont 9963638569, 8309060384

Approved Plots at HYD, Near BDL, Sankarapalli 120 Feet Highway Facing @ 1799/- Per Sq.Yd with 40 Feet Blacktop Roads. Venugopal CEO, Diamond Home Projects. ✆ 98481 94304.

HMDA Plots Muthangi Villas Tukkuguda, Isnapur, Indresham 150 to 200 Sqyds Bank Loans M/s Sandstone Infra India (P) Ltd. ✆ 9866316499

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

బెంగళూరు హైవే షాద్‌నగర్‌లో Jhonson & Jhonson, SEZ మరియు రామలింగేశ్వర స్వామి Temple కి అతి దగ్గరలో DTCP Approved Layout గేటెడ్ కమ్యూనిటిలో అన్ని Dev తో 147, 193 గ॥ల ప్లాట్లు EMI Facility కలదు. సంప్ర: 7036313131.

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో వర్గల్ రోడ్డులో సంతోషిమాత టెంపుల్ దగ్గరలో ఉత్తరం ఫేసింగ్ 400 గజాల ప్లాటు అమ్మబడును. సంప్ర॥ 98492 10517.

నూతన రాజధాని దగ్గరలో మంగళగిరి హైవే నూతన సాఫ్ట్‌వేర్ కంపెనీ, 11 అంతస్థుల హైరేజ్ అపార్ట్‌మెంట్ మధ్య తూర్పు ఫేసింగ్ గల 2018 చ॥గ॥ స్థలం అమ్మకం లేదా డెవలప్‌మెంట్‌కు కలదు. ✆ 99899 99057

సిద్దిపేట జిల్లాలో మెదక్ రోడ్ ఎల్లంకి కాలేజీ దగ్గర 260 గజముల ఓపెన్ ప్లాట్ అమ్మకానికి కలదు. సం॥ 9948327558

తూప్రాన్‌దగ్గర 1000 గజాల ఫాం ప్లాట్లు అమ్మబడును. & అమ్మటానికి బ్రోకర్లు / ఏజెంట్లు కావలెను. Ph: 9542345847

WANTED

10 నుండి 20 ఎకరాల భూమి కావలెను. హైదరాబాద్ నుండి 80 కి.మీ. పరిధిలో 2 నుండి 2.5 లక్షల వరకు అమ్మదలచిన వారు సం/- 8639022385/ 9177834970.

HYD City నుండి NZB, కరీంనగర్, వరంగల్ Highwayలో 4000 నుండి 10000 Sq. Feet Slab మరియు Ground కల్గి ఉన్న Building Rentపై కావలెను. Ch.Satish Rao, 98494 66661.

5 ఎకరముల వ్యవసాయభూమి నీటి వసతి కలిగి, బోరు కనక్షన్‌తో సరైన దారివున్న సికింద్రాబాద్ స్టేసన్ నుండి 70కి॥మీ లోపల ఎకరానికి 4నుండి 5లక్షల వరకు క్లీయర్ టైటిల్ తో గల భూమి & శంకర్‌పల్లిలో 2ఎకరాల భూమి కావలెను. ✆ 9989990452.

LEASE / SALE

Required SG Iron Casting Unit with Induction Furnace, Sand Plant for Lease or Sale Around Hyderabad - 7036759320



Wanted Receptionist (F) & Sales Executives for Acer Motors, Maruti in Pragnapur. Attractive Salary Contact: Ph: 9100011859.

Reqd. Technicians+ 4 Months Experience. ITI/ Diploma Electronics. Fluent in English/ Hindi/ Telugu with Good PCB soldering skill, Salary @ Rs. 8000/- pm. Contact: M: 9177005272, info@embonics.com.

Urgently Req.Highly lExp Trainers & Office lStafffor Satya Technical Institute, Hyderabad 1) Welder 2) Auto CAD 3) Soft Skills 4) Front Office Manager & Tele Callers (F) 5) PR & Business Development Manager. Exp: 5-7 yrs., Salary negotiable. 82477 17684, 91770 95149.

Need Lady Telecallers for Jr. College at Suchitra Exp. - 2 Years Criteria- Strong Communication Skils. Ph: 9127767757

Wanted Accountant(F), Receptionist(F), Data Entry Operators(F), Team Leaders, HR. Salary: 8k to 15k ✆ 9515258459, 7331129469

Wanted Sales Executives. Those are having exp in Coconut Oils for Entire District. Ph: 7997083317 jumappansm@gmail.com

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌లో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం.లు, మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95151 19570, 98493 26690.

Hyd లో 5 స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. జీతం:12,000. రూం+మీల్స్ ఫ్రీ. డైరెక్ట్‌జాబ్. Age: 18-28. Cont: 9581678034/ 9912074715.

SVSS Groupలో సిద్దిపేట మరియు తూప్రాన్ పరిసరాల వారికి గొప్ప ఉద్యోగ అవకాశాలు సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు అర్జెంట్‌గా కావలెను. సంప్ర॥ స్వామి, 93921 43108, 99088 13537.

Readers కంపెనీలో జాబ్ కోసం అవకాశం ఉంది. విద్యార్హత: SSC, Inter, ITI, Diploma, Degree. వయస్సు 18 to 26. సంపాదన - 8000 to 13500. ఉచిత ట్రైనింగ్ వసతి ఇవ్వబడును. కృష్ణ - 9030225252.

ఒక ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపని మెడ్చెల్ భువనగిరిలలో HMDA లేఅవుట్ మార్కెటింగ్ చేయుటకు యువతి/ యువకులు, ఇన్సూరెన్సు ఎజెంట్స్ కా॥ ✆ 9010767052

పనివారు కావలెను. హైదరాబాద్‌లో ఉండి ఇంటి, వంట పని వృద్దుల సేవ పిల్లల పోషణకు స్త్రీలు కావలెను. ✆ 8019222989/ 040-48555762/ 763

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

SS గ్రూపులో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, B.Sc కెమిస్ట్రి & ITI ట్రేడ్స్ కావలెను. జీతం: 13,000 - 17,000 రూం + మీ. సౌకర్యం. ✆ 9553633437/ 9951037941.

కూకట్‌పల్లిలో 3d Wheel Alignment టెక్నీషియన్ కావలెను. జీతం: 15000/- సంప్ర: 9959744558/ 7013791468

"Pioneers" ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో పనిచేయుటకు అనుభవం కల్గిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: 10+2. జీ: 8K to 12K ✆ 7095285600 / 9010832600.

కావలెను: MNC కం॥ని నేచురల్, ఆర్గానిక్ హెల్త్‌కేర్ ప్రాజెక్ట్ యందు పనిచేయటానికి ఆర్థిక స్థోమత కలిగిన జిల్లాలు వారిగ బిజినెస్ పార్ట్‌నర్స్ -10 వయస్సు 25సం॥ -50సం॥ Qlf: ఇంటర్ + (21గ్రూప్ రిక్రూట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ (20) Qlf: ఇంటర్+వయస్సు:25-45సం॥లు IKP/NGO నందు పనిచేసిన వారికి ప్రాధాన్యత Payment మీ ట్యాలెంట్ పై ఇవ్వబడును. ఆశక్తి గల స్త్రీ/పు ✆ 9553031184/ 9393252593.

న్యూహెల్త్‌కేర్ సంస్థలో పనిచేయుటకు హెల్త్‌కేర్ అసిస్టెంట్స్, నర్సింగ్ పేషంట్‌కేర్ కొరకు (M/F) కావలెను. ఉచిత ట్రైనింగ్ + ఫ్రీ వసతి+ భో+ జీ॥ 8000-16000. 9966310143/ 7799087387

TV2 తెలంగాణ ఛానెల్‌లో పనిచేయుటకు తెలంగాణ అన్ని జిల్లాల నుండి రిపోర్టర్స్, జిల్లా ఇంఛార్జ్‌లు కావలెను. Ph: 9666167292, 8500591614, 7095009705.

సంగారెడ్డికి దగ్గరలో అగ్రికల్చర్ ఫామ్‌లో వ్యవసాయపనులు చేయుటకు అర్జెంటుగా భార్యాభర్తలు కావలెను. వసతి & మంచి జీతం కలదు. ✆ 7702262222

Hyd కోఠిలో లేడీస్ హాస్టల్‌కై లేడీవార్డెన్, లేడీకుక్, వాచ్‌మెన్ ఫ్యామిలీ కావాలి. ఏజ్: 35 సం॥లోపు, భోజనం+ వసతి సౌకర్యం. ఆసక్తి గలవారు మాత్రమే సంప్రదించండి. ✆ 7702189110.

దుబాయ్‌లో 2సం॥ పాపను చూసుకుంటూ, ఇంటి పనికి 45 సం॥ దాటిన లేడీ హౌస్‌మేడ్ కావలెను. ఉచిత వీసా, వసతి. భోజనం, జీతం ఇవ్వబడును. ✆ 9963087150/ 7013261061

నల్లగండ్ల K.గ్రిల్ రెస్టారెంట్‌లో పనిచేయుటకు, చైనీస్ చెఫ్, తందూరి చెఫ్, బిర్యాని చెఫ్, కెప్టెన్ & స్టీవార్డ్స్, సర్వీస్ బాయ్స్ కావలెను. ✆ 7288882214

గవర్నమెంట్ మీటర్ నెంబర్‌ప్లేట్స్ అమర్చుటకు మండలాల వారీగా అభ్యర్థులు కావలెను. డైలీ ఇన్‌కమ్ ✆ Cell 6281102768, 8187084038

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకొండి. Ph: 9701763388

DRIVERS

John deer Tractor Dojarపై డ్రైవర్‌గా పనిచేయుటకు అనుభవము కావలెను. కొండ పోచమ్మ, సిద్దిపేట. 7799998099/ 9492147362

ఉద్యోగ అవకాశాలు: హైదరాబాద్ నందు ఒక ప్రముఖ Pvt కంపెనీలో పనిచేయుటకు మంచి అనుభవం గల డ్రైవర్స్ & ఆఫీస్‌బాయ్స్ కావలెను. జీతం + ఉచిత భోజన వసతి ఇవ్వబడును. ✆ 9100666350

SECURITY GUARDS

మేడ్చల్ ఏరియాలో పనిచేయుటకు అర్జెంటుగా సెక్యూరిటీగార్డ్స్ కావలెను. Sal-10K. సంప్రదించండి. 9246815300 / 040-27795300



శివరాత్రికి రామేశ్వర జ్యోతిర్లింగ దర్శనం, త్రివేండ్రం, మధురై, కన్యాకుమారి, తంజావూరు, శ్రీరంగం + 30 క్షేత్రంల దక్షిణయాత్ర ఫిబ్రవరి 8న. లక్ష్మీటూర్స్. ✆ 98662 46466.

శిరిడి, కొల్హాపూర్ మహాలక్ష్మీ, పండరీపూర్, త్రయంబకం, ఘృష్ణేశ్వర్, పరళివైద్యనాధ్, ఔండానాగనాధ్, భీమశంఖర్, + 20 క్షేత్రములు జనవరి 30న. లక్ష్మీటూర్స్. ✆ 98662 46466.

18-1 గంగాసాగర్ 22 యా॥ 15 రో॥ 21,500/- 22-2 85 వైష్ణవ దివ్య దేశాలు, 18 రో॥ 26-3 అష్ట జ్యోతిర్లింగాలు పంచద్వారకాలు 18 రో॥ 3/5 చార్‌ధామ్ 15 రో॥ 18 యా॥. బాస్కర్రావు 9848486847

గోవా, కర్ణాటక టూర్ గోకర్ణ శృంగేరి, ధర్మస్థలి, కుక్కి, ముకాంబికా, బేలూరు, ఉడిపి, హంపి, మైసూరు, బెంగుళూరు, త్రిశక్తి పీఠాలతో 20 క్షే॥ జనవరి 19న. లక్ష్మీ టూర్స్. ✆ 98662 46466.

శ్రీశారదాంబటూర్స్ అంబర్‌పేట Hyd. 10/2 & 21/3 4 జ్యో॥ +5 ధ్యా॥ మ॥ ప్రదేశ గుజ్రాత్, రాజస్థాన్ యాత్ర 5/3 21/3 కాశీ లో (9 ని॥), గయ, అయోధ్య నైమిశరణ్యం అలహాబాద్, భైద్యనాధ్ జ్యో॥, జనకపూర్, నేపాల్, ఖాఠ్మండ్ ముక్తినాథ్ యాత్ర 22/3 & 28/3 పంచారాములు అన్నవరం, భద్రాచలం యాత్ర 10/2 & 22/4 కన్యాకుమారి, రామేశ్వరం యాత్ర 25/4 & 28/4 షిర్డీయాత్ర 5/5 కర్ణాటక 5/5 & 27/5 చార్‌దామ్ యాత్ర. 28/6 అమర్‌నాథ్ యాత్ర రై+ A/C బ+టీ+ టీ+భీ+వతో సంప్ర: ఏ. సంతోష్ ✆ 9666388301/ 7981134650.

1/2 & 20/2 గంగా సాగర్ + కామాఖ్యా 6/2 & 6/3 కాశి 2/3 & 30/3 రామేశ్వరం 19/2 & 10/4 పంచ ద్వారా॥ 20/2 & 6/3 దివ్యదేశ॥ 5/2 & 13/3 కేరళ+శబరి 26/4 & 10/5 చార్‌ధాం. 19/2 రాజస్థాన్. సాయిచరణ్. ✆ 93983 36779.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



పెళ్లి సంబంధాలు వెతుకుతున్నారా...

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వధూవరుల ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం నేడు



ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో అన్ని కులాల అవివాహితులైన యువతీ, యువకుల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలు చూసుకోవడం మరింత సులభతరం అవుతుంది. ఆసక్తిగల యువతీ/యువకులు, తల్లిదండ్రులు వధూవరుల వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు సందేహాలను నివృత్తి చేసుకొనేందుకు 07వ తేదీ ఆదివారం ఉదయం 9 గం॥ ల నుంచి సాయంత్రం 5 గం॥ ల వరకు దిగువ చిరునామాలో సంప్రదించగలరు.

★ **చిక్కడపల్లి** : ఈనాడు కార్యాలయం, 1వ అంతస్తు, దత్తసాయి కాంప్లెక్స్, సప్తగిరి థియేటర్ ఎదురుగా, ఫోన్ : 9121178841, 040-49051234. ★ **తార్నాక** : ప్లాట్ నెం. 203, 2వ అంతస్తు, పావని అనసూయ కాంప్లెక్స్, సుదర్శన్ రెడ్డి స్వీట్ హౌజ్ దగ్గర, హుడా కాంప్లెక్స్ ఎదురుగా, ఫోన్ : 8008426161, 040-27017789. ★ **దిల్‌సుఖ్‌నగర్** : ఈనాడు ఆఫీస్, 1-71/2, ఫ్లాట్ నెం. 21, 1వ అంతస్తు, భావన బిల్డింగ్, జి.బి.ఆర్. హస్పిటల్ ప్రక్కన, చైతన్యపురి, ఫోన్ : 9000257146. ★ **అమీర్‌పేట్** : షాప్ నెం. 13, 1వ అంతస్తు, యాసిన్ కాంప్లెక్స్, మార్గదర్శి చిట్‌ఫండ్ బిల్డింగ్ ఎదురుగా, ఫోన్ : 8008550137.

★ రిజిస్ట్రేషన్ కోసం వచ్చునప్పుడు వధువు/వరుడు Biodata, ID Proof (Aadhar / Passport / Driving Licence / Voter ID) & Photo వెంట తీసుకురాగలరు లేదా మా WhatsApp Number : 8008550212 కు పంపగలరు. ★ నిరంతరం ప్రత్యక్ష సేవలు, సమాచారం కోరువారికి నిర్ణీత రుసుంతో ప్యాకేజీలు లభ్యమవుతాయి. ★ రిజిస్ట్రేషన్లు ఆన్‌లైన్‌లోనూ చేసుకోవచ్చు.
www.eenadupellipandiri.net

రంగు వెలిసిన జీవితాలు..!

న్యూస్‌టుడే, దుబ్బాక

నరాలనే దారాలుగా చేసి.. రంగు రంగుల చీరలను నేసిన నేతన్నలు... రంగు వెలిసిన జీవితాన్ని గడుపుతున్నారు. చేతి వృత్తుల్లో మేటిగా వెలుగొందిన చేనేత... నేడు కన్నీళ్ల కలబోతగా మారింది. పోగులు చూసి చూపు మందగించి... రాట్నం తిప్పి చేతులుడిగిపోతున్నాయి. నేత కూర్పులో నేర్పు ఉన్నా వారి జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదు. తన జీవితంలో ఐదు దశాబ్దాల కాలాన్ని అంకితం చేసినా... నేడు దుర్భర జీవితాన్ని గడుపుతున్న నేతన్న ఆలేటి భూమయ్య కుటుంబ దుస్థితి ఇది.

రోజు కూలీ రూ.వంద లోపే!

దుబ్బాక పట్టణానికి చెందిన ఆలేటి భూమయ్య గత 50 సంవత్సరాల నుంచి చేనేత కార్మికుడిగా పనిచేస్తూ జీవనాన్ని గడుపుతున్నాడు. అతని భార్య రామవ్వ బీడీ కార్మికురాలిగా పనిచేసేది. గత రెండు సంవత్సరాల నుంచి ఆమె ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. పక్షవాతం రావడంతో మంచంలో నుంచి లేవలేని పరిస్థితుల్లో ఉంది. సొంత ఇల్లు లేకపోవడంతో ఇన్ని రోజులు అద్దె ఇంట్లో ఉంటూ జీవనాన్ని కొనసాగించారు. ఇల్లు కిరాయి కట్టడానికి డబ్బులు లేకపోవడంతో యజమానులు ఖాళీ చేయించారు. దీంతో భూమయ్య కుటుంబం రోడ్డుపాలయింది. ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న భార్య రామవ్వను బతికించుకోడానికి 75 సంవత్సరాల వయస్సు ఉన్న భూమయ్య చేనేత కార్మికుడిగా పనిచేస్తున్నాడు. రోజంతా ఆయన కష్టపడితే రూ.100లోపే కూలీ వస్తోంది. భార్య మందులకే సరిపోవు. ఏం తినాలో తెలియక పస్తులుండాల్సి పరిస్థితి ఆ కుటుంబానిది. ఫ్లెక్సీలు, కట్టెలతో ఓ చేనేత కార్మికుడి స్థలంలో చిన్నపాటి గుడిసె వేసుకుని అందులో గత వారం రోజుల నుంచి దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. కుమారుడు విజయ్ ఉపాధిలేక ఇంటి వద్దే ఉంటూ తల్లిని చూసుకుంటున్నాడు. రామవ్వకు చికిత్స చేయించి కుటుంబానికి ఉపాధి కల్పించాలని పలువురు చేనేత కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దుబ్బాక జడ్పీటీసీ సభ్యురాలు గౌతమి.. భూమయ్య కుటుంబానికి చేయూతను అందించారు. కుటుంబానికి కావాల్సిన బియ్యం, సామగ్రిని ఇచ్చారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.


భూమయ్య కుటుంబీకుల నివాసం


అనారోగ్యంగా ఉన్న భార్య పక్కన భూమయ్య

స్థిరపడినా.. స్థిమిత పడలేదు!

(మొదటిపేజీ తరువాయి) వచ్చా. వచ్చే మే వరకు ఇది పూర్తవుతుంది.

ఈ-సంగారెడ్డితో ముందడుగు

ప్రజలకు మెరుగైన సేవలందించాలంటే సాంకేతికతను సమర్థంగా వినియోగించుకోవడమే కీలకం. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో పక్కాగా అమలవుతున్నాయా? లేదా? అన్న విషయాన్ని పర్యవేక్షించడం దీని ద్వారా సులభమవుతుంది. సంగారెడ్డి జిల్లాల్లో ఇప్పటికే ఆ దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. ఫిర్యాదుల స్వీకరణ నుంచి ప్రభుత్వ పథకాల వరకు అన్నింటినీ ఈ-సంగారెడ్డి ద్వారా తెలుసుకునేలా ముందడుగు పడింది. ప్రజలకు సేవలందించే విషయంలో కొన్నిచోట్ల లోపాలు కనిపిస్తున్నాయి. వాటికి పరిష్కారం చూపేలా జిల్లా యంత్రాంగం చొరవ తీసుకుంటోంది. ఇక్కడకు వచ్చిన ప్రారంభంలో ఏ మండలానికి వెళ్లినా... అందరూ రెవెన్యూ సమస్యల గురించే చెప్పేవారు. రెవెన్యూ దస్త్రాల ప్రక్షాళన విజయవంతంగా పూర్తి చేయడంతో ఇప్పుడు వారందరి సమస్యలకు పరిష్కారం దొరికినట్లే. ఇలా ఏదైనా సమస్యతో ఎక్కువ మంది ఇబ్బందులు పడుతుంటే దానిని గుర్తించి శాశ్వత పరిష్కారం చూపేలా చొరవ తీసుకుంటేనే ప్రయోజనముంటుంది.

యువత దృక్పథం మారాల్సిందే

నేటి యువత చాలా చిన్న విషయాలకే విపరీతమైన ఒత్తిడి, ఆందోళనకు లోనవుతున్నారు. జీవితంలో ఏమాత్రం ప్రాధాన్యం లేని అంశాలకు అనవసరంగా సమయాన్ని వృథా చేస్తున్నారు. ఇది సరికాదు. అందరూ సివిల్స్‌పైనే దృష్టిసారించాలని నేను చెప్పను. ఏ పని అయినా ఆశావహ దృక్పథంలో చేస్తే జీవితంలో రాణిస్తారు. ఏవైనా ఇబ్బందులు వస్తే ఆ విషయాన్ని స్నేహితులు, కుటుంబ సభ్యులతో పంచుకోవాలి. బాగా చదువుతాను... ఇంకేం అవసరం లేదనే ధోరణి కూడా సరికాదు. చదువుతో పాటు సమాజంపై బాధ్యతగా ఉండటంతోపాటు భిన్న రంగాల్లో ప్రవేశముండాలి. పోటీ ప్రపంచంలో అలాంటి వారే రాణించగలుగుతారు. నేను రన్నింగ్ (పరుగుపందెం)కు సమయం కేటాయిస్తా. 400, 800ల మీటర్ల పరుగు పందేల్లో తరచూ పాల్గొంటా. 2014లో హైదరాబాద్‌లో నిర్వహించిన 42 కిలోమీటర్ల మారథాన్‌లోనూ పాల్గొన్నాను. ఎన్నో పతకాలూ సాధించా.

'సంఘాల సంరక్షణ బాధ్యత రైతులదే'

పుల్కల్, న్యూస్‌టుడే: సహకార సంఘాలను ఆదుకోవడానికి ఎలాంటి వ్యవస్థ లేనప్పుడు కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులపైనే ఉందని తెలంగాణ సహకార యూనియన్ రాష్ట్ర ప్రిన్సిపల్ భూక్య వెంకన్న అన్నారు. శనివారం ముదిమాణిక్యం సహకార సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్షుడు రమేశ్ అధ్యక్షతన నిర్వహించిన సంఘాలపై అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల కోసం ఏర్పడిన వ్యవస్థ కలకాలం ఉండాలంటే ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే సాధారణ సమావేశానికి రైతులు హాజరు కావాలని సూచించారు. పరిస్థితి అందుకు భిన్నంగా ఉండడంతో సంఘాలు నిర్వీర్యమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా సహకార రిజిస్ట్రార్ ఫోంసింగ్ మాట్లాడుతూ... జిల్లాలో వడ్డీ వసూలు చేయకుండా రుణమాఫీ చేసిన ఏకైక బ్యాంకు సహకార బ్యాంకే అన్నారు. పుల్కల్ డీసీసీబీ శాఖ క్షేత్రస్థాయి అధికారి సంగమేశ్ మాట్లాడుతూ... కిసాన్ క్రెడిట్ కార్డ్ సదుపాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం బాధ్యుడు శ్యామ్ గంగాధరరావు, ముదిమాణిక్యం, పుల్కల్ మండల సంఘాల సీఈఓలు నారాయణరెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకన్న

'భూముల కొనుగోలుకు రూ.19 కోట్లు'

మెదక్ కలెక్టరేట్: దళితులకు మూడు ఎకరాల భూ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఒకేచోట ఆరు ఎకరాలకు పైగా ఎన్ని ఎకరాల భూమి ఉన్నా కొనుగోలు చేసి దళితులకు ఇవ్వనున్నట్లు ఈడీ దేవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 270 ఎకరాల భూమిని రూ.19 కోట్లతో కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో భూమి కలిగి ఉన్న పట్టాదారులు, భూములు విక్రయించాలనే ఆసక్తి ఉన్న వారు తమ సమ్మతిని తెలుపుతూ పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ ప్రతులను తహసీల్దార్ కార్యాలయం లేదా కలెక్టరేట్‌లోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. సదరు భూములను పరిశీలించి కొనుగోలు చేస్తామని వివరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎకరాకు మార్కెట్ ధరను బట్టి రూ.2 నుంచి రూ.7 లక్షల వరకు చెల్లించనున్నట్లు చెప్పారు.

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	86-00	86-00
రిటైల్	108-00	106-00
డ్రెస్డ్	157-00	154-00
స్కిన్‌లెస్	178-00	180-00

వెన్‌కాబ్: 9849219870
సుగుణ: 9346589121

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ జనవరి 5, 2018 విజేతలు

1. ఈ. స్రవంతి, మంచిర్యాల; 2. కల్పన. భూపాలపల్లి; 3. జి. రుచిత, కోతిరాంపూర్, కరీంనగర్; 4. ప్రియాంక, తలమడుగు, ఆదిలాబాద్; 5. టి. అశ్విని, ఛత్రినాక, హైదరాబాద్; 6. పి. సవిత, రామాంతపూర్, హైదరాబాద్, 7. ఎం. భువనేశ్వరి, అంబర్‌పేట్, హైదరాబాద్, 8. జె. దుర్గాభవాని, గోదావరిఖని; 9. టి. వనజాత, నకిరేకల్, నల్గొండ; 10. శారదారాణి, ఖమ్మం. విజేతల వివరాలు, ఫొటోలు ఈనాడు డాట్‌నెట్‌లో చూడవచ్చు.

చిరు వ్యాపారులు రుణాలు

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: యూకో బ్యాంకు ప్రజలకు విరివిగా సేవలు అందిస్తుందని నిమ్స్ విశ్రాంత అధికారి చంద్రశేఖర్ మోనె అన్నారు. యూకో బ్యాంకు 75వ వార్షికోత్సవం సందర్భంగా పటాన్‌చెరు శాఖలో నిర్వహించి వార్షికోత్సవ వేడుకలకు మాజీ జోనల్ మేనేజరు దేవదానం, విశ్వనాథం హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకులో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం ముద్రా రుణాలు కింద మహిళలు కుట్టుమిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ మేనేజరు అమర్‌సింగ్ రాథోడ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ సూచించిన ముద్రరుణాలు విరివిగా అందిస్తున్నట్లు తెలిపారు.



శిబిరం నిర్వహిస్తున్న బ్యాంకు ప్రతినిధులు

ఇంటింటికీ తాగునీరిస్తాం

(మొదటిపేజీ తరువాయి) వివరించారు. సిద్దిపేట కోమటిచెరువు తరహాలో రామచంద్రాపురం రాయసముద్రం చెరువును అభివృద్ధి చేయనున్నామని ప్రకటించారు. ఇందుకు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీల నిధులతోపాటు మంత్రిగా తన కోటా నిధులు సైతం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆహ్లాదకరమైన చెరువుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామంటూ భరోసా ఇచ్చారు. పట్టణ ప్రాంతాల్లో వైకుంఠధామాల విషయంలో ప్రత్యేకమైన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అద్దెకు ఉంటున్న వారు చనిపోతే ఇళ్లల్లో మృతదేహాన్ని ఉంచుకోవడానికి ఇంటి యజమానులు ఇష్టపడటం లేదని, వీరికోసం ప్రత్యేకంగా వసతి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రెండు పట్టణాలకు ఒక శ్మశానాన్ని దత్తత తీసుకొని వైకుంఠధామంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. వాటిల్లో మృతదేహాలను తరలించేందుకు వాహనం, తాత్కాలిక వసతి, స్నానాలు చేయడం పూల వనాలు ఏర్పాటు అవుతాయన్నారు. బీడీఎల్, విద్యుత్తునగర్, మ్యాక్‌సొసైటీ కాలనీవాసులకు చివరి లేఅవుట్‌లు మంజూరు చేయించేలా కృషి చేస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మహిపాల్‌రెడ్డి(పటాన్‌చెరు), గాంధీ(శేరిలింగంపల్లి), ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, తెరాస పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గాలి అనిల్‌కుమార్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుష్పానగేష్‌యాదవ్, ఎంపీపీలు యాదగిరియాదవ్, శ్రీశైలంయాదవ్, రవీందర్‌రెడ్డి, కార్పొరేటర్ అంజయ్యయాదవ్, జడ్పీటీసీ సభ్యుడు రాములుగౌడ్, బాల్‌రెడ్డి, చంద్రారెడ్డి, వెంకటేష్‌గౌడ్, సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సోమిరెడ్డి, ఉపాధ్యక్షురాలు జయమ్మ పాల్గొన్నారు.


హాజరైన కాలనీ వాసులు



పాఠశాలలో క్రీడామైదానం లేకపోవడంతో ఎన్టీఆర్ మైదానంలో సాధన చేస్తున్న విద్యార్థినులు

మైదానం లేకున్నా..
మెరిశారు

- రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణింపు
- జోగిపేట బాలికల ఉన్నత పాఠశాల ఘనత
- ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులు

న్యూస్‌టుడే, జోగిపేట టౌన్

వారంతా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థినులు.. ఆడేందుకు క్రీడా మైదానం లేకున్నా.. వ్యాయామ ఉపాధ్యాయుడి శిక్షణ, ఉపాధ్యాయుల సహకారంతో జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్నారు. పలువురి మన్ననలు పొందుతున్నారు. కేవలం క్రీడల్లోనే కాకుండా ఆసనాలు వేయడం, పిరమిడ్ ప్రదర్శనలోనూ ప్రతిభ చూపారు. విద్యార్థినుల ఆత్మరక్షణకు వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రత్యేకంగా కరాటేలో శిక్షణ ఇస్తున్నారు. జోగిపేట పట్టణ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు క్రీడాకారిణుల ప్రతిభపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

సాధన చేశారు.. సాధించి చూపారు

- అందోలు-జోగిపేట నగర పంచాయతీ పరిధిలోని జోగిపేట ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మాధ్యమంలో 409 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు.
- పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలైన అన్నసాగర్, మాసాన్‌పల్లి, మన్‌సాన్‌పల్లి, చింతకుంట, అందోలు, రోళ్లపాడ్, బుడ్డాయిపల్లి నుంచి విద్యార్థినులు ఇక్కడి పాఠశాలలో చదువుతున్నారు.
- ఈ పాఠశాల విద్యార్థినులు కొన్నేళ్ల నుంచి చదువుతో పాటు షాట్‌పుట్, కబడ్డీ, యోగా, చదరంగం, ఖోఖో వంటి క్రీడల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటుతున్నారు.
- ఇటీవల పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. పాఠశాలకు చెందిన ఎన్.శిల్ప షాట్‌పుట్‌లో ఉత్తమ ప్రతిభ చూపింది.
- వరంగల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి చదరంగం పోటీల్లో జి.భువనేశ్వరి, మాళవిక పాల్గొని ప్రశంసలు అందుకున్నారు.
- జిల్లా స్థాయి ఖేల్ ఇండియా పోటీల్లో పాఠశాల నుంచి 12 మంది విద్యార్థినులు వివిధ క్రీడల్లో పాల్గొన్నారు. ప్రతిభ చూపారు. అథ్లెటిక్స్ విభాగంలో కరీమా, శిల్ప, లాంగ్‌జంప్, షాట్‌పుట్‌లో ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందారు.
- కబడ్డీలో రవళి, సవిత, కవిత, ఖోఖోలో స్వాతి, బి.స్వాతి, షటిల్‌లో మౌనిక పాల్గొన్నారు.
- క్రీడల్లో మరింత రాణించేందుకు ప్రోత్సాహకంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధాబాయి సొంత ఖర్చులతో క్రీడా దుస్తులు అందించారు.
- ఇందుకు కోసం రూ.5వేలు ఖర్చు చేశారు. క్రీడాకారులకు పరికరాలు కూడా అందజేశారు.
- యోగా సాధన, ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్‌లో విద్యార్థినులకు వ్యాయామ ఉపాధ్యాయుడు రమేశ్‌గౌడ్ శిక్షణ ఇస్తున్నారు.
- పాఠశాలలో క్రీడా మైదానం లేకున్నా.. సమీపంలోని మైదానాలకు తీసుకెళ్లి సాధన చేయిస్తున్నారు.



చదరంగం సాధన చేస్తున్న విద్యార్థినులు

క్రీడల్లో రాణిస్తున్నారు

– రాధాబాయి, ప్రధానోపాధ్యాయురాలు, జోగిపేట



పదో తరగతి ఫలితాల్లో 96 శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు క్రీడల్లో సైతం మా విద్యార్థినులు రాణిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో 90 మంది విద్యార్థినులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. వారికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. చదువుతో పాటు క్రీడల్లో రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు.

క్రీడా అకాడమీలు ఏర్పాటు చేయాలి

– రమేశ్‌గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయుడు



ఈ ఏడాది రాష్ట్ర స్థాయి పోటీలకు మా విద్యార్థులు వెళ్లారు. చాలా సంతోషంగా ఉంది. యోగాలో నేను ప్రత్యేక చొరవ తీసుకొని ఆరు, ఏడు తరగతుల విద్యార్థినులకు 30 ఆసనాలు నేర్పించా. 9, 10 తరగతుల విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. ప్రభుత్వం ప్రతి జిల్లాలో క్రీడా అకాడమీలు ఏర్పాటు చేయాలి. వాటి ద్వారా గ్రామీణ క్రీడాకారులు వెలుగులోకి వస్తారు. ప్రభుత్వపరంగా ప్రోత్సాహకాలను కూడా పెంచాలి.

జాతీయ స్థాయిలో పాల్గొనడమే లక్ష్యం

– ఎన్.శిల్ప, రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారిణి



రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ విభాగంలో భాగంగా షాట్‌పుట్‌లో పోటీల్లో పాల్గొన్నా. అక్కడ రాణించడం సంతోషంగా ఉంది. మా వ్యాయామ ఉపాధ్యాయుడు రమేశ్‌గౌడ్ శిక్షణ, ప్రోత్సాహంతో వచ్చేసారి జాతీయ స్థాయిలో రాణించాలన్నదే లక్ష్యం. పాఠశాలలో క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలి.

చదరంగంపై ఆసక్తితో..

– భువనేశ్వరి, రాష్ట్ర స్థాయి చదరంగం క్రీడాకారిణి



చిన్నప్పటి నుంచి చదరంగమంటే ఆసక్తి. ఆ దిశలో చదువుతోపాటు చదరంగంలో మెలకువలు నేర్చుకున్నా. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపిక కావడం ఆనందంగా ఉంది. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో జాతీయ స్థాయి చదరంగం పోటీల్లో ఆడేందుకు కృషి చేస్తా.

వేస్తే.. చి'వరి'కి చింతే'




నీటి విడుదలతో నారు తీస్తున్న కూలీలు

యాసంగి సాగుకు సింగూరు నీటిని ఇస్తారో.. లేదోనని రైతులు సందేహపడ్డారు. అంతా వరి సాగు చేస్తే ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొంటూ.. ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచిస్తూ తైబందీని ఖరారు చేశారు. యాసంగికి సింగూరు జలాలను ఇటీవల విడుదల చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఆయకట్టు కింద రైతులంతా వరిపైనే దృష్టి సారించారు. ఇప్పటికే నాట్లు మొదలయ్యాయి. పంట చేతికందే దశలో చివరి ఆయకట్టుకు నీరందక ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని వ్యవసాయ, నీటి పారుదలశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం....

• ఆరుతడి పంటలే మేలంటున్న అధికారులు • పూర్తి ఆయకట్టుకు సింగూరు నీరందడం గగనమే • మనసు మార్చుకోని అన్నదాతలు

న్యూస్‌టుడే, పుల్కల్


ఎన్ని ఆటంకాలు ఎదురైనా సింగూరు ఆయకట్టు కింద యాసంగికి నీటినిస్తామని ఇటీవల మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. సింగూరు జలాలను నిజాంసాగర్‌కు తరలించిన నేపథ్యంలో రైతులు ఆందోళన చెందగా.. మంత్రి ఈ ప్రకటన చేశారు. ఈ హామీకి అనుగుణంగా సింగూరు నీటిని ఇటీవల విడుదల చేశారు. కానీ తైబందీ ఖరారు చేసిన మేరకు చివరి ఆయకట్టుకు నీరందదని.. ఆరుతడి పంటలు వేసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు ప్రచారం చేశారు. నీటి పారుదలశాఖ అధికారులు సైతం సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే.. ఎక్కడ చూసినా.. వరినాట్లే కనిపిస్తున్నాయి.



సింగూరు ఎత్తిపోతల నుంచి నీటి విడుదల



మాసాన్‌పల్లి శివారులో చివరి ఆయకట్టు కాలువ దుస్థితి



లక్ష్మీసాగర్ శివారులో దుక్కులు సిద్ధం చేస్తున్న రైతు

లెక్క పక్కా.. అమలెట్టా..?

- చెరువులను నింపడం, నేరుగా సింగూరు కాలువ ద్వారా 40 వేల ఎకరాలకు 2 టీఎంసీల నీటిని సాగుకు ఇవ్వాల్సి ఉంది.
- ప్రధాన కాలువలు బాగున్నా.. వాటికి అనుసంధానంగా ఉన్న కాలువల పరిస్థితి అధ్వానంగా ఉంది.
- కుడి కాలువ కింద 2,500 ఎకరాల సాగు భూములున్నాయి. ఎడమ కాలువ కింద 37,500 ఎకరాలుండగా.. అధికారికంగా నీటిని సరఫరా చేయాలి.
- ఇందులో భాగంగానే ఇటీవల అందోలు ఎమ్మెల్యే బాబూమోహన్ నీటిని విడుదల చేశారు. నీటి లభ్యత ఆధారంగా మొదటి 15 వేల ఎకరాల్లో వరిసాగు, చివరి ఆయకట్టు కింద ఉన్న 22,500 ఎకరాల్లో ఆరుతడి పంటలు వేయాలని సూచించారు. కానీ ఇప్పుడు రైతులు ఈ సూచనను పాటించే పరిస్థితి లేకపోవడంతో అధికారులు తలలు పట్టుకున్నారు.
- ప్రధాన కాలువ సింగూరు నుంచి కుడి ప్రధాన కాలువ (ఎల్ఎంసీ) కింద అందోలు పెద్దచెరువు వరకు 24 కిలోమీటర్లు ఉంటుంది. ప్రధాన కాలువ నుంచి విడిపోయిన 12 శాఖ కాలువలు 24.5 కిలోమీటర్లు ఉంటాయి. ప్రధాన కాలువ సమీపంలో ఉన్న భూముల్లో వరి సాగు చేసినా ఎలాంటి ఇబ్బంది ఉండదు. మండు వేసవి మే నెలలోనూ నీటి పారకం ఉంటుంది. పారుతూ ఉంటుంది. కాలువలు సైతం బాగున్నాయి.
- శాఖలుగా ఉన్న ప్రతి కాలువ కింద 500 నుంచి వెయ్యి ఎకరాల వరకు ఆయకట్టు ఉంది. ఒక్కో కాలువ పొడవు కనీసం రెండు కిలోమీటర్లు ఉంటుంది. వేసవికాలంలో పంటలు చేతికి వచ్చే సమయానికి నీరు ఇక్కడికి చేరడం గగనమే. దీంతో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది.

ఎందుకు ఆసక్తి చూపడం లేదు?

- గత పదేళ్ల నుంచి రైతులు ఆరుతడి పంటలు సాగు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. ఇందుకు అడవి పందుల బెడదే ప్రధాన కారణం.
- రైతులు ఆసక్తి చూపడం లేదనే కారణంతో వ్యవసాయశాఖ నుంచి ఆరు తడి విత్తనాలు సరఫరా చేయడం లేదు. ఒకవేళ తెప్పిస్తే అమ్ముడు పోవంటున్నారు.
- ఈ విధానానికి స్వస్తి పలకాలనే ఉద్దేశంతో అందోలు వ్యవసాయ ఉప విభాగంలో 250 బస్తాల శనగవిత్తనాలు అందుబాటులో ఉంచారు. కానీ ఇప్పటి వరకు 100 సంచులు మాత్రమే విక్రయానికి నోచుకున్నాయి.

ఆందోళన వీడి ముందుకు రండి

–శ్రీలత, జోగిపేట వ్యవసాయశాఖ ఉప విభాగం అధికారిణి

- రైతులు మేలుకోరే ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచిస్తున్నాం.
- యాసంగిలో చిన్న జొన్న, శనగ, మొక్క జొన్న, నల్లకుసుమ, పొద్దు తిరుగుడు పంటలు వేసుకోవచ్చు. నీటి సాగుకు ఇంకా సమయం ఉంది.
- అక్కడక్కడ మాత్రమే ఆరుతడి పంటలు వేస్తే.. అడవి పందుల బెడద ఉంటుంది. కానీ రైతులందరు సామూహికంగా సాగుకు ముందుకొస్తే ఈ సమస్య ఉండదు.
- ప్రస్తుతం శనగ మినహా ఎలాంటి విత్తనాలు అందుబాటులో లేవు. రైతులు ముందుకొస్తే తెప్పిస్తాం.
- నీటిని పొదుపుగా వాడుకోవాలి. వృథా చేస్తే.. రైతులకే ఇక్కట్లు తప్పవు.
- ప్రధాన కాలువతో పాటు, శాఖా కాలువల ద్వారా నీటి వృథా లేదు. కానీ రైతులు ఏర్పాటు చేసుకున్న పారకం కాలువల వద్ద నిర్లక్ష్యం వల్ల ఇబ్బంది ఎదురవుతోంది. అందుకే రైతులు మాకెందుకులే అనే ధోరణిని వీడాలి. అడ్డుకట్టలను పటిష్ఠంగా వేసుకోవాలి.
- తైబందీకి అనుగుణంగా ఉన్న చెరువులను మాత్రమే సింగూరు జలాలతో నింపాలి. పుల్కల్ మండలం మిన్పూరు కాశమల్లన్నకుంట లాంటి వాటికి నీటిని వదలొద్దు.
- చెరువుల అలుగుల వద్ద, కట్టల వద్ద నీరు వృథా కాకుండా చూడాలి.

నీటి ఇబ్బందుల వల్లే సూచించాం

–రాములుగౌడ్, ఈఈ నీటి పారుదలశాఖ, సంగారెడ్డి



యాసంగిలో నీటి ఇబ్బందుల దృష్ట్యా రైతులు ఆరుతడి పంటలు సాగు చేయడమే శ్రేయస్కరం. వేసవిలో ఎండలకు నీటి ఆవిరి అధికంగా ఉంటుంది. కాలువల పారకం కావడంతో ఎక్కడికక్కడే భూమిలోకి నీరింకిపోయి పారకం తగ్గిపోతుంది. ఆరంభంలో వరికి ఎలాంటి ఇబ్బందులు రాకున్నా.. పంట చేతికి వచ్చే సమయానికి సరైన నీటి తడులు అందక పంట దెబ్బతింటుంది. శాఖా కాలువల వెంటున్న ప్రతి చివరి ఆయకట్టు రైతు ఆలోచించాల్సిన విషయమది.

స్వయం నిర్దేశకులు

సొంత గ్రంథాలయంలో చదివి కొలువుల సాధన

న్యూస్‌టుడే, తూప్రాన్, మనోహరాబాద్



మనోహరాబాద్ వివేకానంద గ్రంథాలయంలో దినపత్రికలు చదువుతున్న యువకులు

ప్రభుత్వ కొలువులు సాధించాలని ప్రస్తుతం యువకులెందరో ఉవ్విళ్లూరుతున్నారు. ఇలాంటి ఆశయం ఉన్నవారే మనోహరాబాద్‌లో ఒక్కటై ఏకంగా గ్రంథాలయం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. 2012 ఆగస్టు 19వ తేదీన గ్రామంలోని ఓ పాతభవనంలో పుస్తకాలయాన్ని ఏర్పాటు చేసి వివేకానంద గ్రంథాలయంగా నామకరణం చేశారు. యువకులు ఎవరికి వారు సేకరించిన వివిధ రకాలైన పుస్తకాలతో పాటు పోటీ పరీక్షల సరంజామాను దాతల తోడ్పాటుతో కొని అక్కడ ఉంచారు. ఇలా గ్రామంలోని సుమారు 50 మంది యువకులు నిత్యం ఇక్కడ చేరి పరీక్షలకు సన్నద్ధమయ్యారు. ఒకరిని చూసి ఒకరు ఇలా ఉదయం, సాయంత్రం వేళ సన్నద్ధమై రైల్వే, ఎస్సై, కానిస్టేబుల్, వీఆర్వోతో పాటు పలు పరీక్షలు రాశారు. ఈ క్రమంలో కొందరు ఉద్యోగాలు సాధించారు. వారిని చూసి మిగతావారు మరింత కసిగా సిద్ధమవుతున్నారు. ఇలా సొంతంగా ఏర్పాటు చేసుకున్న గ్రంథాలయంలో చదివి ప్రభుత్వ కొలువులు సాధించడాన్ని అంతా ప్రశంసిస్తున్నారు.



బాలచంద్రయ్య- లలిత దంపతుల కుమారుడు **నర్సింలు** తల్లిదండ్రులకు వ్యవసాయంలో చేదోడువాదోడుగా ఉంటూనే ఖాళీ సమయంలో తోటి యువకులతో కలిసి గ్రంథాలయంలో పుస్తకాలతో కుస్తీ పట్టేవారు. గణితంలో నర్సింలు రాణిస్తుండటంతో స్నేహితులు సైతం ఇతని వద్ద తర్ఫీదు తీసుకునేవారు. ఇలా తోటివారికి సహకరిస్తూనే 2017 సంవత్సరంలో పోలీసు ఉద్యోగం సాధించారు.

గ్రంథాలయ భవనం ఏర్పాటుచేయాలి

–పోలీస్ వెంకట్‌రెడ్డి, వివేకానంద యువజన సంఘం సభ్యుడు



మనోహరాబాద్‌లో దాతల సహాయంతో యువకులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న గ్రంథాలయం మంచి ఫలితాలు ఇస్తోంది. నిరుద్యోగ యువకులు పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు ఎంతగానో దోహదపడుతోంది. అధికారులు స్పందించి మనోహరాబాద్‌లో గ్రంథాలయ భవనానికి నిధులు మంజూరుచేయాలి. అన్ని సౌకర్యాలతో భవన వసతి ఉంటే గ్రామంలో మరింత మంది యువకులు కొలువులు సాధించే అవకాశం ఉంది.



మనోహరాబాద్‌కు చెందిన ఉస్మాన్ - జైనాబీ దంపతుల కుమారుడు **సిరాజ్** బీటెక్ పూర్తిచేశారు. తండ్రికి ఉన్న కోడిమాంసం దుకాణంలో పనిచేస్తూనే స్థానికంగా ఉన్న గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యారు. ఈ ప్రయత్నంలో మొదట కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. దానిపై ఆసక్తి లేక చేరలేదు. ఇంతలో ఆర్డీఏలో కానిస్టేబుల్ నోటిఫికేషన్ వెలువడటంతో సాధించి విధుల్లో చేరారు. ఆ తర్వాత 2017లో పరీక్ష రాసి టీఎస్‌పీసీలో బెటాలియన్ ఎస్సైగా ఎంపికయ్యారు. ప్రస్తుతం శిక్షణలో ఉన్నారు. తోటి యువకులకు పోటీ పరీక్షలకు సలహాలు, సూచనలు ఇస్తూనే అనుకున్న కొలువు సాధించారు.



వెంకటేశంగౌడ్- విజయ దంపతుల కుమారుడు **హరీశ్‌గౌడ్..** స్థానిక ఉపాధ్యాయులు, గ్రామ పెద్దల సలహాలు, సూచనలతో వివేకానంద గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యారు. మొదట 2012లో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. దీన్ని వదులుకొని మరింత పట్టుదలగా చదివి రైల్వేలో ఉద్యోగం సాధించారు. ప్రస్తుతం తమిళనాడులో ఉద్యోగం చేస్తున్నారు. భవిష్యత్తులో అవకాశం ఉంటే ఉన్నత చదువులు చదువుతానని హరీశ్ అంటున్నారు.

సమాచారం..

అంతర్జాలంలో నిక్షిప్తం

- అందుబాటులోకి రానున్న భూదస్త్రాల ప్రక్షాళన వివరాలు
- జిల్లా వెబ్‌సైట్‌లో నమోదు

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్



మన్‌సాన్‌పల్లిలో ధ్రువీకరణపత్రాలు అందజేస్తున్న అధికారులు (పాతచిత్రం)

భూ దస్త్రాలు సక్రమంగా ఉంటే ఎలాంటి వివాదాలూ ఉండవు. ఇవి అస్తవ్యస్తంగా ఉంటే పక్కపక్కనే ఉన్న పొలాల రైతుల మధ్య నిత్యం ఇబ్బందులు తలెత్తుతాయి. భూ సమస్యల పరిష్కారమంటే.. అంత సులువు కాదు. ఈ ఇబ్బందులు తీర్చాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ ప్రక్రియ ఇప్పటికే పూర్తయినట్లు పాలనాధికారి మాణిక్యరాజ్ ప్రకటించారు. పకడ్బందీగా నిర్వహించిన భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమంలో ఎన్నో మార్పులు చేర్పులు చోటుచేసుకున్నాయి. భూములకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులోకి వచ్చింది. ఈ వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్న లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ముందుకు సాగుతోంది. దీనిపై 'న్యూస్‌టుడే' కథనం.

అంతర్జాలంలో నమోదు చేస్తున్న వివరాలు ఇలా..


- దస్త్రాల ప్రక్షాళన పూర్తిచేసిన గ్రామాలు: 596
- జిల్లా భౌగోళిక విస్తీర్ణం: 10,93,561.20 ఎకరాలు
- పరిశీలించిన విస్తీర్ణం : 10,90,812.34 ఎకరాలు
- స్పష్టత ఉన్న భూ విస్తీర్ణం: 10,57,991.14 ఎకరాలు
- స్పష్టత లేని విస్తీర్ణం: 32,821.20 ఎకరాలు
- పరిశీలించిన సర్వే సంఖ్యలు: 6,65,483
- సరిగా ఉన్న సర్వే సంఖ్యలు: 6,46,193
- సమస్యలున్న సర్వే సంఖ్యలు: 19,290
- ప్రక్షాళన ప్రారంభించిన సమయంలో ఉన్న ఖాతాలు: 3,77,978
- ప్రక్షాళన తర్వాత ఖాతాలు : 3,63,448
- సరిగా ఉన్న ఖాతాలు: 3,48,339
- సమస్యలున్న ఖాతాలు: 15,109

596 రెవెన్యూ గ్రామాల పరిధిలో..

జిల్లాలో 26 మండలాలు ఉన్నాయి. రెవెన్యూ గ్రామాలు 600 ఉన్నాయి. సింగూరు ప్రాజెక్టుకు సంబంధించి నాలుగు గ్రామాలు మినహాయించి మిగతా 596 రెవెన్యూ గ్రామాల్లో భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమాన్ని పూర్తిచేశారు. ఇందుకోసం అన్ని గ్రామాల్లో రెవెన్యూ అధికారుల బృందాలు పర్యటించి సమగ్ర సమాచారాన్ని సేకరించారు. ఆ వివరాలన్నీ వెబ్‌సైట్‌లో నమోదు చేస్తున్నారు.

రైతులు చూసుకునేందుకు వీలుగా..

భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా సేకరించిన సమగ్ర సమాచారాన్ని వెబ్‌సైట్‌లో నిక్షిప్తం చేస్తున్నారు. మండల స్థాయిలో సమాచారాన్ని ఇప్పటికే అప్‌లోడ్ చేశారు. జిల్లా స్థాయిలో సమాచారాన్ని పరిశీలించే ప్రక్రియ జరుగుతోంది. సమాచారాన్ని జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకువచ్చారు. అయితే ఇది ప్రస్తుతానికి అధికారులు మాత్రమే చూసుకునేందుకు వీలు కల్పించారు. మార్పులు, చేర్పుల ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. ఇది పూర్తికాగానే జిల్లా వెబ్‌సైట్‌లో రైతులు చూసుకునేందుకు వీలుగా ఆప్షన్‌ను ఇవ్వాలని జిల్లా యంత్రాంగం యోచిస్తోంది. దీనివల్ల ప్రజలు తమ భూముల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుంటుంది. వివరాలు తెలుసుకునేందుకు మండలంలోని తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరముండదు.



అంతర్జాలంలో సమాచారాన్ని నమోదు చేస్తూ..

పారదర్శకత దిశగా అడుగులు

జిల్లా పాలనాధికారి మాణిక్యరాజ్ ఇప్పటికే పాలనా వ్యవహారాల్లో పారదర్శకత పెంపొందించే దిశగా ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగానే జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో ఫైల్ ట్రాకింగ్ సిస్టంలో పౌరులకు కూడా ఆప్షన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనివల్ల పరిపాలన కార్యాలయంలో ఇచ్చిన దరఖాస్తు ఏ స్థాయిలో ఉంది..? ఎక్కడ ఆగింది? ఇందుకు కారణాలు ఏంటి? అన్న విషయాలు తెలుసుకునేందుకు వీలు కల్పించారు. భూ దస్త్రాలకు సంబంధించిన సమాచారాన్ని ఇదే విధంగా అందుబాటులోకి తీసుకురావటం వల్ల పారదర్శకత మరింత పెరిగే అవకాశం ఉంటుంది. భూ ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామ సభల ఫొటోలు, చేసిన తీర్మానాలు.. పట్టాదారులకు ఇచ్చిన 1 బీ, తుది ప్రొసీడింగ్ కాపీలు స్కానింగ్ చేసి అప్‌లోడ్ చేస్తున్నారు. దీంతో పాటు పాలనాధికారి ప్రత్యేకంగా సేకరించిన సమాచారం ప్రకారం ఒక ఎకరం కంటే తక్కువ ఉన్నవారు, ఎకరం నుంచి రెండు ఎకరాలు, రెండు నుంచి ఆపై ఎకరాలు భూమి కలిగి ఉన్న వారి వివరాలు కూడా అప్‌లోడ్ చేస్తున్నారు.

పోతే పోతాయ్..

దారిన పోయేవారి ప్రాణాలే కదా!



అసలే భారీ పరిమాణంలో ఉన్న సిమెంటు పైపు. దానిని చాలా జాగ్రత్తగా తీసుకెళ్లాల్సిన వారే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. అటూ ఇటూ పాత టైర్లను ఉంచి వాహనంలో తీసుకెళుతూ కనిపించారు. అసలే గతుకుల రోడ్డు.. ఇంకేముంది ఒక్కో టైరు ఇలా కిందపడిపోయాయి. దీంతో ఆ దారిన వెళుతున్న వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. అయినా మళ్లీ పడిపోయిన టైర్లను తెచ్చి అలాగే వీరు ప్రయాణం సాగించారు. టైరు పడినా, సిమెంటు పైపు జారిపోయినా... పోయేది దారిన పోయేవారి ప్రాణాలే కదా.. అన్నట్లుంది డ్రైవరు తీరు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని రాజంపేట- మల్కాపూర్ ప్రధాన రహదారిపై కనిపించిన దృశ్యాలివి.

– ఈనాడు, సంగారెడ్డి



సుక్కేసినోళ్లకు... చుక్కలు కనిపించాయ్!

- కట్టుదిట్టంగా వ్యవహరించిన ట్రాఫిక్ పోలీసులు
- మత్తు...చిత్తు నియంత్రణకు ప్రత్యేక వ్యూహం
- 2017లో 23 శాతం తగ్గిన ప్రమాదాలు

ఈనాడు, హైదరాబాద్

మితిమీరి మద్యం తాగి వాహనాలు నడిపితే... మీరు ఎక్కడున్నా మేం పట్టుకుంటాం.. అంటూ కొత్త సంవత్సరం ముందు రోజు మందుబాబులను హెచ్చరించిన ట్రాఫిక్ పోలీసులు అన్నంతపనీ చేశారు. మద్యం మత్తులో వేగంగా దూసుకెళ్లే వారికి చుక్కలు చూపించారు.

డిసెంబరు 31, 2017 నుంచి జనవరి 1, 2018 ఉదయం ఐదు గంటల వరకూ నగరంలో అన్ని రహదారులపై మోహరించారు. బైకు.. స్కూటర్... ఆటో.. కారు.. ఇలా 22,500 వాహనాలను నిలిపారు. వాహన చోదకులకు శ్వాస పరీక్షలు నిర్వహించారు. మోతాదుకు మించి మద్యం తాగినట్టు నిర్ధరణ అయితే చాలు... వారూ.. వీరూ.. అన్న తేడాలేకుండా వెంటనే వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలోనే టీవీ యాంకర్ ప్రదీప్ చిక్కాడు. కొత్త సంవత్సరం వేళ రహదారులు రక్తసిక్తం కాకూడదన్న భావనతో పోలీస్ ఉన్నతాధికారులు ఇలా చేశారు. వీరి వ్యూహం ఫలించి కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా ఒక్క ప్రమాదమూ నమోదు కాలేదు.

సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం...

మద్యంతాగి వాహనాలు నడిపితే ఎలాంటి దుష్ఫలితాలొస్తాయన్న అంశాలను ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఫేస్‌బుక్, ట్విట్టర్ ద్వారా రోజూ పోస్టింగ్‌లు ఉంచారు. సంయుక్త కమిషనర్(ట్రాఫిక్) డాక్టర్ వి.రవీందర్ స్వయంగా ట్విట్టర్‌లో డ్రంకెన్ డ్రైవ్ వద్దంటూ పలు సందేశాలను ట్వీట్ చేశారు. ఇక నగరం, శివారు ప్రాంతాల్లో మద్యంమత్తులో ఉన్న చోదకులు నియంత్రణ కోల్పోయి ప్రమాదాలు చేస్తున్నారు. రాత్రివేళల్లో మలుపులు కనిపించపోవడం, వీధి దీపాలు లేకపోవడంతో మందుబాబులు రహదారులపైకి దూసుకెళ్తున్నారు. వీరు వెళ్తున్న ప్రాంతాల్లో రోడ్లు సరిగ్గాలేక గుంతల్లో పడుతున్నారు. వేగంగా వెళ్లే క్రమంలో ఇతరులను ఢీకొంటున్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లో మద్యం తాగి కారు నడిపిన డ్రైవర్ మెట్రో పిల్లర్‌ను ఢీకొనడంతో ఒకరు చనిపోగా... ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. నెల వ్యవధిలో మద్యంతాగి వాహనాలు నడిపిన చోదకుల కారణంగా ఐదుగురు చనిపోయారు. వీటన్నింటినీ ఫేస్‌బుక్, ట్విట్టర్‌లో ప్రస్తావిస్తూ.. మద్యంతాగి వాహనాలు నడపకూడదంటూ పోలీస్ అధికారులు సూచనలు చేశారు. అంతేకాదు.. వారి సూచనలకు స్పందించిన వారిని అభినందించారు.



క్రమంగా తగ్గుతున్నాయ్!

ఏడాది	ప్రమాదాలు	మృతులు
2013	2,409	447
2014	2,585	358
2015	2,485	380
2016	2,271	371
2017	2,034	302

'ఆధార్'తో అనుసంధానించి...

మందుబాబులను పట్టుకునేందుకు ట్రాఫిక్ పోలీసులు కొత్త పద్ధతులను కనిపెడుతుంటే... నిందితులేమో పోలీస్ వేటనుంచి తప్పించుకునేందుకు పలు ప్రయత్నాలు చేస్తున్నారు. పదేపదే మద్యంతాగి వాహనాలు నడుపుతున్నవారు ప్రమాదాలు ఎక్కువగా చేస్తున్నారని గుర్తించిన ఉన్నతాధికారులు వారి ఆధార్ నంబర్లు తీసుకుంటున్నారు. డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నప్పుడు ట్యాబ్‌తో ఫొటో తీసేప్పుడు వారి ఆధార్ నంబరును నమోదు చేస్తున్నారు. వీటిని వెంటనే కంట్రోల్‌రూంకు పంపుతున్నారు. కంట్రోల్ రూంలో మోతాదుకు మించి మద్యం తాగి వాహనాలు నడిపిన ప్రతి వ్యక్తి వివరాలు ఫొటో సహా ఉన్నాయి. ఇలా 36 వేల మంది ఫొటోలు, వివరాలు ప్రస్తుతం ట్రాఫిక్ పోలీస్ అధికారుల దగ్గర ఉన్నాయి. కేసుల భయంతో పేర్లు తప్పు చెప్పినా.. ఆధార్ నంబరు సక్రమంగా తెలపకపోయినా వెంటనే ట్యాబ్ పట్టేసుకుంది. ఒకటి అంతకుమించిన సందర్భాల్లో దొరికిన వారి వివరాల ఆధారంగా న్యాయస్థానంలో వారిపై నివేదికను ఇవ్వడం ద్వారా జైలు శిక్ష విధించేందుకు అర్హులంటూ అందులో నివేదించనున్నారు. ఇటీవలే ట్యాబ్‌ను మరింత ఆధునికీకరించారు. గతంలో రహదారి ఉల్లంఘనకు పాల్పడినా, ఈవ్‌టీజింగ్ చేసినా... ట్యాబ్ చెప్పేస్తుంది. ఉల్లంఘనల వివరాలు, పోలీసుల తాఖీదులూ ట్యాబ్ తెరపై ప్రత్యక్షమవుతాయి. వీటన్నింటి ద్వారా కొత్త సంవత్సరం మందుబాబుల దూకుడుకు అడ్డుకట్ట వేశారు. కొత్తఏడాది ప్రారంభంలోనే కాదు... ఏడాది ఆసాంతం పోలీసుల కట్టుదిట్టమైన చర్యల కారణంగా 2016తో పోలిస్తే 2017లో మొత్తం 23 శాతం ప్రమాదాలు తగ్గాయి.



సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

బొట్టు పెట్టి చెబుతున్నాం.. 'చెత్త' వేయొద్దని!

ఇంటింటికి తిరుగుతోన్న డ్వాక్రా మహిళలు

ఈనాడు, హైదరాబాద్

గ్రేటర్‌లో వ్యర్థాల ఉత్పత్తి పెరుగుతోంది. గతంతో పోల్చితే రోజుకు 500 టన్నులు అదనంగా వస్తున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దీనివల్ల చెత్త నిల్వ కేంద్రాల చుట్టూ జనాలు నివసించలేకున్నారు. జవహర్‌నగర్ చుట్టుపక్కలున్న గ్రామాల్ని వాతావరణ కాలుష్యం ఠారెత్తిస్తోంది. ఇదే 'వ్యర్థ' సంస్కృతి కొనసాగితే నగర వాతావరణం తీవ్రంగా దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈనేపథ్యంలోనే జీహెచ్‌ఎంసీ వ్యర్థాల నిర్వహణపై దృష్టి సారించింది. డ్వాక్రా మహిళలకు శిక్షణ ఇచ్చి ఇంటింటి ప్రచారం చేపడుతోంది. ఇల్లాలికి బొట్టు పెట్టి.. చెత్తను తడి, పొడిగా వేరుచేయాలని కోరుతోంది.

పెరుగుతోన్న ఘన వ్యర్థాల సమస్య జీహెచ్‌ఎంసీకి వణుకు పుట్టిస్తోంది. రోజురోజుకు వ్యర్థాల ఉత్పత్తి పెరుగుతోందని, వాటిని ఎక్కడ వేయాలో తెలియక తల పట్టుకుంటున్నామని పారిశుద్ధ్య విభాగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. 'గతంలో రోజుకు 4 వేల టన్నుల మేర మున్సిపల్ వ్యర్థాలు వచ్చేవి. అవి కాస్తా 4,500 టన్నులకు పెరిగాయి. ఇప్పుడు ఆ పరిమాణం 5 వేల టన్నులకు చేరువైంది. ఏడాదిలో ఈ స్థాయిలో వ్యర్థాలు పెరగడం నగరానికి మంచిది కాదు. వాతావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. అలాగని అన్ని ప్రాంతాలపై ఈ ప్రభావం కనిపించదు. వ్యర్థాల నిల్వ జరుగుతోన్న ప్రాంతాల నుంచి ప్రమాదం విస్తరిస్తుంది. అది క్రమంగా నగరం మొత్తానికి పాకుతుంది. దుర్వాసనతో శ్వాస పీల్చుకోలేం. గాలులు వీస్తే చెత్త వీధుల్లోకి వస్తుంది. ఆయా ప్రాంతాల్లో నివసించలేని దుస్థితి ఏర్పడుతుంద'ని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దాన్ని అధిగమించేందుకు వ్యర్థాల నిర్వహణే దిక్కంటున్నారు. ముంబయి, పుణె వ్యర్థాలతో తీవ్రంగా నష్టపోయాయి. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు తలెత్తకూడదని ఇంటిస్థాయిలో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మహిళల్లో అవగాహన తెస్తున్నామని ముషీరాబాద్ ఉపకమిషనర్ కృష్ణశేఖర్ తెలిపారు.

ఎరువుల సంస్థలు కొంటున్నాయి.. ఇంటి నుంచి సేకరించే వ్యర్థాలను కొంతమేరకు దగ్గర్లోని డీఆర్‌సీ (డ్రై రిసోర్స్ సెంటర్)కి తరలిస్తోంది. అక్కడున్న కార్మికులు చెత్తలోని వేర్వేరు రకాల వస్తువుల్ని విభజిస్తున్నారు. కాగితం, ప్లాస్టిక్, ఇనుము, ఇతర లోహాలను మార్కెట్లో విక్రయించి స్వయం ఉపాధి పొందుతున్నారు. తడి చెత్తకు ప్రభుత్వ తాజా నిబంధన ఉత్తమ పరిష్కారం చూపింది. ఆ నిబంధనల ప్రకారం ఎరువుల కంపెనీలు రసాయన ఎరువులతోపాటు, సేంద్రియ ఎరువులను రైతులకు విక్రయించాలి. దాంతో అన్ని సంస్థలూ సేంద్రియ ఎరువును కొంటున్నాయి. అందులో భాగంగా జీహెచ్‌ఎంసీ డీఆర్‌సీ కేంద్రాల్లో తడి చెత్తతో తయారవుతున్న సేంద్రియ ఎరువుకు కొత్త మార్కెట్ ఏర్పడినట్లయింది. డీఆర్‌సీ కేంద్రాలతో చెత్త పరిమాణాన్ని కొంతవరకు తగ్గిస్తున్నామని, ప్రజలు ఇదే విధానాన్ని ఇంట్లో అవలంబిస్తే మరిన్ని ఫలితాలొస్తాయని కమిషనర్ జనార్దన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

వినూత్న ప్రచారంలో డ్వాక్రా మహిళలు..

వ్యర్థాలను వేరు చేయాలనే సందేశాన్ని చాటేందుకు జీహెచ్‌ఎంసీ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. డ్వాక్రా మహిళల్ని సీఆర్‌పీ (కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్)గా నియమించి ఇంటింటికి తిప్పుతోంది. తడి, పొడి వ్యర్థాలంటే ఏమిటి, వాటిని వేరు చేస్తే నగరానికి కలిగే ప్రయోజనం వంటి అంశాలపై సీఆర్‌పీలకు ముందుగా శిక్షణ ఇస్తున్నామని, అనంతరం వారితో ప్రచార కార్యక్రమం చేపడుతున్నామని అధికారులు తెలిపారు. ఇప్పటికే పంపిణీ చేసిన రెండు చెత్త డబ్బాలకు స్టిక్కర్లు అతికించి, గృహిణికి బొట్టు పెట్టి చెత్తను వేరు చేయాలని చెప్తున్నట్లు కమిషనర్ డాక్టర్.బి.జనార్దన్ రెడ్డి వివరించారు.



ముషీరాబాద్ సర్కిల్ పరిధిలో గృహిణికి బొట్టుపెట్టి అభ్యర్థిస్తున్న సిబ్బంది

గీతలు లేకున్నా వాతలేనా?

- జరిమానాల మోత మోగించిన ట్రాఫిక్ పోలీసులు
- గ్రేటర్ పరిధిలో రూ.154.12 కోట్లు
- తీరు మార్చుకోవాలంటున్న వాహనచోదకులు



ఈనాడు, హైదరాబాద్

రహదారులపై తెల్లగీతలు లేకున్నా గీత దాటారంటూ చలానాలు... శిరస్త్రాణం లేకుండా వెళ్తుంటే వెనుక నుంచి టపటపమంటూ కెమెరాలతో ఫొటోలు.. ఒక్క నిమిషం రోడ్డుపై వాహనం నిలిపితే చాలు.. రాంగ్ పార్కింగ్ అంటూ జరిమానాలు.. ఇలా ట్రాఫిక్ పోలీసులు నగరంలో రహదారి నిబంధనలు ఉల్లంఘించారంటూ లక్షల్లో కేసులు నమోదు చేశారు. ఏడాది వ్యవధిలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధుల్లో రూ.154.12 కోట్లు జరిమానాల రూపంలో రాబట్టారు. ఇందులో సింహభాగం చలానాలు సైబరాబాద్ పోలీసులే జారీచేశారు.

రద్దీ మార్గాల్లో పర్యవేక్షణ అంతంతమాత్రమే

గ్రేటర్ పరిధిలో వాహనాల రాకపోకలు సాఫీగా సాగేలా మూడు కమిషనరేట్ల ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపడుతున్నారు. ఇక్కడి రోడ్లపై రోజుకు సగటున 35 లక్షల వాహనాలు తిరుగుతున్నాయి. జాతీయ రహదారులతో పాటు ఔటర్ రింగ్‌రోడ్డు, ప్రధాన నగరంలో వాహన రద్దీని నియంత్రించేందుకు.. 310 కూడళ్లు, టోల్‌ప్లాజాలున్నాయి. కూకట్‌పల్లి- ఎల్బీనగర్, సికింద్రాబాద్- హైటెక్ సిటీ ఈ రెండు ప్రధాన మార్గాల్లో సెలవు రోజులు, పండుగలప్పుడు మినహా నిత్యం ట్రాఫిక్ జామ్‌లే. సికింద్రాబాద్ నుంచి బేగంపేట ఫ్లైఓవర్ వరకు, బంజారాహిల్స్ రోడ్ నంబరు 2/3 నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు... ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నా పోలీసుల పర్యవేక్షణ అంతంతమాత్రమే. మెహిదీపట్నం నుంచి టోలిచౌకీ మీదుగా గచ్చిబౌలి వరకు సాయంత్రం, రాత్రివేళల్లో భారీగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. కొందరు పోలీసులు స్పందిస్తున్నా.. మరికొందరు పోలీసులు, హోంగార్డులు మాత్రం చలానాలపైనే దృష్టి పెడుతున్నారు. ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో ట్రాఫిక్ జామ్‌లు నిత్యకృత్యం కావడంతో గంటకు వాహనాల సగటు వేగం 12 నుంచి 14 కిలోమీటర్లు మాత్రమే.



చలానాలు (2017)

కమిషనరేట్	కేసులు (లక్షల్లో)	జరిమానాలు (రూ.కోట్లలో)
హైదరాబాద్	32.63	31.30
సైబరాబాద్	20.16	96.32
రాచకొండ	7.37	26.50
మొత్తం	60.16	154.12

ప్రమాదాలను తగ్గించేందుకే..

ట్రాఫిక్ ఉల్లంఘనలతో జరిగే ప్రమాదాలను తగ్గించడానికే తాము కేసులు నమోదు చేస్తున్నామని పోలీస్ అధికారులు చెబుతున్నారు. కేసులు రాయడం తమకు ద్వితీయ ప్రాధాన్యమని, సాఫీ ప్రయాణమే అసలు లక్ష్యమని చెబుతున్నారు. ఇదే సమయంలో సర్వీస్ రోడ్లపై వాహనాలు నిలిపినా, నో-పార్కింగ్ బోర్డులు లేని చోట్ల ఆపినా సరే.. పోలీసులు చలానాలు పంపుతున్నారని పలువురు వాపోతున్నారు. హైదరాబాద్, సైబరాబాద్ పరిధుల్లో కూడళ్ల వద్ద తెల్లగీతలు కనిపించకపోయినా.. సీసీ కెమెరాలు అక్కడున్న వాహన చోదకుల ఫొటోలు తీసి కమాండ్ కంట్రోల్‌కు పంపుతుండగా.. అక్కడ నుంచి వాహన చోదకుల చిరునామాలకు ఈ-చలానాలు వెళ్తున్నాయి. కొత్త సంవత్సరం ప్రారంభం నుంచైనా పోలీసులు ఈ వైఖరి మార్చుకోవాలని వాహనదారులు విన్నవిస్తున్నారు.

మనుషులం.. కాస్త స్పందిద్దాం!

ఏది జరిగినా ప్రేక్షక పాత్రేనా..?



జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే

ఒక చిన్న కోతి పిల్ల రైల్వే విద్యుత్తు తీగ తగిలి కుప్పకూలింది. గమనించిన మరో కోతి వెంటనే దాన్ని అక్కున చేర్చుకుంది. కాపాడేందుకు శతవిధాల ప్రయత్నించింది. పక్కనే ఉన్న నీటిలో వేసింది. కిందకు పైకి లేపింది. గుండెల మీద బాదింది. ఆ కోతి పిల్లకు పునర్జన్మ ప్రసాదించింది..

– ఈ వీడియోను సామాజిక మాధ్యమంలో లక్షల మంది చూశారు. ఎంతో మంది లైక్‌లు కొట్టారు. ఇలాంటి ఘటనే తోటివారికి జరిగితే.. ఎంత మంది ముందుకొస్తున్నారు.? ధైర్యం చేసి సాయపడుతున్నారు.? చాలా తక్కువే అని చెప్పొచ్చు.

బుధవారం జూబ్లీహిల్స్‌లో జరిగిన బైక్ దోపిడీ ఘటనే ఇందుకు నిదర్శనం. రద్దీ మార్గంలో ముగ్గురు యువకులు ఒక వ్యక్తిపై కత్తులతో దాడి చేసి దోపిడీ చేస్తున్నా అక్కడున్న వాహనదారులల్లో ఒక్కరంటే ఒక్కరు స్పందించలేదు. బాధిత యువకుడు దుండగులను ఎదురిస్తున్నా.. అతనికి తోడుగా వెళ్లలేకపోయారు. సామాజిక మాధ్యమాలలో ఎవరో సాహసం చేస్తే చేసి వారికి సలామ్ అని మనసులో అనుకుంటున్నాం. మనవరకు వచ్చే సరికి ప్రేక్షకపాత్ర వహిస్తున్నాం. మనకెందుకులే అని భావిస్తున్నాం. మానవత్వాన్ని చంపుకొంటున్నాం.

ఇరుకైన మనసు!

ఇలాంటి సంఘటనలు ఇటీవలి కాలంలో చాలా జరుగుతున్నాయి. ఒక మహిళను వివస్త్రను చేసినా, ప్రేమ సాకుతో యువతీయువకులను కర్రలతో కొట్టి చంపేస్తున్నా.. సాంకేతికతతో అమానవీయాన్ని చరవాణులలో ప్రచారం చేస్తున్నా మనసు పెద్దదిగా చేసుకొని ఒక్క అడుగు ముందుకు వేయలేకపోతున్నాం.

● రెండు నెలల క్రితం జూబ్లీహిల్స్ రోడ్డు నం: 45 లోనూ జరిగింది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తన వాహనంపై వెళ్తుంటే అనుకోని ప్రమాదం చోటుచేసుకొంది. రోడ్డు పక్కన రక్తం కారుతూ పడి ఉన్న అతన్ని చాలా మంది చూస్తూ, దాటుతూ వెళ్లారే తప్ప ఒక్కరూ పట్టించుకోలేదు. చివరికి అటువైపుగా వెళ్తున్న ఓ ఎక్సైజ్ అధికారి గమనించి తన వాహనంలో అపోలో ఆసుపత్రికి తరలించారు.

● గతేడాది ఆగస్టులో బెంగళూరులో బీజేపీ ఎమ్మెల్సీ జగ్గేష్ కుమారుడిని కొందరు వ్యక్తులు ఉదయం 9 గంటల ప్రాంతంలో కత్తులతో పొడిచారు. చుట్టూ ఉన్న వారు కాపాడేందుకు ప్రయత్నించకుండా తమ చరవాణులలో ఆ దృశ్యాలను బంధించేందుకు ప్రయత్నించారు.

ప్రమాదకర సాంకేతికత

సాంకేతికత అనేది ప్రజలకు ఉపయోగపడేదిలా ఉండాలి. కాని కొందరు సాయం చేయాల్సింది పోయి సాంకేతికతను ఉపయోగించి మెప్పు పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. తాము తీసే దృశ్యాలను సామాజిక మాధ్యమంలో అప్‌లోడ్ చేసి అనుసరించే వారు చెప్పే మాటలతో తృప్తి చెందుతున్నారు. ఎంత మంది లైక్ కొట్టారో చూసుకుని అనుభూతి చెందుతున్నారు. గతి తప్పుతున్న ఈ హృదయ స్పందనపై ఇప్పటికే పలు దేశాల్లో చాలా సంస్థలు అధ్యయనాలు చేశాయి. ఇందులో అలాంటి కఠోర నిజాలు వెలుగుచూస్తున్నాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు చుట్టుపక్కల ఉండే వారు కాపాడటానికి కన్నా ఎక్కువగా వీడియోలు, ఫొటోలు, సెల్ఫీలు తీసుకోవడానికి ఇష్టపడుతున్నారని ఆయా అధ్యయనాలు చెబుతున్నాయి.

కావాలి.. యాదగిరి ధైర్యం..

బైక్ దోపిడీ ఘటనలో యాదగిరి నుంచి కొంతం నేర్చుకోవాలి. దుండగులు కత్తుల చూపినా భయపడలేదు.. కసిగా వారితో పోరాడేందుకు ప్రయత్నించాడు. కిందకు తోసేసినా లేచి పోరాడారు. తన వాహనాన్ని దక్కించుకొనేందుకు చివరి వరకు రాజబోయిన యాదగిరి చేసిన ప్రయత్నం చాలా మందికి కనువిప్పులాంటిది. బుధవారం ఉదయం 11.35 నిమిషాలకు ప్రధాన రహదారిపై ముగ్గురు ఆగంతుకుల్లో ఇద్దరు కత్తులతో బెదిరించారు. అడ్డుకోబోతే పొడిచేందుకు వచ్చారు. శిరస్త్రాణమే ఆయుధంగా వారిని ఎదురించారు. వారి వద్దమారణాయుధాలున్నా వెరవక పెనుగులాడారు. తోసేసి బైక్‌తో ఉడాయించగా వారిపై హెల్మెట్ విసిరాడు. ఇక్కడ యాదగిరి ఒక్కడే.. కాని ఆయన చూపిన ధైర్యం, తెగువ ఇప్పుడు ప్రశంసనీయం 'నేను వారిని ఎదిరించేటప్పుడు చుట్టూ చూస్తున్న వారిలో ఒకరిద్దరు సాయం చేసినా వారిని పట్టుకొనేవాడినని యాదగిరి పోలీసుల విచారణలో తెలిపాడు.

మనకేంటి అనే ధోరణే.. – డాక్టర్ కళ్యాణచక్రవర్తి, మానసిక వైద్య నిపుణులు



ఏదైనా సంఘటన జరిగినప్పుడు చాలా మంది మాకెందుకులే అని అనుకుంటారు.. సాయం చేస్తే అది తమకే చుట్టుకుంటుందని భయపడుతుంటారు. పోలీసులు, కేసులు, కోర్టులు ఇవన్నీ అవసరమా అనే భావనలో ఉంటారు. మనిషి తనకుతాను గిరి గీసుకుని బయటికి రావడం లేదు. మనం అనే భావనకు దూరంగా ఉంటున్నారు. ఒకవేళ ఉన్నా..ఆ 'మనం' అనేదాంట్లో భార్య, పిల్లలను మాత్రమే చేర్చుకుంటున్నారు. అందుకే అపార్టుమెంట్లో పదుల కుటుంబాలు ఉన్నా.. పక్కింటి వారితో పరిచయం ఉండటం లేదు. అవరాలు తీరుతున్నాయి.. పక్కవారితో ఏం పని అని ఆలోచిస్తున్నారు. అందుకే సామూహికంగా జరిగే వేడుకలు పెరగాలి. అందులో నా భాగస్వామ్యం కావాలి.

నిఘానేత్రాల ఏర్పాటులో భేష్

న్యూస్‌టుడే, సికింద్రాబాద్

నేరాలను ఛేదించడంతోపాటు నియంత్రించడం.. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ.. అసాంఘిక కార్యకలాపాలను అదుపులో ఉంచడం.. ఇలా వివిధ కారణాల కోసం అవసరమైన ప్రాంతాల్లో సీసీకెమెరాలను ఏర్పాటుచేసి, తద్వారా మంచి ఫలితాలు రాబడుతున్న విషయంలో ఉత్తరమండలం పరిధిలోని చిలకలగూడ ఠాణా భేష్‌గా నిలిచింది. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంలో నగరంలోనే ఆదర్శంగా ఈ ఠాణా పరిగణనలోకి రావడంతో అక్కడ ఎలాంటి కార్యచరణ అమలుపరుస్తున్నారో అధ్యయనం చేసేందుకు సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధికి చెందిన వెంకట్‌రెడ్డి, శ్రీనివాసరావుల నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైల బృందం చిలకలగూడ ఠాణాకు వచ్చింది. మొదటగా ఠాణాలోని కంట్రోల్‌రూం పరిశీలించారు. అనంతరం పద్మారావునగర్, బ్రూక్‌బాండ్‌కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఠాణా పరిధిలో నేరాల సంఖ్య అదుపులోకి వచ్చిన తీరు, నిఘానేత్రాల సాయంతో సాయంతో ఛేధించిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీసీకెమెరాల ఏర్పాటు కోసం చేసిన ప్రయత్నాలు, ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధుల చొరవ తదితర వివరాలను గోపాలపురం ఏసీపీ శ్రీనివాసరావు, ఠాణా అదనపు ఇన్‌స్పెక్టర్ కావేటి శ్రీనివాసులు వివరించారు.

ఠాణా పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు సరళి

చిలకలగూడ ఠాణా విస్తీర్ణం	11చ.కి.మీ
జనాభా	4లక్షలకుపైగా
గుర్తించిన భవంతులు	8391
ప్రతిపాదించిన సీసీకెమెరాలు	22,905
ఇప్పటివరకు ఏర్పాటుచేసినవి	3,240
మంత్రుల నిధులతో	85
కమ్యూనిటీ కెమెరాలు	75
మొత్తం ఏర్పాటుచేసిన కెమెరాలు	3,400

మిత్రపోలీసింగ్‌తో ఏర్పాటు..: మిత్రపోలీసింగ్ అమల్లోకి వచ్చాక ఠాణా పరిధిలో సీసీకెమెరాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. కాలనీలు, బస్తీలు, అపార్టుమెంట్లు, వ్యాపారసముదాయాల యజమానులతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ సీసీకెమెరాలను ఏర్పాటు చేసుకోవడంతో కలిగే లాభాలను వివరించారు. అవగాహన పెంచుకున్న ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోలీసులకు సహకరించారు. మంత్రులు పద్మారావు రూ.50లక్షలు, తలసాని శ్రీనివాస యాదవ్ రూ.15లక్షలను కేటాయించడం విశేషం. ఠాణా పరిధిలో ఉన్న ప్రధాన రహదారులు, ముఖ్య కూడళ్లు, ఆలయాలు, చర్చిలు, మసీదులు, ఇతర ప్రధాన కాలనీల్లో సీసీకెమెరాలను ఏర్పాటు చేశారు. ఏడాదిన్నర కాలంలో ఠాణా పరిధిలో జరిగిన చోరీలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి చాలా కేసులు సీసీ ఫుటేజీల ఆధారంగా పరిష్కరించగలిగారు. పీఎస్ పరిధిలో ఇరవై కాలనీలు, యాభైవరకు బస్తీలు ఉండగా ఇప్పటివరకు పదిహేను కాలనీలు, చాలావరకు బస్తీల ప్రజలు ముందుకువచ్చి సీసీకెమెరాలను ఏర్పాటు చేసుకున్నారు.

పద్మారావునగర్‌ను సేఫ్టీజోన్‌గా...: చిలకలగూడ ఠాణా పరిధిలోని పద్మారావునగర్ ప్రాంతాన్ని సేఫ్టీజోన్‌గా రూపొందించాలని పోలీసులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అందుకనుగుణంగా అక్కడి ప్రజలతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. అక్కడి ప్రజలు ముందుకువచ్చి వందకుపైగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నారు. చిలకలగూడ అదనపు ఇన్‌స్పెక్టర్ స్వంత నిధులతో నిఘానేత్రాల ఏర్పాటుతో కలిగే లాభాలను వివరిస్తూ ఓ పాట రూపొందించి ప్రజలకు చేరవేశారు. కాలనీలవారిగా యువతను ఐక్యం చేస్తూ వారితో ఇంటింటికి ప్రచారం చేయిస్తున్నారు. ఆదర్శ ఠాణాగా గుర్తింపు రావడంపై కావేటీ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన కెమెరాలు నేరాల నియంత్రణకు ఎంతగానో దోహదం చేస్తున్నాయని తెలిపారు. సీసీ కెమెరాలను అందరూ ఏర్పాటు చేసుకునేలా సమావేశాల ద్వారా ప్రజల్లో చైతన్యం వచ్చేలా కృషిచేస్తామన్నారు.

ప్రగతి 'చక్రం'... ముంచుకొస్తున్న ప్రమాదం...!

● హడలెత్తిస్తున్న సిటీ బస్సులు
● సామర్థ్యం, నిర్వహణా లోపమే అంటున్న డ్రైవర్లు



కేపీహెచ్‌బీ కాలనీ ప్రధాన మార్గంలో చక్రం ఊడిపోవడంతో ఆగిన బస్సు

ఈనాడు, హైదరాబాద్

ఆర్టీసీ బస్సు వస్తోంది. పక్కకు తప్పుకోండి అనేలా నగరంలో సిటీ బస్సుల పరిస్థితి నెలకొంది. కాలం చెల్లిన ఆర్డినరీ బస్సులు.. సామర్థ్యం లేని మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు రహదారుల్లో తిరుగుతూ బెంబేలెత్తిస్తున్నాయి. నిర్వహణా లోపం, సామర్థ్యం లేని బస్సులు రోడ్డెక్కి ప్రయాణికులను, వాహనదారులను హడలెత్తిస్తున్నాయి. బస్సు చక్రాలు ఊడటం, గేరు మారక పోవడం, బ్రేకులు పడని బస్సులు పెను ప్రమాదాలకు సంకేతాలుగా మారుతున్నాయి. అదృష్టం కొద్దీ ప్రాణ నష్టం జరగక పోయినా బస్సులోని ప్రయాణికులు గాయాల బారిన పడుతున్నారు. సీట్ల కింద ఉన్న అల్యూమినియం రేకులు ధ్వంసమై కూర్చున్న వ్యక్తి ఏక్షణంలోనైనా బస్సు చక్రాల మధ్య పడిపోయేంతటి ప్రమాదకర పరిస్థితుల్లో బస్సులున్నాయి. నడిరోడ్డు మీద బస్సులు ఆగిపోయిన పరిస్థితి నుంచి ప్రమాదాలకు కారణమయ్యేలా సిటీ బస్సుల పనితీరు మారింది. వరస సంఘటనలే ఇందుకు నిదర్శనం.

మరమ్మతులకు గురైన బస్సులు మచ్చుకు కొన్ని...

● హయత్‌నగర్ డిపో2కు చెందిన ఆర్డినరీ బస్సు మధ్యాహ్నం 3 గంటల సమయంలో కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు ప్రధాన మార్గంలో పరుగులు పెడుతోంది. అకస్మాత్తుగా బస్సుకు కుడివైపు ఉన్న రెండు టైర్లు ఊడిపోయి బయటకు వచ్చేశాయి. అనుభవం ఉన్న డ్రైవర్ అవడం వల్ల బస్సు కదలికలో తేడా రావడంతో బస్సు అద్దంలో చూసే సరికి టైర్లు పక్కకు జరిగి కనిపించాయి. దీంతో చాకచక్యంగా బస్సును ఎడమవైపు తీసుకుని ఆపేశారు. ఫలితంగా పెను ప్రమాదం తప్పింది.

● ముషీరాబాద్ డిపో2కు చెందిన మెట్రో ఎక్స్‌ప్రెస్ బుధవారం అమీర్‌పేటలో ముందువెళ్తున్న బస్సును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో మెట్రో ఎక్స్‌ప్రెస్‌లో ఉన్న ప్రయాణికులు నలుగురికి బస్సులోని ఇనుప రాడ్లు గట్టిగా తగలడంతో ముక్కు, మొఖాలు దెబ్బతిని గాయాలపాలయ్యారు. వీరిని ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు. ఉదయం సమయంలో ఈ ప్రమాదం సంభవించగా బస్సుకు.. బస్సుకూ మధ్యన ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ సమయంలో ఎదురుగా బస్సు లేకుంటే ఇతర వాహనదారులు ప్రమాదం బారిన పడేవారు.

● బర్కత్‌పురా డిపోకు చెందిన ఆర్డినరీ బస్సు బుధవారం రాత్రి 11 గంటలకు కొండాపూర్ నుంచి కోఠి వెళ్తుండగా.. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు దాటిన తర్వాత సినీ నటుడు బాలకృష్ణ ఇంటికి ఎదురుగా ఉన్న రోడ్డు మధ్యన బస్సు చక్రాలకు ఉండే ఇరుసు విరిగిపోవడంతో ఆగిపోయింది. చీకటిలో కనిపించక వేగంగా వెళ్తున్న వాహనదారులు ఎక్కడ వెనుక నుంచి బస్సును ఢీకొంటారో అనే భయంతో అర్ధరాత్రి సమయంలో డ్రైవరు, కండక్టరు బస్సు వెనుకనే నిల్చొని వాహనాలను పక్కకు మళ్లించారు.

● ఓ ప్రయాణికుడు సికింద్రాబాద్‌లో మెహిదీపట్నం వెళ్లేందుకు బస్సు ఎక్కాడు. కొంతదూరం ప్రయాణించాక బస్సు కుదుపునకు గురై బస్సు కిందకు సీటు జారినట్టయ్యిందేంటా అని కంగారుగా చూశాడు. ఆందోళనకు గురైన ప్రయాణికుడు వెంటనే బస్సును ఆపి దిగిపోయాడు.

సామర్థ్యం లేనివి..

నగరంలో 29 ఆర్టీసీ డిపోల్లో 3840 వరకు బస్సులున్నాయి. వీటిల్లో సగానికి పైగా సామర్థ్యం లేనివే ఉన్నాయి. ఏసీ బస్సులు 100, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు 960, ఆర్డినరీ బస్సులు 2300 వరకు ఉన్నాయి. మెట్రో బస్సుల్లో 40 బస్సులను మూలన పడేశారు. మరికొన్నిటికి రూ.6 లక్షలు ఖర్చుచేసి మరమ్మతులు చేయిస్తున్నారు. ఆర్డినరీ బస్సులను మాత్రం అలాగే వదిలేయడంతో అవి శిథిలావస్థకు చేరుతున్నాయి.

పదుల సంఖ్యలో ఆగుతున్న బస్సులు..

గతంలో గ్రేటర్ హైదరాబాద్ జోన్‌లో ఎక్కడో ఒక చోట ఒకటి, రెండు బస్సులు ఆగేవి. ఆర్టీసీ బస్సు ఆగిపోతే దానిని తీవ్రంగా పరిగణించేవారు. ఇప్పుడు పదుల సంఖ్యలో ఆర్డినరీ బస్సులు ఆగిపోతున్నాయి. ఇప్పటికిప్పుడు ఏకంగా 400 బస్సులను తొలగించాల్సి ఉన్నా వాటినే నడుపుతూ ప్రయాణికులకు నరకం చూపిస్తున్నారు. మార్చి నాటికి 150 బస్సులను తొలగించాల్సిన పరిస్థితి ఉంది. ఇలా ఏటా 150 నుంచి 200 బస్సుల వరకూ తగ్గిపోతున్నా.. ఉన్నవాటినే నడుపుతూ ప్రయాణికులను అవస్థల పాలు చేస్తున్నారు. ఈ సంవత్సరం 185 కొత్త బస్సులు సమకూరుతాయనుకుంటున్నారు. అవి ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. అద్దె బస్సులతో ఆర్టీసీ నిండిపోయే ప్రమాదం ఏర్పడుతుందని సంస్థ సిబ్బంది వాపోతున్నారు.



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్ఠంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

కరెంట్ అఫైర్స్

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాది జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
సి) ఇరాన్ - ఇరాక్ డి) భారత్ - పాకిస్థాన్

2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్ పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ
డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్

3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూదన్
సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ

4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
ఎ) రాజేంద్రసింగ్ బి) సుభాష్ పాలేకర్
సి) బిందేశ్వర్ పాఠక్ డి) ఎం.ఎస్. స్వామినాథన్

5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలిసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
ఎ) నరేంద్ర మోదీ బి) ఎం. వెంకయ్యనాయుడు
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) సుష్మా స్వరాజ్

6. ప్రతిష్ఠాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ ఢిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జి మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
డి) పై ముగ్గురూ

8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)



ఎ) జమ్మూ కశ్మీర్ బి) హిమాచల్ ప్రదేశ్
సి) సిక్కిం డి) ఉత్తరాఖండ్

9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివ రావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2

10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%

11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
ఎ) ఐఐటీ మద్రాస్ బి) ఐఐటీ ఖరగ్‌పూర్
సి) ఐఐటీ బాంబే డి) ఐఐటీ కాన్పూర్

12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
ఎ) 10.93% బి) 12.93%
సి) 14.93% డి) 16.93%

13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్పిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
ఎ) రూ. 75 వేలు బి) రూ. లక్ష
సి) రూ. 1.5 లక్షలు డి) రూ. 2 లక్షలు

15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు అయిదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
ఎ) బోయిళ్ల విద్యాసాగర్ బి) చిలకమర్రి నర్సింహ
సి) ఎర్రోళ్ల శ్రీనివాస్ డి) సుంకపాక దేవయ్య

16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
ఎ) ఇంఫాల్ బి) ఇటానగర్
సి) కోహిమా డి) గువహటి

17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్ హార్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
ఎ) ముంబయి బి) బెంగళూరు
సి) విశాఖపట్నం డి) హైదరాబాద్

18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
ఎ) 12.73% బి) 16.73%
సి) 20.73% డి) 24.73%

19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
ఎ) దిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) ముంబయి

20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
ఎ) 2018 జనవరి 1 బి) 2018 జనవరి 2
సి) 2018 జనవరి 3 డి) 2018 జనవరి 4

జవాబులు

1-డి	6-డి	11-సి	16-ఎ
2-బి	7-డి	12-బి	17-సి
3-ఎ	8-డి	13-సి	18-డి
4-బి	9-బి	14-బి	19-డి
5-బి	10-ఎ	15-సి	20-బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగావాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్రప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్సీలకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల పర్వువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.


All verbs beginning with shall / will are future tense forms.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.

2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?

3) చివరిదాకా పోరాడతాను.

4) దాన్ని నేను చివర అంటిస్తాను.

5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.

6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.

7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు

9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు

10) పరీక్ష చేయించుకో

11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం

12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.

2) A woman's education lights up the world.

3) Agriculture without the use of fertilizers / Organic agriculture.

4) There is only one god, that is Manjunath.

5) Rain of tears in the agricultural field.

6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.

7) No correct translation for it.

8) Political shadows

9) To dad with love

10) He made me sweat with fear

11) I had them write the agreement.

12) The navy chief launched the ship.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?


A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.

A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.



'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).

Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, but he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of no more than 17.


A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer

- M. Suresan

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)


Eg: He has taken poison to commit suicide.

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net

బింబూ & బబ్లూ — అండమాన్‌లో సాహసాలు 4



హాయ్! బుజ్జీ!!

బాబోయ్... బాంబ్ సైక్లోన్!



అమెరికాని బాంబ్ సైక్లోన్ భయపెట్టేస్తోంది. అట్లాంటిక్ సముద్రం నుంచి తీరం వైపు దూసుకొస్తున్న ఈ తుపాను బీభత్సానికి భారీగా మంచుకురుస్తోంది. ఇళ్లు... రోడ్లు... చెట్లు ఇలా ఎక్కడ చూసినా మంచే కనిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచుతో మంచు మేటలు పేరుకుపోయాయి. మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు కొనసాగడంతో చుక్క నీరు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ మంచు కొండలే. చలి తీవ్రతకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారీ హిమపాతం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

◆ మంచు తుపాన్ అంటే ఏంటసలు?

తుపాన్ అంటే తెలుసుగా... సముద్రంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. అంటే అక్కడ గాలి పీడనం తక్కువగా ఉంటుందన్నమాట. దీంతో చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతంలోకి వేగంగా చొరబడి సుడులు తిరుగుతుంది. ఆ వేగంగా తిరిగే సుడుల్నే తుపాను అంటారు. ఈ తుపాను నీటి మీద నుంచి నేలమీదకు ఎక్కడాన్నే 'తుపాను తీరం దాటడం' అంటారు. ఆ సమయంలో వేగంగా వీచే చల్లగాలుల వల్ల వర్షం కురుస్తుంది. ఇదంతా మనకు తెలిసిందే. అయితే అమెరికాలో ఇప్పుడు చలికాలం. సాధారణంగానే మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఈ తుపాను ప్రభావం వల్ల పై నుంచి వర్షం కురిస్తే చినుకులు గాల్లోనే మంచుగా మారతాయి. ఇదే మంచు తుపాన్.

◆ 'బాంబ్ సైక్లోన్' అంటే?

ఉన్నట్టుండి వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఒక్కసారిగా వచ్చే పెను తుపాన్లనే 'బాంబ్ సైక్లోన్లు' అంటారు.

◆ దీని వేగాన్ని ఎలా లెక్కిస్తారు?

గాలిలో ఉండే పీడనాన్ని మిల్లీబార్లలో కొలుస్తారు. ఒక ప్రాంతంలో ఉండే గాలి పీడనం గంటకు ఒక మిల్లీబార్‌కి పడిపోతే తుపాన్ నేత్రం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పుట్టే తుపాన్లను బాంబ్ సైక్లోన్లు అంటుంటారు. దీని ప్రభావం వల్ల ఏర్పడే గాలుల వేగం దాదాపుగా గంటకు 130 కిలోమీటర్లు ఉంటుంది.

◆ బాంబ్ అనే పదం ఎందుకు వచ్చింది?

1980ల నుంచి ఈ పదం ఎక్కువగా వాడుకలో ఉంది. బాంబ్ అంటే పేలుతుందని కాదు. అంతటి శక్తిమంతమైన తుపాన్ అన్నమాట.

◆ ఏ కాలంలో ఎక్కువగా వస్తుంటాయి?

అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల్లో... శీతకాలం సమయంలో ఈ తుపాన్లు ఎక్కువగా పుడుతుంటాయి. చాలా అరుదుగా వేసవి కాలంలోనూ వస్తాయి.

ఆణిముత్యం

ఉన్నత లక్ష్యాల్ని సాధించే క్రమంలో తాత్కాలిక ఆనందాల్ని దూరం చేసుకోవాల్సిందే

– సిసిరో

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Wednesday - వెన్స్‌డే
Campaign - కేంపైన్

చూడండి చెయ్యండి

పక్షుల్ని చూడడం అంటే మనకు బోలెడు ఇష్టం...
వాటికి గింజలేస్తూ ఆడుకోవడమంటే ఇంకానూ...
అవి మన పెరట్లోకే వచ్చి సందడి చేయాలంటే?
మనం బర్డ్ ఫీడర్ చేసి పెట్టేస్తే సరి...
ఎలాగో చూసేసి చటుక్కున చేసేద్దాం!



చేసేద్దాం.. బర్డ్ ఫీడర్!



కావాల్సిన వస్తువులు: 1.ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ 2.కత్తెర 3.దారం 4.రంగులు 5. జిగురు 6.గింజలు



1. ముందుగా ఖాళీ బాటిల్‌ని చిత్రంలో చూపించినట్లుగా కత్తిరించుకోవాలి. తర్వాత వాటికి కావల్సిన రంగులు అద్దుకుని సిద్ధం చేసుకోవాలి.



2. బాటిల్ పైభాగాన్ని పై కప్పుగా, కింద భాగాన్ని మట్టుగా పెట్టుకునేలా తయారు చేసుకోవాలి. బాటిల్ మూత భాగానికి రంధ్రం చేసి దారాన్నో, తీగనో బయటకి వేలాడదీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలి.



3. చివరిగా ఆ రెండు భాగాల్ని అతికించి జిగురు ఆరిపోయాక అందులో గింజలు వేసి బాల్కనీలోనో, చెట్టు కొమ్మకో వేలాడదీసి కాసిన్ని గింజలేస్తే సరి. ఇలాంటిదే ఇంకోదాంట్లో నీళ్లు పోసి పక్కనే ఉంచితే చిన్న చిన్న పక్షులు మన ఇంటి దగ్గర సందడి చేయాల్సిందే మరి.

ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా ఉంటాయేం?

ఎందుకు ఏమిటి ఎలా

ప్రశ్న: ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా, వెనుక చక్రాలు పెద్దగా ఎందుకుంటాయి?

- పి.గోవిందరెడ్డి, ఇంటర్, బద్వేల్, కడపజిల్లా



జవాబు: పొలాల్లో ఉండే నేల అంతా సమానంగా, ధృఢంగా ఉండదు. కాబట్టి ఏ వాహనాన్ని నడిపే డ్రైవర్ అయినా అక్కడ ఎక్కువ చోదక శక్తిని(స్టీరింగ్ ఎఫర్ట్)ని పెట్టాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ల ముందుండే చక్రాలు వాహనం స్థిరంగా ఉండడానికి, సులభంగా నడపడానికి మాత్రమే అలా అమర్చి ఉంటాయి. అంతే కాకుండా వాటి అమరిక డ్రైవర్ పొలాన్నంతా క్షుణ్ణంగా చూడటానికి వీలుగా ఉంటుంది. కానీ వెనుక ఉండే చక్రాలు పొలం యొక్క నేలను గట్టిగా పట్టి ఉంచేటట్లుగా ఉండాలి. అందుకే దాని వెనక చక్రాల ఉపరితల వైశాల్యం ఎక్కువగా ఉండి వాటి కదలికల వల్ల ఏర్పడే గాలి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. దీంతో టైర్లకు, నేలకు మధ్య కావలసినంత స్పర్శావైశాల్యం(కాంటాక్ట్ ఏరియా), ఘర్షణ ఏర్పడతాయి. బురద పొలాల్లో చోదకశక్తిని ఎక్కువ చేయడానికి ఇవి ఎంతో అవసరం.

ట్రాక్టరు వెనుక చక్రాలు కూడా తక్కువ వ్యాసం, తక్కువ ఉపరితల వైశాల్యం (వెడల్పు)తో ఉంటే దాని బరువు వల్ల అది బురద పొలాల్లో దిగబడి, ఇరుక్కుపోతుంది. అందుకే ఈ ఏర్పాటు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబు: సుడోకు

3	6	2	7	9	1	4	5	8
5	7	4	6	8	2	3	1	9
1	9	8	3	5	4	2	7	6
6	5	7	4	3	9	1	8	2
4	3	1	2	7	8	6	9	5
2	8	9	1	6	5	7	4	3
9	4	3	8	1	6	5	2	7
8	2	6	5	4	7	9	3	1
7	1	5	9	2	3	8	6	4

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
email:
hb.eenadu@gmail.com

విద్యార్థులకు సాయం

ఐడీఏ బొల్లారం, జిన్నారం: ఐడీఏ బొల్లారం జడ్పీ పాఠశాల విద్యార్థులకు ఎస్ అండ్ పీ గ్లోబల్ సంస్థ సాయం చేసింది. రూ.2.4 లక్షలు విలువ చేసే పనులు చేశారు. శౌచాలయాల నిర్మాణం, తాగునీటి సదుపాయంతో పాటు క్రీడా పరికరాలను అందించారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నాయని సంస్థ ప్రతినిధులు చెప్పారు. కార్యక్రమంలో ఉపసర్పంచి వేణుపాల్‌రెడ్డి, ప్రాజెక్టు రీడర్స్ శివ, హరి, హరీశ్, నాగేశ్వర్‌రావు, మోహన్, కృష్ణ శ్రీనివాస్‌రావు, శిల్ప నాగలక్ష్మీలు పాల్గొన్నారు. జడ్పీ, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎల్ మాణిక్‌రెడ్డి, సరిత ప్రతినిధులను అభినందించారు.



విద్యార్థులకు క్రీడా పరికరాలు అందిస్తున్న ప్రతినిధులు

గ్రామీణ సంప్రదాయాలకు పెద్దపీట

రామచంద్రాపురం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ సంప్రదాయాలకు పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డిలు అన్నారు. ఈ మేరకు శనివారం రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ గ్రామపరిధి ఇందిరానగర్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముందుగా మహిళలు వేసిన ముగ్గులు పరిశీలన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో జరుగుతున్న అన్ని రకాల పండగలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని అన్నారు. ముగ్గులు అందంగా వేసిన వారికి బహుమతులు అందజేయడం మంచి సంప్రదాయం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సోమిరెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు పుష్పానగేష్‌యాదవ్, కార్పొరేటర్లు సింధూ ఆదర్శరెడ్డి, అంజయ్య యాదవ్, ఎంపీపీ యాదగిరి యాదవ్, జడ్పీటీసీ సభ్యుడు రాములుగౌడ్ పాల్గొన్నారు.



ముగ్గులు చూస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
- ★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 01:30, సా. 06:30, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవీ (ఉ. 09:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
- ★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పేదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు : హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మరియమ్మ పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ ముక్కైశివాలయం, పాలక్కాడ్, కేరళ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

SVBC TTD — **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారాస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

ZEE తెలుగు — **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

Star maa — **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బెస్ట్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఎటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

GEMINI — **ఉదయం:** 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10–30 సినిమా: మురారి.

HBO — **ఉదయం:** 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, **మధ్యాహ్నం:** 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, **సాయంత్రం:** 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 ట్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్నాచ్: ది గ్రేటర్ గుడ్.

STAR MOVIES — **ఉదయం:** 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హజల్, 11-08 ప్రెడేటర్.

SONY PIX — **ఉదయం:** 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

రైతేరాజు

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. పూత, పిందె దశల్లో కందిలో చేపట్టాల్సిన సస్యరక్షణ
2. నువ్వులో ఎరువులు, నీటి యాజమాన్యం
3. జీరోటిల్లేజ్ విధానంలో మొక్కజొన్న సాగు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.

నీలి ఆకుపచ్చ నాచు వాడటం వల్ల లాభాలు: 30 శాతం వరకు నత్రజని రసాయన ఎరువును ఆదా చేసుకోవచ్చు. నత్రజనిని పొలం లోనే సులభంగా ఉత్పత్తి చేసుకోవచ్చు. నేల స్వభావాన్ని అభివృద్ధి పరుస్తుంది. ఎండలో ఆరబెట్టి చాలా కాలం వరకు నిల్వ ఉంచుకోవచ్చు. తక్కువ ఖర్చుతో వాడదగిన ఎరువు.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

టమాటాలో సస్యరక్షణ

ఇటీవల టమాటా తోటలను పలు తెగుళ్లు ఆశించి నష్టపరుస్తున్నాయని కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రంగారెడ్డి తెలిపారు.

నారుకుళ్లు: ఇది ఆశిస్తే నారు మొక్క మొదలు మెత్తబడి గుంపులుగా కుళ్లి చనిపోతాయి. మురుగునీటి వసతి సరిగా లేనపుడు నారు ఒత్తుగా ఉన్నపుడు ఈ తెగులు కన్పిస్తుంది. దీని నివారణకు నారుమడుల తయారీ లోనే జాగ్రత్తలు పాటించాలి. ఇసుక నేలలు, తేలిక నేలల్లోనే నారు పెంచాలి. భూమి నుంచి 6 అంగుళాల ఎత్తయిన మళ్లను తయారుచేసుకుని వరుసకు వరుసకు 10 సెం.మీ. ఎడంతో 1.5 సెం.మీ. లోతులో విత్తనాలను విత్తుకోవాలి. నారుమడిని విత్తనం వేయక ముందు వరిగడ్డితో చెత్తాచెదారంతో కాల్చివేయాలి. ఇలా చేయడం వలన తెగులు కలిగించే శిలీంధ్ర బీజాలు నశిస్తాయి. నారు పోసిన వారం తర్వాత లీటరు నీటికి బ్లైటాక్స్ 3 గ్రాములు కలిపి 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చెయ్యాలి.

బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు తాకిడికి ముందుగా ఆకుల మీద చిన్న మచ్చలు ఏర్పడి క్రమంగా గోధుమరంగుకు మారతాయి. ఈ మచ్చలు పెద్దవై నల్లబడతాయి. తెగులు సోకిన ఆకులు ఎండి రాలిపోతాయి. కాడలపై, కొమ్మలపై, కాయలపై మచ్చలు కనిపిస్తాయి. ఈ తెగులు విత్తనం ద్వారా వ్యాపిస్తుంది. కనుక విత్తనాలను లీటరు నీటికి స్ట్రెప్టోసైక్లిన్ 200 మి.గ్రా. కలిపిన ద్రావణంలో అరగంట పాటు నానబెట్టి విత్తుకోవాలి. పైరుపై తెగులు కనిపించిన వెంటనే 10 లీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్‌ఆక్సీక్లోరైడ్ + ఒక గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ కలిపి తెగులు ఉధృతిని బట్టి పిచికారి చేసుకోవాలి.



ఆకుమచ్చ తెగులు సోకిన ఆకు

ఆకుమాడు తెగులు: నాటిన చేలలో ఆకులపై కాండంపై నల్లటి మచ్చలు ఏర్పడతాయి. తెగులు సోకిన కాండం విరిగిపోతుంది. ఆకులు ఎండిపోతాయి. కాయల మీద మచ్చలు ఏర్పడి కుళ్లిపోతాయి. నివారణకు లీటరు నీటికి కార్బండిజమ్ + మాంకోజెబ్ 2 గ్రాముల చొప్పున కలిపి పైరుపై పిచికారి చెయ్యాలి.

కాయకుళ్లు తెగులు: ఈ తెగులు భూమిలోని శిలీంధ్రం వలన ఆశిస్తుంది. మొదట కాయలపై నీటి మచ్చలు ఏర్పడి ఆ తర్వాత గోధుమ రంగు లోకి మారి కాయలు మెత్తబడతాయి. నివారణకు కాయలు నేలకు తాకకుండా ఊతం ఏర్పరచాలి. తెగులు సోకిన పైరుపై ఒక శాతం బోర్డో మిశ్రమం లేదా లీటరు నీటికి కాపర్‌ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలి.

–న్యూస్‌టుడే, గరిడేపల్లి.

వ్యవసాయ పరిజ్ఞానం-క్విజ్

1. భారతదేశంలో పత్తి పండించే నల్లరేగడి నేలలు ఏ సమూహం క్రిందకు వస్తాయి?
ఎ) అల్లూవియల్ సమూహం బి) లాటరైట్ సమూహం సి) చెర్నోజెమ్ సమూహం డి) ఏ సమూహం క్రిందకు రావు - ప్రత్యేకమైనవి

2. క్రింద తెల్పిన మొక్కల్లో కొమ్మ కత్తిరింపుల వల్ల వ్యాప్తి లోకి వచ్చేవి ఏవి?
ఎ) అరటి బి) కనకాంబరం సి) ద్రాక్ష - కార్నేషన్ డి) మామిడి, పనస, సపోట

3. తెలంగాణ ప్రాంతంలో అడ్సాలి చెరకు నాటుకు అనువైన సమయం ఏది?
ఎ) ఆగస్టు నుండి సెప్టెంబరు వరకు బి) జనవరి నుండి మార్చి వరకు సి) డిసెంబరు నుండి జనవరి వరకు డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు వరకు

4. ప్రతి సంవత్సరం ఆపిల్‌బేర్ చెట్లకు కొమ్మ కత్తిరింపులు ఎప్పుడు చేయాలి?
ఎ) జనవరి మాసంలో బి) తొలకరి వర్షాలకు ముందు జూన్ లో సి) కొమ్మ కత్తిరింపులు చేయరాదు డి) ఏప్రిల్ మాసం

5. రబీ లేదా వేసవి పంటగా కృష్ణా – గోదావరి డెల్టా మరియు ఉత్తర కోస్తా ప్రాంతంలో నువ్వులు విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) డిసెంబరు రెండవ పక్షం నుండి జనవరి పదిహేను వరకు బి) జనవరి రెండు, మూడు వారాలు సి) జనవరి రెండవ పక్షం నుండి ఫిబ్రవరి మొదటిపక్షం వరకు డి) జనవరి - ఫిబ్రవరి

6. కందలో పక్వదశను గుర్తించడం ఎలా?
ఎ) ఆకులు పసుపుపచ్చ రంగులోకి మారి నేలపై పడిపోతాయి బి) వేర్లు దుంప నుండి పైకి వస్తాయి సి) ప్రక్క కొమ్మలు వస్తాయి డి) ఆకులు తెల్లగా మారిపోతాయి

7. ఖరీఫ్ సీజన్‌లో బూడిద గుమ్మడి విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) మే-జూన్ మొదటి వారము బి) ఆగష్టు ఆఖరు వారం నుండి సెప్టెంబరు మొదటి వారం వరకు సి) జూన్ నుండి ఆగష్టు రెండో వారము వరకు డి) వర్షారంభం నుండి చలి మొదలయ్యే వరకు, జూన్ నుండి అక్టోబరు

8. కార్కొరస్ కాప్సులారిస్ (జెఆర్‌సి–4444, జెఆర్‌సి–321) కార్కొరస్ ఒలిటోరియస్ (జెఆర్‌ఓ–632) అనునవి ఏ పంట రకాలు?
ఎ) సంకర వరి బి) సంకర పత్తి సి) గోగు డి) జనుము

సమాధానాలు

1) సి 2) సి 3) ఎ 4) డి
5) ఎ 6) ఎ 7) సి 8) డి

అమ్మాయిలు అదరహో..!

● కబడ్డీలో ప్రత్యేక శిక్షణ ● రాష్ట్రస్థాయి పోటీలకు సిద్ధం



రాష్ట్రస్థాయికి ఎంపికయిన అమ్మాయిలు

న్యూస్‌టుడే, పటాన్‌చెరు

గ్రామీణ అమ్మాయిలకు చదువుతో పాటు క్రీడల్లో రాణించే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. గురుకులాల్లో చదువుతున్న వారికి ప్రాధాన్యం ఇచ్చింది. పాఠశాలల మధ్య క్రీడాపోటీలు నిర్వహిస్తోంది. పలువురు విద్యార్థినుల్ని ఎంపిక చేసి తీర్చిదిద్దుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిది గురుకులాలకు చెందిన 30 మంది విద్యార్థినులను రాష్ట్రస్థాయి క్రీడలకు పంపుతున్నారు. ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నారు.

పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గురుకుల పాఠశాలను కబడ్డీ క్రీడలు నేర్చుకోవడానికి వేదికగా మార్చారు. సాంఘిక సంక్షేమశాఖ, గిరిజన, బీసీ, మైనారిటీ శాఖలకు చెందిన గురుకులాల మధ్య రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 10, 11, 12 తేదీల్లో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఇందుకు అనుగుణంగా అమ్మాయిలకు ప్రత్యేకంగా కబడ్డీ పోటీలు నిర్వహించాలని నిర్ణయించారు. వీరిని రెండు జట్లుగా విడగొట్టారు. 17, 19 ఏళ్ల లోపు బాలికలకు విడివిడిగా ఆటల పోటీలు నిర్వహించడానికి తర్ఫీదు ఇస్తున్నారు. ఉమ్మడి 10 జిల్లాలకు చెందిన బాలికల గురుకులాల విద్యార్థినులను ఎంపిక చేశారు. నలుగురు కోచ్‌లు నియమించారు. ఈ నెల ఎనిమిది వరకు శిక్షణా కార్యక్రమాలు జరుగుతున్నాయి. రోజు వారీగా ఉదయం, సాయంత్రం ఆటల్లో మెళకువలు నేర్పిస్తున్నారు. జిల్లా, జోనల్ స్థాయిల్లో ఆడి రాణించిన వారికి రాష్ట్ర స్థాయికి అవకాశం కల్పించారు.

జాతీయస్థాయిల్లో ఆడాను: ప్రవళిక, నల్గొండ

జాతీయస్థాయిల్లో జరిగిన క్రీడా పోటీల్లో ఆడిన అనుభవం ఉంది. సునాయసంగా కబడ్డీలో రాణించగలనన్న నమ్మకం ఉంది. అందుకు తగ్గట్టుగా తర్ఫీదు పొందుతున్నాను. చిన్ననాటి నుంచే కబడ్డీ అంటే ఇష్టం. అందుకే పాట్నాలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను.

చదువుతో పాటే..: మౌనిక, కరీంనగర్


చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఆటల్లో రాణించడానికి చాలా కష్టపడుతుంటాను. గత ఏడాది మహారాష్ట్ర కొల్హాపూర్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. ఆడుతుంటే మానసికంగా ఆనందం ఉంటుంది. ఒత్తిడి దూరం అవుతుంది. అందుకే ఇంటర్ తొలిఏడాది నాలుగు వందల మార్కులు సాధించగలిగాను.

అబ్బాయిలతో పోటీ: అనిత, వరంగల్

గ్రామీణ ప్రాంతాలకు పరిమితం అయిన కబడ్డీని జాతీయస్థాయికి తీసుకువెళ్లగలిగాం. అబ్బాయిలతో పోటీ పడగలం అనే ధీమా వచ్చింది. ఇతర రాష్ట్రాలు తిరిగి ఆడుతున్నాను. ట్రోఫీలు పట్టుకువస్తున్నాను.

ఆరోగ్యానికి మేలు: భవాని, ఖమ్మం

కబడ్డీ అనేది ఎటువంటి హడావుడి లేకుండా ఆడవచ్చు. నిత్యం ఆడడం మూలంగా ఆరోగ్యం కూడా మెరుగు పడుతోంది. దేహానికి మంచి వ్యాయామం దొరుకుతుంది. మెదడు సైతం చురుగ్గా పనిచేస్తుంది. అందుకే నిత్యం ఆడుతున్నాను. దీంతో చదువులోనూ ముందుంటున్నా.



అవార్డులు సాధించా: అంకిత, నిజామాబాద్

ఇంటర్ రెండవ ఏడు చదువుతున్నాను. మాది గ్రామీణ ప్రాంతం కావడంతో కబడ్డీ ఎక్కువగా ఆడుతుంటాను. బంధువులు సైతం దానికి మాత్రమే ప్రాధాన్యం ఇస్తున్నారు. విద్యార్థులతో కలిసి రెండు రకాల పోటీల్లో పాల్గొన్నాను. అవార్డులు సైతం కొట్టాను.

మూడేళ్లుగా ఆడుతున్నా..: భారతి, సిద్దిపేట

ఆరవ తరగతి నుంచి క్రీడాపోటీల్లో పాల్గొంటున్నాను. పాఠశాల స్థాయిల్లోనే ఎక్కువగా ఆడాను. తోటి విద్యార్థినులతో పోటీ పడ్డాను. అలా కబడ్డీ ఆటకు అలవాటు పడ్డాను. రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. చదువులో సైతం ఎక్కడా తగ్గకుండా రాణిస్తున్నాను.

సౌకర్యాలు కల్పించాం: రమాదేవి, ప్రిన్సిపాల్

ఉమ్మడి 10 జిల్లాలకు చెందిన 30 మంది అమ్మాయిలకు ఎటువంటి ఇబ్బందులు రానివ్వకుండా ఏర్పాట్లు చేశాం. ఎనిమిదవ తేదీ వరకు తర్ఫీదులు కొనసాగుతాయి. నలుగురు కోచ్‌లు ఉన్నారు. రోజువారీగా శిక్షణా కార్యక్రమాలు జరుగుతున్నాయి.

మెళుకువలు నేర్పిస్తున్నాం: జాన్సీరాణి, పీడీ

రాష్ట్రస్థాయి పోటీలు అయినందున ప్రత్యేక తరహాలో తర్ఫీదు ఇవ్వాల్సి ఉంటుంది. రోజువారీగా ఉదయం సాయంత్రం తర్ఫీదు ఇస్తున్నాం. అన్ని జిల్లాలకు చెందిన వారు ఉన్నారు. ఎటువంటి ఇబ్బందులు రానివ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

పట్టణ క్రీడగా మారుస్తున్నాం

– రూత్‌మణి, శిక్షకురాలు

ఇంటి ముందు కబడ్డీకి రాష్ట్రస్థాయి పోటీల్లో ఆడే ఆటకు చాలా తేడాలు ఉంటాయి. శాస్త్రీయ పద్ధతిలో ఆడాల్సి ఉంటుంది. తగ్గట్టుగా ప్రణాళిక వేసుకోవాలి. వ్యూహాత్మకంగా అడుగులు వేయాలి. తొందరపడి నిర్ణయాలు తీసుకో కూడదు. నష్టపోయే అవకాశాలు పుష్కలంగా ఉంటాయి.



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

వీడ్కోలు జోష్

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: వేగంగా పరుగులు తీస్తున్న ప్రపంచాన్ని అందుకోవాలని పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అదనపు ఉపకులపతి శివప్రసాద్ అన్నారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ బిజినెస్ స్కూల్‌కు చెందిన ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఫ్యాషన్ షోలో సందడి చేశారు. కేరింతలతో కార్యక్రమాన్ని హోరెత్తించారు. అనంతరం మాట్లాడుతూ.. విధేయత, కష్టపడి పనిచేయడం వంటివి జీవితంలో ప్రయోజనకరంగా మారతాయని వివరించారు. పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీన్ లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు.



విద్యార్థుల సందడి

పురపాలక కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలి



మాట్లాడుతున్న సాయిబాబా

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులందరికీ కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సాయిబాబా ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో సుందరయ్య కళానిలయం ఎదుట తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర రెండో మహాసభలు ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు జరిగే మహాసభలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన మున్సిపల్ కార్మికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ... ఈఎస్ఐ, పీఎఫ్‌లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండు చేశారు. 2015 సంవత్సరంలో కార్మికుల హక్కుల సమ్మెలో పాల్గొన్న 1600 మందికి నిలిపివేసిన నాలుగు నెలల వేతనాలు చెల్లించాలన్నారు. కార్మికుల హక్కుల కోసం పోరాడే కార్మిక సంఘాల నేతలపై ప్రభుత్వం అణచివేత చర్యలకు పాల్పడడం దుర్మార్గమన్నారు. కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఖమర్ అలీ అధ్యక్షత వహించగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, సీఐటీయూ రాష్ట్ర, నగర అధ్యక్షుడు జె.వెంకటేష్, ఎస్. రమ, చుక్కా రాములు తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా సమావేశం

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా కార్యవర్గ విస్తృత సమావేశం నేడు నిర్వహించనున్నట్లు మాజీ విప్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక బైపాస్ రోడ్డులోని కాంగ్రెసు పార్టీ జిల్లా కార్యాలయంలో ఈ సమావేశం ఉదయం 11 గంటలకు ఉంటుందన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన పార్టీ ముఖ్య నాయకులు మాత్రమే హాజరు కావాలని ఆయన కోరారు. సమావేశానికి మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ్మ, మాజీ మంత్రులు సునీతారెడ్డి, గీతారెడ్డి, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు రానున్నట్లు పేర్కొన్నారు.

17న సదాశివపేటలో నిరుద్యోగ, రైతు గర్జన



మాట్లాడుతున్న బీరయ్య యాదవ్

సంగారెడ్డి మున్సిపాలిటీ: సదాశివపేట పట్టణంలో ఈ నెల 17న నిరుద్యోగ, రైతు గర్జన నిర్వహించనున్నట్లు తెలంగాణ ఐకాస జిల్లా కన్వీనర్ బీరయ్య యాదవ్ అన్నారు. శనివారం స్థానిక నాలుగో తరగతి ఉద్యోగుల భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గర్జనకు ఐకాస రాష్ట్ర ఛైర్మన్ ఆచార్య కోదండరాం, జిల్లా ఇన్‌ఛార్జి ఆచార్య పురుషోత్తం, గాయకుడు సోమన్న హాజరవుతున్నారని పేర్కొన్నారు. నాయకులు తుల్జారెడ్డి, సంగమేశ్వర్, ఈశ్వర్ పాల్గొన్నారు.

రాయితీ సౌలభ్యాన్ని అందిపుచ్చుకోవాలి

ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ జిల్లా అధికారి సోమేశ్వర్‌రావు

జహీరాబాద్ అర్బన్: ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు అందిపుచ్చుకుని లాభసాటి వ్యవసాయం చేపట్టాలని ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ జిల్లా అధికారి సోమేశ్వర్‌రావు పేర్కొన్నారు. మండలంలోని హోతి(బి)లో శనివారం ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మామిడి తోటలసాగు, ఆలుగడ్డ సాగుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కెట్‌లో ధరలు ఎక్కువగా ఉండే పంటలను సాగుచేస్తే లాభాలు వస్తాయన్నారు. శీతల పందిర్లు, తీగ పందిళ్ల రకాలతో కూరగాయలు, పండ్ల తోటలు సాగు చేయాలని సూచించారు. గతేడాది సాగుచేసి నష్టపోయిన ఆలు రైతులకు రాయితీ పరిహారం అందలేదని పలువురు రైతులు అధికారుల దృష్టికి తెసుకొచ్చారు. పరిహారం అందించేలా చూస్తామని అధికారులు రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం ఆలు, అల్లం పంటలను అధికారులు పరిశీలించారు. సదస్సులో ఎంపీపీ చిరంజీవి, జడ్పీటీసీ సభ్యుడు కిషన్‌పవార్, వ్యవసాయ శాఖ ఏడీఏ వినోద్‌కుమార్, కేవీకే శాస్త్రవేత్త గాయత్రి, ఉద్యానశాఖ విస్తర్ణధికారి విఠల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యానశాఖ జేడీఏ సోమేశ్వర్‌రావు

సంగారెడ్డి

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కాలసూచిక ఆవిష్కరణ

సంగారెడ్డి మున్సిపాలిటీ: ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలసూచికను జిల్లా విద్యాధికారిణి ఐ.విజయ కుమారి శనివారం ఎస్ఎస్ఏ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి చవాన్ సుభాన్ సింగ్, ఉపాధ్యక్షులు తుకారాం, కార్యదర్శులు ప్రకాష్, రాజు, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

హలో ఈనాడు



సమస్యలను తెలియజేయాల్సిన ఫోన్‌నెంబర్లు

సంగారెడ్డి అర్బన్	: 80085 73233
సంగారెడ్డి పురపాలకం	: 80085 73235
సంగారెడ్డి పట్టణం	: 80085 73236
సదాశివపేట	: 80085 73237
కొండాపూర్	: 80085 73239

న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

సమస్య: వీరభద్ర నగర్‌లోని లక్ష్మి దేవాలయం వద్ద మురుగు కాలువలు లేక రోడ్డు మీదే మురుగు నిలుస్తోంది. దుర్వాసన భరించలేకపోతున్నాం. స్పందించి మురుగు కాలువ నిర్మించాలి.

– శ్రీకాంత్, వీరభద్రనగర్

సమాధానం: మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు రాగానే నిర్మిస్తాం.

– లక్ష్మీనారాయణ, పురపాలక ఇన్‌ఛార్జి కమిషనర్

సమస్య: ప్రగతి నగర్‌లో వీధి దీపాలు లేక ఇబ్బంది పడుతున్నాం. రాత్రిపూట రాకపోకలకు సమస్యగా మారింది. సమస్య పరిష్కరించాలి.

– రమణి, స్థానికురాలు

సమాధానం: కాలనీలో రెండు రోజుల్లో ఎల్‌ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం.

– హనుమంతరావునాయక్, పురపాలక డీఈఈ.

రూ.139 కోట్లతో 'పేట' పట్టణ అభివృద్ధి: ఎమ్మెల్యే

సదాశివపేట: మూడున్నర ఏళ్లలో సదాశివపేట పట్టణంలో రూ.139 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టామని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శనివారం 19వ వార్డులో రూ.12 లక్షలతో నిర్మించనున్న మురుగు కాలువల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నూతనంగా వెలసిన కాలనీల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రూ.22 కోట్లతో పట్టణం చుట్టూ ఉన్న కందకం పూడ్చివేసి రహదారి నిర్మించామన్నారు. పట్టణ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు రూ.35 కోట్లతో మిషన్ భగీరథ పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఈ ఏడాది చివరి నాటికి ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. వితంతువులు, వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన సేవలందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు విశ్వనాథం, కౌన్సిలర్లు చీల స్వరూప, జయమ్మ, అనురాధ, తహసీల్దార్ అనిల్‌కుమార్, కమిషనర్ ఇసాక్ ఆబ్‌ఖాన్, ఇంజినీర్ సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు మక్సూద్, చీలమల్లన్న, తెరాస పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ, సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చింతా ప్రభాకర్

మహాపడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే..

సదాశివపేట: పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో శనివారం మహాపడి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీక్ష తీసుకున్న స్వాములు ఆలయ ఆవరణను పూలతో అలంకరించారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరై స్వామిని దర్శించుకున్నారు. భక్తులు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు విశ్వనాథం, మాజీ కౌన్సిలర్లు చీల మల్లన్న, కృష్ణ, నాయకులు, సుభాష్, చిన్న, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

ఆధ్యాత్మికం

సంగారెడ్డి మున్సిపాలిటీ: ★ స్థానిక శివాజీ నగర్‌లోని నారాయణ ప్రభు మందిరంలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు భజన కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

★ గణేశ్‌గడ్డ వద్ద ఉన్న గణపతి మందిరంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు 108 ప్రదక్షిణలు చేయడం ఇక్కడి సంప్రదాయం.

★ కొత్త బస్టాండ్ ముందు ఉన్న వీరభద్ర స్వామి దేవాలయంలో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు అఖండ శివనామస్మరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. భజన మండలి నిర్వాహకులు పాల్గొనాలని కోరారు.

★ నవరత్నాలయంలోని అయ్యప్ప దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని దేవాలయ అర్చకులు రాఘవేందర్‌రావుజ్యోషి తెలిపారు.

ఉపాధి కల్పనే లక్ష్యం



ఉద్యోగ మేళాను ఉద్దేశించి మాట్లాడుతున్న సిద్దారెడ్డి

సంగారెడ్డి టౌన్: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని జిల్లా గ్రామీణాభివృద్ధి కార్యాలయం ఏవో సిద్దారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక పాత డీఆర్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉపాధి మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డీఆర్డీఏ జాబ్ విభాగం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించాలన్న పాలనాధికారి మాణిక్యరాజ్ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉద్యోగ మేళాలో రెండు కంపెనీలు పాల్గొనగా 300 మంది వరకు హాజరయ్యారని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కోసం అవసరమైన ఉచిత శిక్షణ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీఏ జాబ్స్ విభాగం అధికారులు శివకుమార్, ఇజాజ్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఈడీ దీపాలతో విద్యుత్తు ఆదా

సంగారెడ్డి టౌన్: ఎల్‌ఈడీ దీపాలతో విద్యుత్తు ఆదా అవుతుందని సంయుక్త పాలనాధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం పరిపాలన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో నెడ్‌క్యాప్ ద్వారా తక్కువ ధరకే అందిస్తున్న ఎల్‌ఈడీ దీపాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడారు. ప్రభుత్వం తక్కువ ధరకే ఇస్తున్న ఎల్‌ఈడీ దీపాలను కొనుగోలుచేసి విద్యుత్తు ఆదాకు అందరూ ముందుకు రావాలని సూచించారు. ఇంధన వనరుల పొదుపుతో భవిష్యత్తు తరాలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో నెడ్‌క్యాప్ మేనేజర్ మాణిక్యం, ఎస్సీ అభివృద్ధి అధికారి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌ఈడీ దీపాలను చూపుతున్న అధికారులు

సంయుక్త పాలనాధికారికి సమ్మె తాఖీదు

సంగారెడ్డి టౌన్: కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని వివిధ పథకాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై ఈనెల 17న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో జిల్లాకు చెందిన కార్మికులు పాల్గొంటారని తెలియజేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం సంయుక్త పాలనాధికారి వెంకటేశ్వర్లుకు సమ్మె తాఖీదు (నోటీసు) ఇచ్చారు. ఐసీడీఎస్ కార్యాలయ పర్యవేక్షకులు నుస్రత్‌అలీకి కూడా నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య మాట్లాడుతూ 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సుల ప్రకారం స్కీంవర్కర్లను కార్మికులుగా గుర్తించాలని కోరారు. 2018-19 సంవత్సరం బడ్జెట్‌లో ఐసీడీఎస్‌కు సరిపడా నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. కనీస వేతనం రూ.18వేలతోపాటు పింఛను, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహారెడ్డి, మంగ, అరుణ, నగేశ్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.



సమ్మె నోటీసు అందజేస్తున్న నాయకులు

సంజీవనగర్ పాఠశాలలో పరిశీలన



రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

సంగారెడ్డి మున్సిపాలిటీ: స్థానిక సంజీవ నగర్‌లోని ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర పరిశీలకులు వేణుమాధవశర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో అమలవుతున్న 3 ఆర్స్, అభ్యసనాభివృద్ధి, తదితర విషయాలను పరిశీలించారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు.

రుణ సదుపాయంపై చర్చ

సంగారెడ్డి టౌన్: సౌర విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వచ్చే ప్రభుత్వ ఉద్యోగులకు రుణ సదుపాయంపై శనివారం స్థానిక పరిపాలన కార్యాలయంలోని నెడ్‌క్యాప్ కార్యాలయంలో చర్చలు జరిగాయి. నెడ్‌క్యాప్ మేనేజర్ మాణిక్యం, లీడ్‌బ్యాంకు మేనేజర్ లక్ష్మీకాంత్ పాల్గొని చర్చించారు. సిండికేట్ బ్యాంకు ద్వారా రుణ సదుపాయం కల్పించే అంశాన్ని పరిశీలిస్తామని లీడ్‌బ్యాంకు మేనేజర్ తెలిపారు. బ్యాంకు రుణ సదుపాయం కల్పిస్తే ఎక్కువ మంది ఉద్యోగులు సౌర విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వచ్చే అవకాశం ఉంటుందని నెడ్‌క్యాప్ మేనేజర్ మాణిక్యం పేర్కొన్నారు. కార్యక్రమంలో నెడ్‌క్యాప్ క్షేత్రాధికారి ప్రభు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

సంగారెడ్డి మున్సిపాలిటీ: స్థానిక కూరగాయల మార్కెట్‌లో కూరగాయల ధరలు (శనివారం) కిలో ఒక్కంటికి రూపాయల్లో టమాటా-15, వంకాయ-30, నల్ల వంకాయ-30, బెండ-30, సన్నమిర్చి-20, దొడ్డుమిర్చి-40, కాకర-30, బీర-40, క్యాబేజీ-30, క్యారెట్-30, బీన్నీస్-40, దొండ-30, ఆలూ-20, ఉల్లి-30, చిక్కుడు-30, గోరుచిక్కుడు-30, పాపిడి చిక్కుడు-30, చామ-40, బుడిమ-20, దోస-20, బీట్‌రూట్-40, కీర-30, చింతపండు-120, క్యాప్సికం-40, అల్లం, ఎల్లిగడ్డ-60, కొత్తిమీర-2 (కట్ట), పాలకూర-2 (కట్ట) పుదీన-2 (కట్ట), కరివేపాకు-2 (కట్ట).

ఆర్టీసీ బస్సుల వేళలు

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి ప్రధాన ప్రయాణ ప్రాంగణం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సుల వేళలు ఇలా ఉన్నాయి. ఏసీ బస్సులు కాకినాడకు సాయంత్రం 5.30గంటలకు, విశాఖపట్టణానికి సాయంత్రం 4.30గంటలకు, విజయవాడకు ఏసీ బస్సులు ఉదయం 7గంటలకు, మధ్యాహ్నం 2.15గంటలకు, సూపర్ లగ్జరీ బస్సులు ఉదయం 11.30గంటలకు, మధ్యాహ్నం 1.30గంటలకు, సాయంత్రం 6.50గంటలకు, 8.15 గంటలకు, తిరుపతి పుణ్యక్షేత్రానికి మధ్యాహ్నం 12గంటలకు, శ్రీశైలానికి ఉదయం 4.45, 11.15 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు, చీరాలకు సాయంత్రం 6, 7, 8 గంటలకు, కందుకూరుకు సాయంత్రం 6.30గంటలకు, నిజామాబాద్‌కు ఉదయం 5, 7 గంటలకు, వరంగల్‌కు ఉదయం 7 గంటలకు బస్సులు బయలుదేరుతాయి.

సంగారెడ్డి

‘విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే’

నందికంది, (సదాశివపేట): నందికంది, సిద్దాపూర్ పాఠశాలలను శనివారం విద్యాశాఖ రాష్ట్ర పరిశీలకుడు బసప్ప సందర్శించారు. అభ్యసన అభివృద్ధి కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. పాఠశాల రికార్డులు తనిఖీ చేశారు. విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ అంజయ్య, సీఆర్‌పీ నాగరత్నం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

10న వ్యాయామ ఉపాధ్యాయులకు ఆన్‌డ్యూటీ

సంగారెడ్డి మున్సిపాలిటీ: 63వ కరాటే జాతీయ టోర్నమెంట్ కొల్లూరులో జరుగుతున్నందున జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులకు ఈ నెల 10న ఆన్‌డ్యూటీ సౌకర్యం కల్పిస్తున్నట్టు జిల్లా విద్యాధికారిణి ఐ. విజయ కుమారి ఓ ప్రకటనలో తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు హాజరు కావాలన్నారు.

మెరుగుపడని పారిశుద్ధ్యం.. స్పందించని అధికారగణం


చిద్రుప్పలో రహదారి వెంట మురుగు


ఆరుట్లలో ప్రమాదకరంగా మ్యాన్‌హోల్


కాశీపూర్ అధ్వానంగా పారిశుద్ధ్య నిర్వహణ

చిద్రుప్ప, ఆరుట్ల, కాశీపూర్ (కంది): మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. ముఖ్యంగా చిద్రుప్ప, ఆరుట్ల, కాశీపూర్ తదితర గ్రామాల్లో రహదారుల వెంట మురుగు కాలువలు లేకపోవడంతో రోడ్డు వెంటే మురుగు దర్శనమిస్తోంది. దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.

హైదరాబాద్‌కు తరలిన పుర కార్మికులు

సంగారెడ్డి మున్సిపాలిటీ: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్‌కు శనివారం పురపాలక కార్మికులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు మహబూబ్‌ఖాన్ ఆధ్వర్యంలో కార్మికులు వాహనాల్లో వెళ్లారు.

బాధితులకు న్యాయం చేయాలి

ఫసల్‌వాది (సంగారెడ్డి రూరల్): సంగారెడ్డి మండలంలోని ఫసల్‌వాది, కంది మండలాల మీదుగా అకోలా, నాందేడ్ జాతీయ రహదారి విస్తరణలో భూములు, ఇళ్లు కోల్పోతున్న బాధితులను ఆదుకోవాలని టీమాస్ జిల్లా నాయకులు జి.సాయిలు కోరారు. శనివారం మండలంలోని ఫసల్‌వాది తండా, కంది మండలం మామిడిపల్లి గ్రామాల్లో రహదారి విస్తరణలో భూములు, ఇళ్లు కోల్పోతున్న బాధితులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, నరేందర్, గోపాల్, నగేశ్, కృష్ణ, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిద్దాం

సంగారెడ్డి మున్సిపాలిటీ: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు బ్యాంకులు కృషి చేయాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ లక్ష్మీకాంతరావు అన్నారు. యూకో బ్యాంకు 75వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం బ్యాంకులో ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి బీమా యోజన, సురక్ష బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ముద్ర పథకం కింద మంజూరైన 24 మంది లబ్ధిదారులకు రుణ పత్రాలు అందించారు. సమావేశంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో తనిఖీ

కాశీపూర్, (సంగారెడ్డి రూరల్): పాఠశాలల్లో త్రీఆర్స్, ఎల్‌ఈపీ, సీసీఈ విధానాల అమలు తీరును పరిశీలించేందుకు రాష్ట్ర బృందం కంది మండలం కాశీపూర్ శివారులోని కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసింది. బృందం సభ్యులు గోవర్ధన్, కమల్‌సింగ్ విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగి వివరాలు సేకరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారిణి కవిత, ఉపాధ్యాయినులు సుల్తానా, మంజులావాణి, యాస్మిన్ ఫాతిమా, రఫియా సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

కులబ్‌గూర్‌లో దర్గా వేడుకలు

కులబ్‌గూర్ (సంగారెడ్డి రూరల్): కులబ్‌గూర్ గ్రామ పరిధిలోని ఇర్ఫానీ దర్గా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం పాత జైలు సమీపంలోని మసీదు నుంచి ఒంటెపై గంధాన్ని ఊరేగించారు. వందలాది మంది భక్తులు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

టీమాస్ ఆధ్వర్యంలో వంటావార్పుతో నిరసన


నిరసన తెలుపుతున్న నాయకులు

సంగారెడ్డి టౌన్: పట్టణ గృహ నిర్మాణ పథకం కింద నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయకపోవటంపై టీమాస్ సంగారెడ్డి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అసంపూర్తి నిర్మాణాల వద్ద వంటావార్పుతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీమాస్ ఫోరం జిల్లా అధ్యక్షులు అనంతయ్య మాట్లాడుతూ ఇళ్లు నిర్మించి ఇస్తామని ఒక్కో లబ్ధిదారుడి నుంచి రూ. 49 వేలు కట్టించుకున్నారని, ఏళ్లు గడుస్తున్నా నిర్మాణాలు పూర్తికాని పరిస్థితి నెలకొందన్నారు. రెండు పడక గదుల ఇళ్లు నిర్మిస్తామంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి భవనం నిర్మించుకున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని లేకపోతే సంక్రాంతి తర్వాత లబ్ధిదారులు అసంపూర్తి ఇళ్లను ఆక్రమించుకుంటారని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మల్లయ్య, మహబూబ్, యాదవరెడ్డి, రాములు, మల్లేశ్వరీ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

సదాశివపేట: కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్యవేదిక (టీమాస్) ఆధ్వర్యంలో తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. మండల పరిధిలో ఉన్న పరిశ్రమలు వెదజల్లుతున్న వ్యర్థ పదార్థాల వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. పంటలు కూడా దెబ్బతింటున్నాయని తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఆ సంఘం నాయకులు జయరాజు, నర్సింలు, ప్రవీన్‌కుమార్, అశోక్, రాంచందర్, ఆంజనేయులు, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మారేపల్లి, (కొండాపూర్): టీ మాస్ సభ్యులు శనివారం మండలంలోని మారేపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామాల్లో ఇంటింటా తిరిగి సమస్యలపై సర్వే చేశారు. సమస్యలు, మౌలిక సదుపాయలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీ-మాస్ జిల్లా స్టీరింగ్‌కమిటీ సభ్యుడు యాదగిరి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.. రెండు పడకల గదుల ఇళ్లు, దళితులకు మూడు ఎకరాల భూపంపిణీ పథకాలు ముందుకు సాగడం లేదన్నారు. సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తామన్నారు. మండల కన్వీనర్ రాంచందర్, నాయకులు రాజయ్య, బాబూరావు, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

మల్కాపూర్, (కొండాపూర్): మల్కాపూర్ శివారులోని జాతీయ రహదారి 65 నంబరుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక్కరికి తీవ్ర గాయాలయ్యాయి. శనివారం ఉదయం సంఘటన చోటుచేసుకుంది. 108 సిబ్బంది ప్రశాంత్‌కుమార్, రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. రాయికోడ్ మండలం పీపడ్‌పల్లి గ్రామానికి చెందిన సంగమేశ్ సంగారెడ్డి వైపు కారులో వెళుతుండగా మల్కాపూర్ శివారులో జాతీయ రహదారిపై ఇటుక ట్రాక్టరు ఢీకొంది. సంగమేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

‘శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు’


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రవి

కొండాపూర్: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే.. ఎంతటి వారిపైనైనా చట్టప్రకారం చర్యలు తప్పవని కొండాపూర్ సీఐ రవి స్పష్టంచేశారు. శనివారం కొండాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో ఎవరైనా ఊరెళితే విలువైన ఆభరణాలు వెంట తీసుకెళ్లాలని సూచించారు. విలువైన వస్తువులు ఇళ్లలో ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా ఎక్కడైనా కోడి పందేలు, పేకాట నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని, శిరస్త్రాణం ధరించాలని సూచించారు. సమావేశంలో ఎస్సై బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై చర్యలకు డీఈఓకు వినతి


వినతిపత్రం అందజేస్తు న్న ఏబీవీపీ నాయకులు

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు విధులకు సక్రమంగా హాజరుకావడం లేదని.. వారిపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయకుమారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నగర కార్యదర్శి ఎన్.అశోక్ మాట్లాడారు. ఎమ్మార్పీలుగా పని చేస్తున్న ఉపాధ్యాయులు ఏళ్ల నుంచి విధులకు హాజరుకావడం లేదన్నారు. వారి తీరుపై పలుసార్లు ఎంఈఓలకు ఫిర్యాదు చేసినా చర్యలు కనిపించడం లేదన్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగమేశ్వర్, శ్రీకాంత్, విజయ్, ప్రియాంక, సింధు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

మల్లేపల్లి, (కొండాపూర్), న్యూస్‌టుడే: మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కాల్స్‌బర్గ్ మద్యం పరిశ్రమ ఆవరణలో శనివారం ఎమ్మెల్సీ రాములునాయక్ టీఆర్‌టీయూసీ యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కుల సాధన, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ అధ్యక్షుడు రాంసింగ్‌నాయక్, నాయకులు జైపాల్ నాయక్, రాజేందర్, నరేందర్, శ్రీనివాస్, సురేందర్, ప్రవీణ్, లక్ష్మణ్, ఉదయ్, అమరేందర్‌రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

అందోలు

వంటావార్పుతో నిరసన

సంగారెడ్డి టౌన్: పట్టణ గృహ నిర్మాణ పథకం కింద నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయకపోవటంపై టీమాస్ సంగారెడ్డి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అసంపూర్తి నిర్మాణాల వద్ద వంటావార్పుతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీమాస్ ఫోరం జిల్లా అధ్యక్షులు అనంతయ్య మాట్లాడుతూ ఇళ్లు నిర్మించి ఇస్తామని ఒక్కో లబ్ధిదారుడి నుంచి రూ.49 వేలు కట్టించుకున్నారని, ఏళ్లు గడుస్తున్నా నిర్మాణాలు పూర్తికాని పరిస్థితి నెలకొందన్నారు.

పదిపై పట్టు.. భవితకు మెట్టు

☛ ఉత్తమ ఫలితాలకు ప్రత్యేక తరగతులు ☛ సిలబస్‌కు అనుగుణంగా సన్నద్ధం


ప్రత్యేక తరగతులకు హాజరైన విద్యార్థులు


ముఖ్యాంశాలను వివరిస్తున్న ప్రధానోపాధ్యాయుడు సుధాకర్

న్యూస్‌టుడే, మునిపల్లి:

విద్యార్థుల భావి జీవితానికి పదో తరగతే తొలిమెట్టు.. పాఠశాల స్థాయిలో తొలి పబ్లిక్ పరీక్ష ఇక్కడే ఎదురవుతుంది. పదో తరగతిలో ఫలితాల సాధన విద్యార్థులకే కాకుండా శతశాతం ఫలితాలు సాధించేందుకు విద్యాశాఖ సైతం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. దీంతో ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ప్రభుత్వం బోధనలో నూతన విధానాలను అమలు చేస్తోంది. మెరుగైన ఫలితాలు సాధించడం ఉపాధ్యాయులకు కత్తిమీద సాములా మారింది. ఈ నేపథ్యంలో న్యూస్‌టుడే కథనం...

ముందస్తు ప్రణాళిక...

పది పరీక్షలకు 150 రోజుల ముందు నుంచే ఉపాధ్యాయులు ముందస్తు ప్రణాళికలు రూపొందించి విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు. ప్రతి రోజు పాఠశాల ప్రారంభానికి ముందే ఉదయం ఒక సబ్జెక్ట్‌పై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ సాయంత్రం పరీక్ష నిర్వస్తున్నారు. ఆదివారం, సెలవు దినాల్లోనూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు. పరీక్షల్లో ప్రగతి సాధించని విద్యార్థులపై పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారి తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి ప్రతిరోజు విద్యార్థి ప్రత్యేక తరగతులకు హాజరు కాకుంటే నష్టాలను వివరిస్తున్నారు.

నియోజకవర్గంలో 3600 మంది

పది వార్షిక పరీక్షలకు అందోలు నియోజకవర్గంలోని మునిపల్లి, అందోలు, పుల్కల్, టేక్మాల్, అల్లాదుర్గం, రాయికోడ్, రేగోడ్, వట్‌పల్లి మండలాల్లోని 59 ఉన్నత పాఠశాలలకు చెందిన సుమారు 3600 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరు కానున్నారు. పాఠశాల సమయానికి అదనంగా ఉదయం 8 గంటల నుంచి ప్రతిరోజు ఒక సబ్జెక్టుకు సంబంధించిన ఉపాధ్యాయుడు, సాయంత్రం మరో ఉపాధ్యాయుడు తరగతులు నిర్వహించే విధంగా కార్యాచరణ రూపొందించారు. విద్యార్థులు నేర్చుకున్న అంశాలు, పరీక్షల్లో రాసిన సమాధానాలపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విశ్లేషిస్తున్నారు. పరీక్షలంటే ఆందోళనకు గురికాకుండా మానసిక ప్రశాంతతో పరీక్షలకు హాజరయ్యే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు.

పాఠశాలలోనే ఏకాగ్రత



– మనోజ్‌చారి, విద్యార్థి

ఇంటి వద్ద కంటే పాఠశాలల్లోనే చదువుపై ఏకాగ్రత ఉంటోంది. చదువుతున్నప్పుడు ఏదైనా సందేహం వస్తే అక్కడే ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులతో నివృత్తి చేసుకునే వీలుంటుంది. ఇంటి వద్ద చదువుకోవాలంటే బయటి విషయాలు, ఆటల కారణంగా చదువుపై దృష్టి సారించలేకపోతున్నాం. ప్రత్యేక తరగతులు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయి.

ఆత్మవిశ్వాసం పెరిగింది

– దీపిక, విద్యార్థిని, పదో తరగతి



ప్రత్యేక తరగతుల నిర్వహణతో పరీక్షలపై భయం పోయింది. ఫలితంగా శతశాతం ఉత్తీర్ణత సాధిస్తామనే ఆత్మవిశ్వాసం పెరిగింది. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో సందేహాలు ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకునే అవకాశం లభిస్తోంది. సామాన్యశాస్త్రం, సాంఘికశాస్త్రం చిత్రపటాలు గీయడం నేర్చుకుంటున్నాం. ఏ ప్రశ్నకు ఎంత సమయం కేటాయించాలి, చిత్రపటానికి ఎంత సమయం కేటాయించాలో తెలుసుకున్నా.

ఉపాధ్యాయుల సూచనలతో..



– కీర్తన, విద్యార్థిని

ఉపాధ్యాయుల సూచనలతో పరీక్షలకు సన్నద్ధం అవుతున్నాం. అన్ని అంశాల్లో మంచి మార్కులు సాధించాలంటే ఇప్పటి నుంచే పరీక్షలకు సిద్ధమవ్వాలని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఆంగ్లం, గణితం సబ్జెక్టులకు ఎక్కువ సమయం కేటాయించి సాధన చేయిస్తున్నారు. గణితంలో శ్రేణులు, త్రికోణమితి, సాంఘిక శాస్త్రంలో చిత్రాపటాలపై శ్రద్ధ చూపుతున్నా.

వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

– జయసుధ, ప్రధానోపాధ్యాయురాలు, కంకోల్ ఉన్నత పాఠశాల



వెనకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నాం. ఎప్పటికప్పుడు తరగతులను తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేస్తున్నాం. శతశాతం ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులూ శ్రమిస్తున్నారు. తల్లిదండ్రులకు సైతం తగిన సలహాలు, సూచనలు ఇస్తున్నాం.

పాఠశాలల ఆకస్మిక తనిఖీ


పెద్దారెడ్డిపేట ఉన్నత పాఠశాలలో సిబ్బందితో ఎంఈఓ

పుల్కల్, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పలు పాఠశాలలను శనివారం ఎంఈఓ అంజయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. సింగూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, పెద్దారెడ్డిపేట ఉన్నత పాఠశాల, బస్వాపూర్ ఆదర్శ పాఠశాలలకు వెళ్లి పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఆయా విషయాల్లో విద్యార్థుల స్థాయిని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గురుకుల, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపల్స్ రమణయ్య, జ్యోతిహెబ్సీబా ఉన్నారు.

ధర్మదీక్ష విజయవంతానికి పిలుపు

చౌటకూరు, (పుల్కల్): నూతన పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానం అమలు చేయాలని చేపట్టిన ఆయుత ధర్మదీక్షకు టీపీటీఎఫ్ పుల్కల్ మండలశాఖ సంపూర్ణ మద్దతు ఇస్తోందని అధ్యక్ష, కార్యదర్శులు మురళీధర్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్‌లు తెలిపారు. చౌటకూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఈనెల 7న గజ్వేల్‌లో నిర్వహించనున్న దీక్షకు సంఘాలతో భేదం లేకుండా ఉపాధ్యాయులు భారీగా తరలిరావాలని కోరారు. ప్రభుత్వం స్పందించాలంటే ఉపాధ్యాయులు ఐక్యతను చాటాలన్నారు. సీపీఎస్ విధానంతో భవిష్యత్తులో ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతారని తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి


కాలమానిని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

టేక్మాల్, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన టేక్మాల్‌లోని ఉన్నత పాఠశాల ఆవరణలో మండల ఎస్టీయూ కాలమానిని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ మండలశాఖ అధ్యక్షుడు రాజుపవర్ మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు సంఘం తరపున నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మిజుబుద్దీన్, సుభాష్, శ్రీనివాస్‌గౌడ్, కాంతయ్య, సర్వన్, సమీనాబేగం, అస్గర్‌హుస్సేన్, నర్సమ్మ, జానకీరాం, వీరాజ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

లింగంపల్లి, (మునిపల్లి): మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎంఐఎం నాయకులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు ఇమ్రాన్‌పటేల్, గౌసొద్దీన్‌లు పాల్గొని లబ్ధిదారులు వాజీద్‌కు రూ.30 వేలు, నజీమోద్దీన్‌కు రూ.27 వేల చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిదని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ముజీబ్, రియాజుద్దీన్, అజీమోద్దీన్, శైబాజ్ తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారునికి చెక్కును అందజేస్తున్న నాయకులు

ప్రజల సహకారంతోనే గ్రామాభివృద్ధి

ఆర్.ఇటిక్యాల, (రేగోడ్): ప్రజల భాగస్వామ్యంతో గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని సర్పంచి రాజేందర్‌పాటిల్ అన్నారు. శనివారం ఆర్.ఇటిక్యాలలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతూ... సీసీ దారులు, మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. శౌచాలయాలను తప్పనిసరిగా లబ్ధిదారులు వినియోగించుకోవాలని కోరారు. అపరిశుభ్రత వల్ల వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని సూచించారు. ఇంటి, కుళాయి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి రాములు కోరారు.


ఆర్.ఇటిక్యాలలో నిర్వహించిన గ్రామసభ

జోగిపేట, న్యూస్‌టుడే: నిర్మించిన శౌచాలయాలను కచ్చితంగా సద్వినియోగం చేసుకోవాలని స్వచ్ఛభారత్ మిషన్ కన్సల్‌టెంట్ డి స్వామి అన్నారు. శనివారం మండలం పరిధిలోని కన్‌సానిపల్లిలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. వ్యక్తిగత శౌచాలయాలు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.12 వేలు ప్రోత్సాహకంగా ఇస్తుందని సూచించారు. కన్‌సానిపల్లిలో మొత్తం 160 మంజూరవగా 130 పూర్తయ్యాయని, 30 నిర్మాణ దశలో ఉన్నాయని పేర్కొన్నారు. అంతకుముందు సంగుపేటలో పర్యటించిన ఆయన శౌచాలయాలు నిర్మించుకున్న వారందరి ఇళ్లకు వెళ్లి వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఆయన వెంట ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, ఎస్‌బీఎం ప్రేరక్ జి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

జోగిపేట టౌన్, న్యూస్‌టుడే: స్థానిక కూరగాయల మార్కెట్‌లో శనివారం కూరగాయల ధరలు కిలో ఒక్కంటికి రూపాయల్లో... టమాటా 10, గోబీగడ్డ 60, గోబీ పువ్వు 60, ఆలుగడ్డ 30, ఉల్లిగడ్డ 40, గోరుచిక్కుడు 40, బెండకాయ 40, వంకాయ 40, దొండ 40, బీర 80, దోస 40, చామగడ్డ 40, సొర 40, కాకర 60, బెంగళూర్ మిర్చి 40, నిమ్మకాయలు రూ.10 (10), పాలకూర రూ.10 (3కట్టలు), తోటకూర రూ.10 (4కట్టలు), గోంగూర రూ.10 (6కట్టలు), కొత్తిమీర, కరివేపాకు, పుదీన రూ.5 చొప్పున విక్రయించారు.

తెరపై ఈనాడు

జోగిపేట:	శ్రీ వెంకటేశ్వర	: 2 కంట్రీస్
సంగారెడ్డి:	నటరాజ్	: 2 కంట్రీస్
రుక్మిణి		: ఎంసీఏ
	సితార	: హలో

– జోగిపేట టౌన్, న్యూస్‌టుడే:

అందోలు

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిద్దాం

సంగారెడ్డి మున్సిపాలిటీ: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు బ్యాంకులు కృషి చేయాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ లక్ష్మీకాంతరావు అన్నారు. యూకో బ్యాంకు 75వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం బ్యాంకులో ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి బీమా యోజన, సురక్ష బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

14, 15 తేదీల్లో వాలీబాల్ టోర్నీ

పీపడ్‌పల్లి, (రాయికోడ్): భవానీ యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని 14, 15వ తేదీల్లో ఉమ్మడి జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నీని నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు బస్లింగప్ప తెలిపారు. ఈనెల 12లోగా ఆసక్తి గల క్రీడాకారులు మండలంలోని పీపడ్‌పల్లి భవానీ యువజన సంఘం కార్యాలయంలో తమ జట్టు వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. మొదటి బహుమతిగా రూ.8 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.3051 నగదుతో పాటు జ్ఞాపికలను అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.

సమస్యల దర్పణం

ప్రమాదమని తెలిసినా పట్టించుకోరా..!

పోసానిపేట, (జోగిపేట): గ్రామ ప్రధాన కూడలిలోని విద్యుత్తు స్తంభం ఒరిగి పోయి ప్రమాదకరంగా మారింది. పక్కనే బీసీకాలనీకి వెళ్లే దారి ఉండటంతో నిత్యం ప్రజలు తిరుగుతుంటారు. వర్షాకాలంలో స్తంభానికి విద్యుదాఘాతం వస్తోందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి స్తంభాన్ని తొలగించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై విద్యుత్తు శాఖ ఏడీఈ నాగరాజును వివరణ కోరగా... వెంటనే స్తంభాన్ని తొలగించి నూతన స్తంభం ఏర్పాటు చేస్తామని తెలిపారు.


ఒరిగిన స్తంభం

అధ్వానంగా రహదారి

మాసానిపల్లి, (జోగిపేట): మాసానిపల్లి గ్రామంలోని ప్రధాన రహదారి శిథిలమైంది. దారి పొడవునా పూర్తిగా గుంతలు, కంకర తేలింది. దీంతో వాహనదారులు ప్రయాణించాలంటే నరకం చవి చూడాల్సి వస్తోంది. రాత్రి సమయంలో గుంతలు కనిపించక చాలా మంది ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయాలపాలైన సంఘటనలు సైతం ఉన్నాయని ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ శాఖ ఏఈ రామును వివరణ కోరగా... శిథిలమైన రహదారుల మరమ్మతులకు నిధుల మంజూరు కోసం ఉన్నతాధికారులకు నివేదించాం. నిధులు మంజూరు కాగానే పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.


గుంతలమయంగా ప్రధాన రహదారి

నిరుపయోగంగా ట్యాంకు

పోసానిపేట, (జోగిపేట): పోసానిపేట గ్రామంలోని బీసీకాలనీలో మంచి నీటి అవసరాల కోసం నిర్మించిన నీటి ట్యాంకు నిరుపయోగంగా మారింది. అధికారుల పర్యవేక్షణ లేమి కారణంగా ట్యాంకు వినియోగంలోకి రావడం లేదని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ట్యాంకుకు ఏర్పాటు చేసిన కుళాయిలతో పాటు నీటి సరఫరా చేసే పైప్‌లైన్ మరమ్మతులకు గురవడంతో నిరుపయోగంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కుళాయిలతో పాటు పైప్‌నకు మరమ్మతులు చేస్తే వినియోగంలోకి వస్తుందని కోరుతున్నారు. ఈ విషయమై మండలాభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావును వివరణ కోరగా... కుళాయిలు, పైప్‌లైన్‌కి మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకువస్తామన్నారు.


వృథాగా నీటి ట్యాంకు

పారిశుద్ధ్యం.. అస్తవ్యస్తం..!

జోగిపేట: జోగిపేట పట్టణ శివారులోని డాకూరు గ్రామ రహదారి మలుపు వద్ద బోరు మురుగు నీటిలో మునిగిపోయింది. నిత్యం సమీప కాలనీవాసులకు ఈ నీటినే పైపులైన్ల ద్వారా సరఫరా చేస్తారు. బోరు మురుగు నీటిలోనే ఉన్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని, మురుగుతో నీరు కలుషితయ్యే ప్రమాదముందని ఆందోళన చెందుతున్నారు. ఫలితంగా అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నీరు కలుషితం కాకముందే ప్రాంతాన్ని శుభ్రం చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై సంబంధిత నగర పంచాయతీ కమిషనర్ రాజేశ్వర్‌ను వివరణ కోరగా... తమ సిబ్బందిని పంపి బోరు చుట్టూ శుభ్రం చేయిస్తామని తెలిపారు.


మురుగు నీటిలో బోరు ఇలా...

శబరిమల యాత్రకు అయ్యప్పస్వాములు


శంశుద్దీన్‌పూర్‌లో అయ్యప్ప మాలధారులు

శంశుద్దీన్‌పూర్, (రాయికోడ్): మండల పరిధిలోని శంశుద్దీన్‌పూర్ గ్రామానికి చెందిన అయ్యప్ప మాలధారులు ఇరుముడులతో శబరిమలకు తరలివెళ్లినట్లు మాజీ ఎంపీటీసీ బాలాజీ నర్సిములు తెలిపారు. 41 రోజులుగా మాలధారణ చేపట్టి నియమనిష్టలతో పూజా కార్యక్రమాలను నిర్వహించిన స్వాములు శనివారం శబరిమల యాత్రకు బయలుదేరారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు అయ్యప్ప మాలధారులు సైతం వెళ్లినట్లు ఆయన తెలిపారు. వెళ్లిన వారిలో బాలాజీ నర్సిములు, మణిల్, నగేష్, శీను, మల్లేశం తదితరులున్నారు.

పల్లె వినతులు

జోగిపేట, పుల్కల్, న్యూస్‌టుడే:

సంగుపేట, (జోగిపేట): సంగుపేట శివారులో ఉన్న నీటి ట్యాంకు నిరుపయోగంగా ఉంది. చెత్తా చెదారంతో నిండిపోవడంతో వినియోగించడం లేదు. నీటి సమస్యతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ట్యాంకును శుభ్రం చేసి నీటిని సరఫరా చేస్తే వినియోగంలోకి వస్తుందని కోరుతున్నారు.

అన్నాసాగర్, (జోగిపేట): అన్నాసాగర్-దానంపల్లి గ్రామాల మధ్య నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. పనులు అసంపూర్తిగా ఉండడంతో పొలాలకు వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న వంతెన పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నారు.

పోసానిపేట, (జోగిపేట): పోసానిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కుళాయిలకు బిరడాలు లేవు. దీంతో నీరంతా వృథాగా పోతుంది. తాత్కాలికంగా కర్రలు ఏర్పాటు చేసినా ఫలితం లేదు. నీరంతా మురుగు కాలువల పాలవుతోంది. అధికారులు స్పందించి కుళాయిలకు బిరడాలను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

చందంపేట, (జోగిపేట): చందంపేట గ్రామంలోని చావిడి వద్ద విద్యుత్తు స్తంభాలకు తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. పలుమార్లు తీగలు తెగికింద పడిన సంఘటనలు సైతం ఉన్నాయని వాపోయారు. ఇకపై ఇలాంటి సంఘటనలు తలెత్తకుండా తీగలను తొలగించి నూతనంగా తీగలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

పుల్కల్: మండల కేంద్రం పుల్కల్‌లో ప్రయాణ ప్రాంగణం నుంచి చేపడుతున్న సీసీ నిర్మాణంలో జాప్యం కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులను త్వరగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

గంగోజిపేట: గ్రామ శివారులోని ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. అధికారులు స్పందించి అక్రమ రవాణాను అడ్డుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

గొంగ్లూరు తండా: మిషన్ కాకతీయ కింద చేపట్టిన చెరువు పనుల్లో అలుగు వైపు లోతుగా చేస్తున్నారు. దీంతో తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని, తూము వైపు లోతుగా చేస్తే ఉపయోగంగా ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు.

బొమ్మారెడ్డిగూడెం: చౌటకూరు నుంచి బొమ్మారెడ్డిగూడెం మీదుగా జోగిపేటకు బస్సు నడపాలని గ్రామస్థులు కోరుతున్నారు. విద్యార్థులు పాఠశాలలకు ఆటోలపై వెళ్తున్నారని, ఇటీవల ఆటో బోల్తాపడగా విద్యార్థులకు గాయాలయ్యాయని తెలిపారు.

తాడ్‌దాన్‌పల్లి: గ్రామంలో ఏడేళ్ల క్రితం రూ.10 లక్షలతో జల భాండాగారం నిర్మించినా వినియోగంలోకి రాలేదని, ఫలితంగా శిథిలావస్థకు చేరిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పరిశీలించి వినియోగంలోకి తీసుకుని రావాలని కోరుతున్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ

రేగోడ్, న్యూస్‌టుడే: ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారీతిగా నిర్వహిస్తున్న విద్యా సంస్థలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ మండల కన్వీనర్ తుల్జారాం అన్నారు. శనివారం నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గోడపత్రికను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. పలు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు విద్యను వ్యాపార దృష్టితో చూస్తున్నాయని, అందులో భాగంగానే విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి యాజమాన్యాలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సల్మాన్, నరేందర్, ప్రవీణ్, తుకారాం తదితరులు ఉన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

పోల్కంపల్లి, (మునిపల్లి): గ్రామీణ ప్రాంత యువకులు క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మల్లన్న అన్నారు. మండల పరిధిలోని పోల్కంపల్లిలో వారం రోజులుగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో శనివారం గోపులారం, బుసారెడ్డిపల్లి జట్లు తలపడగా బుసారెడ్డిపల్లి జట్టు క్రీడాకారుడు మహేష్ ప్రతిభను కనబర్చడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ జ్ఞాపికను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.


మహేష్‌కు జ్ఞాపికను అందజేస్తున్న నాయకులు

అభివృద్ధి పథంలో సహకార సంఘం

టేక్మాల్, న్యూస్‌టుడే: టేక్మాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అంచెలంచలుగా అభివృద్ధి చెందుతోందని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వరి కొనుగోలు కేంద్రాన్ని నిర్వహించారని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జిల్లా అధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. టేక్మాల్ సహకార సంఘాన్ని శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తహసీల్దారు కార్యాలయ ఆవరణలోని గోదాం మరమ్మతులకు రూ.6.20 లక్షలు, నూతన భవన నిర్మాణానికి రూ.12 లక్షలు మంజూరవగా ఇటీవలే పనులను పూర్తి చేశామన్నారు. ఎల్‌పీసీఎస్ పరిధిలోని 3.30 ఎకరాల భూమిని కొనుగోలు చేశామని, ఆ స్థలంలో ధాన్యం ఆరబెట్టేందుకు ప్లాట్‌ఫాం, నిల్వకు షెడ్‌ను నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపించామని పేర్కొన్నారు. ఆయన వెంట టేక్మాల్ సహకార సంఘం అధ్యక్షుడు యశ్వంత్‌రెడ్డి, సీఈఓ వేణుగోపాల్, డైరెక్టర్‌లు యాదయ్య, గోవింద్‌చారి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సాయిలు తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

పగలే దీపాల వెలుగులు

కోరపంల్లి, (టేక్మాల్): టేక్మాల్ మండల పరిధిలోని కోరంపల్లి గ్రామంలోని కొన్ని కాలనీల్లో వీధి దీపాలు పగలు సైతం వెలుగుతున్నాయి. దీంతో విద్యుత్తు వృథా అవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌ఆఫ్ వ్యవస్థ లేక నిరంతరాయంగా దీపాలు వెలుగుతుండడంతో చెడిపోతున్నాయని, వాటి స్థానంలో నూతన దీపాలను సైతం ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి అంధకారం నెలకొంటోందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలకు ఆన్‌ఆఫ్ వ్యవస్థను ఏర్పాటు చేసి విద్యుత్తు వృథాను అరికట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయమై కోరంపల్లి పంచాయతీ కార్యదర్శి బలరాంను వివరణ కోరగా.. కొన్నిచోట్ల వీధి దీపాలకు ఆన్‌ఆఫ్ స్విచ్‌లు లేకపోవడంతో సమస్య ఎదురవుతోంది. వెంటనే ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.


కోరంపల్లిలో వెలుగుతున్న వీధి దీపం